Sir, there is a loose talk now that the leadership of the State is on trial, I do not associate myself with it I am a member of the several committees formed by the Chief Minister in connection with the mobilisation of resources for the war effort systematically and no State could have done better Time is the only factor and I have got every confidence that the Chief Minister would rise to the occasion and use the powers vested in him to step up war effort

Lastly, Sir, I take this opportunity to mention about U D F This was the first party in the political parties of the State which responded to the call of the Nation I remember as soon as the news of the Chinese aggression was heard, we were the first to announce our resolution to go ahead with our war efforts and our members have contributed much in that direction I may mention here it is not an exaggeration, it is only a simple thing We have got our own ambitions to contribute our best to the war effort and already our members individually have raised an amount to the extent of Rs 3 lakhs We will go on giving for the war effort and it is up to the Government to make use of the services of the members of the U D F. and they have wholeheartedly offered their services in support of the war effort

Srimathi Kumudini Devi (Wanparthi) - Mr Speaker, Sir, we have been hearing in the past two days speeches expressing our resoluteness and determination to drive the invader out of our country That we have been caught unawares, surprised and overwhelmed by an unscrupulous enemy whom until recently we looked upon as a good friend and good neighbour, demonstrates unequivocally that we had neither the desire to carry on an expansionist policy or to offend or provoke him in any way If this is the fate of nations who intensely desire peace, want to live in peace and apply peaceful methods in solving disputes, then certainly it is a dark day for the Asian countries and the world at large. Morality, good sense and decency have been the first casualties in the attack on our country To add insult to injury, the untruths, half truths and if I may use a stronger word, lies that have been emanating from the Chinese Government have tried to create confusion and chaos Our friends are bewildered They, like us, with their peaceful objectives and non-aligned policy are thinking in terms similar to what we were thinking before October 20th and naturally they cannot bring themselves to impute an evil motive to the Chinese Government and cannot fathom their unscrupulousness, treachery and trickery They think-why is India fighting for a few miles of barren territory on which not a blade of grass grows? Is it worthwhile shedding so much blood? Can there not be reasonable terms upon which the matter can be settled? If this is the line of thinking, can we blame them? For onething, we ourselves looked upon this method for years rather complacently and our leaders were persuaded at that time in their infinite belief in the goodness of nations to think like that, not to resort to arms It is the way of thinking, Mr Speaker, that ultimately determines our actions Our friends, therefore, must be made aware, as indeed our Government has now attempted to by sending emissaries at the ministerial level to go hither and thither, to the

east, to the west and to the south, and indeed we hope to the north also to make them realise in the same way we have ultimately realised, that the game the Chinese are playing is not an innocent one, brought about by provocation or a realisation of danger to its security

In the annals of this country, there has never been a time as far back as you can look, even in ten thousand years, when we have risen as one man to challenge any onslaught on the territorial integrity of even the remotest corner of our country The warfares in the past were not warfares of the Nation as a whole, but of alliances with the potentates, ruling small territories opposed by others in the same land and each time facilitating the conquest of the country Even the epic war of Mahabharata was only between rival tribal chieftains Even in the days when there was consolidation of power under an emperor or a king, it was never a hold on the masses, but only over feudatory chiefs paying tribute When the British consolidated power, it was the first time we had the making of one Government effective over the geographical unity of India, despite the fact that there were nearly 300 native States Whatever divided loyalties we had in the war they won with our soldiers, after their departure we have consolidated the entire country as one unit and pulsated as a Nation with all sensitivity to the turmoils and catastrophies that might have occurred in any part of the country

Sir, you must pardon me for having digressed, but on a solemn occasion such as this when we are dedicating ourselves to the service of the country, you will bear with me for recalling something of our past history to contrast the good fortune of the present and the advantages which we as a nation enjoy and which we in all our sincerity should determine to keep up, save and defend.

Every citizen is anxious to hear and be told what it is that he should do to contribute to the defence of his country A spontaneous outburst of indignation, the desire to cast their mite in the coffers of the Defence Fund, the long queues that wait before the recruiting offices and the number of other jobs which they are only waiting to do, if ordered and directed, throws a heavy responsibility upon the leaders of the people, for, they must now contrive, invent and formulate clear and cogent instructions and directions which can be easily followed by everyone Nothing we do should confuse them We must phase our policy and strive for its achievement There is no time to lose and the matter must be given the utmost priority People must be made to feel the emergency

Speaking as a woman, it behoves me to say that we, women, have a special part to play The number of things that women can do – the sympathy we can bestow upon the sick and the injured, the service as nurses and the amenities which we can provide in the shape of woolen clothing and food parcels and the solicitude and care we can bestow upon the families of our warriors who are doing battle and to care for their children their education and their wants - are some of the duties which we have to perform Apart from this, Mr Speaker, we more than anyone else are called upon to maintain a silent fortitude and to bear the grief and anguish at the loss of our dear ones It is this indomitable courage that we must seek to develop and we must foster a sense of kinship and comradeship with all those upon whom has befallen the misery of war But, out of this sorrow and destruction, I am sure, will arise a nation purified in fire and sacrifice, and will for ever live as a nation dedicated to freedom and the cause of peace

Thank you, Sir

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు అధ్యక్ష మహోదయా, నడుస్తున్న కాలం చాలా గడ్డుగా కనిపిస్తుంది ఎంతో మిత్రత్వం నటించిన చైనా దేశం ఒక్కసారిగా భారత దేశంపై విరుచుకుపడి వెన్నుపోటు పొడిచింది, చరిత్రలో చూస్తే విరోధదేశాలు మనపైకి తిరుగబడడం, యుద్ధం చేయడం సరియైన పద్ధతి, మిత్రత్వంతో సంచరించి సర్వవిధాల మన నాయకులు, భారత ప్రజానీకం మిత్రత్వాన్ని ప్రకటించిన తరువాత కూడా ఈవిధంగా చైనా మనపైకి చొరుచుకు రావడం దురహంకారముతో కూడిన దుష్ట చర్య అయితే చరిత్రలో గత 15 సంవత్సరాలు వెనక్కి తిరిగి చూస్తే భారత దేశంలో మన నాయకుడైన నెహ్రూగారు ఏ విధముగా చైనా పట్ల మిత్రత్వాన్ని ప్రకటించారో చేష్టలే చెబుతున్నాయి 1949 సంవత్సరములో జంగ్ కై షేక్ ప్రభుత్వం మారి కమ్యూనిస్ట్ చైనా అయిన రోజులలో ప్రపంచంలో ఉన్న పెద్ద దేశాలు దాన్ని ఇక రాజ్యంగా గుర్తించ లేదు

(Mr Deputy Speaker in the Chair)

ఆనాడు ధైర్యంగా మన నాయకుడైన శ్రీ నెహ్రూగారు కమ్యూనిస్ట్ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఏవిధమైనపూర్వాగుర్తించకుండా వారిపట్లసరియైన సుహృద్భావంతో సహకారాన్ని యిస్తూనే వచ్చారు ఆనాడు చైనాలో మన డిప్లొమాటిక్ నాయకుడుగా ఉన్న సర్దార్ పాణిక్కర్‌కు మన నాయకుడు ఇచ్చిన ఆ దేశం వారి ప్రభుత్వాన్ని గుర్తించి సర్వవిధాల సహకారం చేసి కమ్యూనిస్ట్ ప్రభుత్వానికి భారత దేశం యొక్క సహకారం ఉన్నట్లు చెప్పవలసినదని అలా చెప్పిన దేశాలలో భారత దేశం మొదటిది, అంతే కాదు బాండుంగ్ సమావేశంలో చైనాకు ఉండడానికి అవకాశం లేకుండా చేయాలనే ప్రతిపాదన మన ప్రక్కన ఉన్న ఇరుగు పొరుగు దేశాలు పాకిస్తాను, సిలోను లెబనాను మొదలైన దేశాలు చెప్పినప్పటికీ కమ్యూనిస్ట్ చైనాను గుర్తించి వారినికూడా బాండుంగు సమావేశానికి ఆహ్వానించవలసినదిగా ప్రతిపాదించినది మన నాయకుడు నెహ్రూగారే అంతే కాదు అయిదు పెద్ద దేశాలలో చైనా ఒక దేశముగా భద్రతా సంఘానికి గుర్తించాలని పట్టుపడుతూ వచ్చింది కూడా భారత దేశమే ఈ విధంగా చైనాను సర్వ విధాలా ఆప్తులుగా లెక్క పెట్టి మన స్నేహితులుగా గుర్తించి మన నాయకుడు ఎన్నో విధాలుగా అండగా నిలిచి ఉన్నప్పుడు ఎందుకోసం ఈవిధముగా చైనా మనపైన చొరుచుకు వస్తున్నది అనే ప్రశ్న మనం, మనప్రజానీకం బాగా ఆలోచించ వలసి ఉన్నది ఎన్నో విధాల సహకరించి వారి యొక్క మైత్రి కోసం, వారు మనం సహచరులుగా ఉండడం కోసం సర్వ విధాల ఆచరణలో పెట్టే ప్రయత్నం మనం చేస్తునప్పటికీ ఎందుకోసం వారు మనపైనా పడ్డారు? అంతే కాదు. మన నాయకుడు యీనాటి వరకు neutrality ని observe చేస్తూ కమ్యూనిస్టు దేశాల పట్ల ఏవిధముగా ఆచరిస్తున్నారో, ప్రజాస్వామ్య దేశాల తరఫున

ఏ విధముగా ఉంటున్నారో అందరకు తెలుసు ఏమీ difference లేకుండా ఒకే విధముగా non-alignment policy ప్రపంచానికి మార్గదర్శకంగా చూపెట్టారు మన నాయకులు అటువంటి పాలిసీని, మనపైకి వారు చొరుచుకు వచ్చినప్పటికీ, విడనాడకుండా వస్తున్నారంటే శ్రీ నెహూౄగారిని అభినందించాలి ఆయన యొక్క గొప్పతనాన్ని అభినందించాలి ఆయన దూరదృష్టిని అభినందించాలి. ఆయన నిజంగా మనదేశంయొక్క పురోభివృద్ధిని కాంక్షించి non-alignment policy ని ఆచరణలో పెట్టారు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు non-alignment policy వలననే కొన్ని కమ్యూనిస్ట్ దేశాలు చైనా మనపైన విరుచుకు పడడం మంచిదని ప్రత్యక్షంగా చెప్పలేని పరిస్థితి కలిగింది. దానికి దూరదృష్టితో ఆచరించిన మన non-alignment policy చాలా వరకు ఉపకరించిందని చెప్పక తప్పదు అయితే ఇన్ని చేసినప్పటికీ చైనా దేశం ఎందుకు విరుచుకు పడింది మన పైన అనే ప్రశ్నకు జవాబు చెప్పాలంటే 1959 మార్చిలో టిబెట్టులో విప్లవం జరిగిన నాటి నుంచి చైనా యొక్క దృక్పథం మనపైన మారిందని చెప్పాలి విప్లవంవచ్చినప్పుడు టిబెట్టులో నిరాశ్రయుడై దలైలామా మనదేశం వచ్చినప్పుడు, మొదటినుండి ఆర్తులకు శరణార్థులకు ఆశ్రమం యివ్వడం సహజ లక్షణం గల భారతీయులు ఆయనకు ఆశ్రయం ఇచ్చినంత మాత్రాన సహించ లేక పోయింది చైనా వారు చాలా బాధ పడ్డారు. దానికి ప్రత్యక్షంగా చూపించడానికి ప్రయత్నించేశారు ఎంతో ఆగ్రహాన్ని ప్రకటించారు చైనా ప్రభువులు, అందుకే చైనా 1959 సెప్టెంబరు లో తేదీన ఒకే సారిగా మన భూభాగంలో 50 వేల మైళ్ల NEFA లడక్ ప్రాంతం మాభాగమని claim పెట్టారు ఈ claim ఎందుకు పెట్టారు? అక్కడికి వచ్చి మేడలు మిద్దెలు కట్టాలని కాదు అక్కడ industrial గా develop చేయాలని కాదు. ఆ ప్రదేశం సముద్ర మట్టానికి 17 వేల అడుగులు పైగా ఎత్తున్న ఉంది. అది కేవలం మంచుతో సర్వ వేళలా ఉండే ప్రదేశం. నివాసం ఏర్పరచు కోడానికి యోగ్యంకాదు శ్రీమతి కుముదినీదేవి గారు చెప్పినట్లు ఒక్క blade of grass కూడా పెరగదు అంటే ఆప్రదేశంలో ఒక్క గడ్డి పరక కూడ పెరగదు, ఆ ప్రదేశంలో మేడలు కట్టాలని అభిప్రాయము కాదుకదా మరి, ఇంత బలం ఉందని ప్రదర్శించి చైనా భారత దేశాన్ని ఆక్రమించు కుంటామని చెప్పడం కాదా? అంతేనో వారి లక్ష్యం? వారి పొరుగున ఉన్న భారత దేశం ఎంతో అభివృద్ధి పొందుతోంది ఇతర దేశాల సాంగత్యం సంపాదించింది ప్రపంచలో అన్ని దేశాలతోను స్నేహితం పెంపొందించు కుంటోంది. మన నాయకులు పండిట్ నెహ్రూగారి status పెరుగుతోంది అన్ని దేశాలు మన ప్రక్కకు చూస్తున్నాయి Afro-Asian దేశాలలో శ్రీనెహ్రూగారికి పెద్ద స్థానం వచ్చింది ఇక్కడ ఆయన నాయకత్వానికి చాల పెద్ద గౌరవం పెరిగింది.

భారత దేశం అంత పెద్దతనాన్ని సంపాదించుకోవడం చైనా వారికి కిట్టలేదు బాగా ఈర్ష్య కలిగింది అది చినికి చినికి గాలి వాన అయినట్లు, లోపల పెద్ద బాధ కలిగి యీరూపంలో దురహంకారముతో మనపై విరుచుకు పడ్డారు అదిగాక స్వరాజ్యం వచ్చింది లగాయతు మనదేశం ఆర్థికంగా అభివృద్ధి అవుతోంది మన ప్రజానీకం బాగు పడుతున్నారు, మన ప్రజల అభిప్రాయం మంచి పద్ధతులలో నెహూర్జీ నాయకత్వం పైన గౌరవం కలిగి ఐకమత్యంతో సంచరించాలని అనిపిస్తున్నది పొలిటికల్‌గా ప్రపంచంలో మనం పెద్ద వాళ్లం అవుతున్నాము, ఈ విధంగా భారత దేశం పెద్ద స్థాయినందుతుంటే, సహించ లేక చీనావారు మనలను కబళించి కేవలం ఈదేశాన్ని వారి క్రిందచేరి వారి సామ్రాజ్య వాదాన్ని నిర్మించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు,

ఇవ్వాళ వారిది చీనా సామ్యవాద సిద్ధాంతం అని చెపుతూ, పైకి నటిస్తూ, సామ్రాజ్య వాదాన్ని ఇక్కడ పెట్టి భారతదేశాన్ని కూడా కబళించాలనే ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు ఈ విధంగా చైనా మన మీద చొచ్చుకొచ్చి పడింది అటువంట ప్పుడు మనం సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టు కోవడమె కాకుండా ప్రపం చము సుహృద్భావమంతా మన పైన వున్నపుడు, మనలో మనకు భేదాలు లేకుండా, దేశమంతా ఒక్క మాటగా వుండి చైనాను ఓడించ గలిగిన నాడే, చీనాను ఓడించిన నాడే, ఓడించి చూపించిన నాడే ప్రపంచములో మన గౌరవం ప్రతిష్ఠ నిలబడడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. దీనికి భారత పౌరులు ఎంత త్యాగమైనా చేయటానికి సిద్ధంగా వున్న మాట నిజము ఈ నాడు మనలోవున్న ఐక్యత గతంలో మనం ఎరిగి వున్నంత కాలంలో లేదు కొన్నికొన్ని సన్నివేశాలు, ఆయా వ్యక్తు లకు, ఆయా దేశాలకు మంచిని కలుగ చేస్తాయి ఇది నేను అన్న మాట కాదు. 1959 సంవత్సరము నవంబరు 27 తారీకున ప్రధాన మంత్రి నెహ్రూ లోక్ సభలో అన్న మాటలివి

The Prime Minister said "In fact, if I may say so, there has come for me one of these peak events of history when a plunge has to be taken in some direction which may have powerful and far reaching effects not only on our country, but on Asia and even the world"

మనము note చేయవలసినది ఏమంటే plunge has to be taken అనిన మన ప్రధాని మాటలు ఎన్ని బాధలు వున్నప్పటికి మనమంతా కలసి, ఏకగ్రీవముగా భారత దేశం ఒకటి అని చెప్పాలి భారతదేశము ఇటువంటి దురహంకారాన్ని సహిం చదు చైనాకు గుణపాఠము చెప్పే సమయము వచ్చింది ఈ సమయాన్ని మన చరి త్రలో సువర్ణ అక్షరాలతో లిఖించుకోడానికి వీలయిన పద్ధతిలో మనమంతా కలిసి ఒక్క

మాటగా నిలబడి చైనాకు గుణపాఠం నేర్పవలసిన అవసరం ఈనాడు ఎంతైనా వున్నదని మనవిచేస్తున్నాను. చరిత్ర చూసినా, పురాణాలు చూసినా న్యాయమైన వారికే స్థానం వుంది "భగవంతుడు ఎవడు, నేనే భగవంతుణ్ని" అని దురహంకారముతో నిలచిన హిరణ్యకశిపుని గతి ఏమయింది? శివప్రసాదాన్ని సంపాదించిన దశకంఠుడనిచెప్పబడే రావణాసురుడు ఏమయ్యాడు? ఈ శతాబ్దిలోని హిట్లర్ ప్రపంచం అంతాతనే అని విర్రవీగి సంత జర్మనీదేశం ఏమయింది ముక్కలయిపోయింది గదా, దురహంకారి ముస్సోలినీని చివరకు వీధిలో పెట్టి నిర్మూలంచేశారు. అదే గతిపడుతుంది చైనాకు. స్నేహాన్ని ప్రకటించిన భారతదేశంపైన విరుచుకుపడిన చౌ-ఎన్-లైకూ ఆయన ప్రభుత్వానికి. ప్రపంచంలో అన్ని దేశాలు మనదేశం పట్ల సుహృద్భావాన్ని వ్యక్తీకరించడమే కాకుండా తగిన సహాయాన్ని, సహకారాన్ని ఇస్తున్నవి అందులో పశ్చిమ దేశాలు చాలా సహాయం ఈ సమయాన చేస్తున్నాయి ఇతర కమ్యూనిస్టు దేశాలు కూడా చాల వరకు మన పట్ల అంతగా వ్యతిరేకత చూపించడం లేదు కాబట్టి ఇటువంటి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలంటే మన ముఖ్యమంత్రిగారు సభముందు పెట్టిన ప్రతిపాదనను బలపరచి, ఆచరణలో పెట్టడానికి మనమంతా సర్వవిధాలా సహకారం చేయాలి ఆంధ్రదేశములోని ప్రతి ఒక్కరూ ఐకమత్యాన్ని ప్రకటించి భారత ప్రభుత్వానికి అండగా నిలిచి ఈ సమరాన్ని గెలిపించవలసిన అవసరం మనకు వున్నదని మనవిచేస్తున్నాను రాజకీయాలు వుండవచ్చు దేశాల మధ్య ప్రపంచములో యుద్ధాలు రావచ్చు. గతంలో అయుద్ధాలు జరిగినతీరు మనకుతెలుసు పురాణయుగంలోని ఘట్టాలు తీసుకోండి అహంకారంతో మిడిసిపడిన దుర్యోధనుడు, సర్వము ఓడిపోయిన తరువాత, బంధునాశనం అయిందతరువాత ఒక మడుగు చొచ్చి ప్రాణాన్ని కాపాడు కొనడానికి ప్రయత్నం చేశాడు. ఎవరికైనా ప్రాణం తీపికదా మరి అటువంటి సమయాన ధర్మరాజు "బయటకు రావయ్యా యుద్ధం చెయ్యి" అనిఅంటే దుర్యోధనుడు "నా దగ్గర ఆయుధాలు లేవు నిరాయుధుండ" అని అన్నాడు నీకు కావలసిన ఆయుధము కోరుకో, మా అయిదుగురిలో ఏ ఒక్కరితో అయినా సరే యుద్ధం చెయ్యి నువ్వు గెలిస్తే నీవే రాజ్యం తీసుకో" అని ధర్మరాజు అన్నాడంటే అది ఎంత గొప్ప విషయమో చూడండి ధర్మజుని రాజనీతి, యుద్ధ ధర్మం ఎట్టిదో చూడండి అన్ని అవకాశాలు ఇచ్చినా దుర్యోధనుడు భీమునితో పోరాడక తక్కిన నల్గురిలో ఎవరిపైన అయినా నిలచితే ఏమైవుండేదో తెలియదు కాని, నిజంగా ధర్మ యుద్ధాన్ని కాంక్షించి దుర్యోధనుని గదాయుద్ధంలో భీమునితో పోరాడి ఓడిపోయిన మాట మనకు తెలుసు మరి ఈనాడు చైనీయులు ఆచరించే పద్ధతి చూడండి వారు కృత్రిమ మార్గాలు దగాకోరు పద్ధతులలో యుద్ధం చేస్తున్నారు నిన్నటి పత్రికలు చదివితే తెలుస్తుంది బౌద్ధభిక్షుల వేషాలు వేసుకొని దగ్గరకు వచ్చి మన సేనలను కాల్చి వేశారంటే వారు ఎటువంటి, కుటిల పద్ధతులలో యుద్ధం

నడిపించడానికి ప్రయత్నిం చేస్తున్నారో తెలుస్తుంది ఈ పాపము అంతా వారికి మూడదా? తుదకు వారు సర్వనాశనము అవక తప్పదు వారు ఆచరించే పద్ధతులు వారికే ఆఖరి దశగా కన్పిస్తున్నవి ఒక ప్రక్కన రాజీ ప్రతి పాదనలు చేస్తూ, "మేము వెనకకు మళ్లి పోతున్నాం మీరు కూడా వెనుకకు వెళ్లిపోండి" అని చెపుతున్నారు కాని ముందున్న సైన్యం మరల లేదట వెనుక వున్న సైన్యము వెనుకకు నడుస్తూ వున్నదట ఇది ఎలా వుంది అంటే "నీ కంట నే వ్రేలిడెదును నానోట నీవు వేలుపెట్టుము" అన్నట్లుంది ఇవతల వున్నవారు అంత తెలివి తక్కువ వారేమీ కాదు గదామరి, అన్నీ తెలుసుకొని సరైన జాగ్రత్తలోనే వున్నారు కనుకనే మనకు జయం తథ్యం చివరకు ధర్మం న్యాయం గెలుస్తాయి అవి మన వైపే వున్నాయి గదా' ఈ సమయంలో అందరూ కలసి కృషి చేస్తే అవకాశము వచ్చింది ఆ విధంగా కృషిచేద్దాం అని కృషిచేయవలసిన అవసరం వున్నదని మనవిచేస్తూ, ముఖ్యమంత్రి గారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ జి లచ్చన్న (సోంపేట), అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానముతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను సిపాయీల పిల్లలకు చదువుల గురించి అయితే నేమి భూవసతి గురించి అయితే నేమి చాల సమయోచిత మైన నిర్ణయము ప్రభుత్వం తీసుకొన్నదని చెప్ప వలసి వున్నది అన్నింటి కంటె ముఖ్య మయినది నాయొక్క అమెండు మెంటు ఏదో అమెండు మెంటు పెట్టాలనే ఉద్దేశముతో ఇచ్చినది కాదు Cease fire అనే నెపముతో కమ్యూనిష్టు చైనా మిత్రులు చేస్తున్న దుండగాలు అరాచకాలను గురించి కొంత వరకయినా ప్రధాన తీర్మానము లోనే ప్రసంగించబడి వున్నట్లైతే చాల బాగుండేదని నాఅభిప్రాయము Cease fire అని ప్రకటించిన తరువాత 23, 24 25, తేదీలలో మన సేనలు తిరోగమిస్తూ వుండగా చైనా వారు తుపాకులు కాల్చి అత్యాచారాలు జరిగించారు అనే విషయము ధృవపరుస్తూ నిన్న పార్లమెంటులో ప్రధాన మంత్రి నెహ్రూ ప్రకటించారు Cease fire అని ఒక ప్రకటన చేస్తూ, శాంతి గురించి తాపత్రియ పడుతున్నట్లు అవస్థపడుతున్నట్లు ప్రపంచానికి ప్రచారము చేసుకొంటూ, మన ప్రధాన మంత్రి 8 సెప్టెంబరు 1962 నాటి సరిహద్దుకు వెళ్లండి అని అంటూ వుంటే 1962 సెప్టెంబరు ఎందుకు 1959 నవంబరు 7వ నాటికి వెడుతున్నాము అని చెపుతూ ఖాళీ చేసిన చోట్ల Police camps వుంచు కొంటాము అని అంటున్నారు ఇది చూస్తూవుంటే హైదరాబాదు మీద కీ॥ శే॥ సర్దారు పటేలు జరిపించిన Police action జ్ఞాపకము వస్తోంది ఈ విధముగానే military ని తీసుకొని పోతున్నాము Police కాపలాపెడుతాము అని అంటున్నారు. దాన్ని గురించి ప్రధాన తీర్మానములో నా అమెండుమెంటు రూపములోనే వుండాలని కాదు మరొక

రూపముగా అయినా ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఇందులో చేరిస్తే బాగుంటుందేమో అనే అభిప్రాయముతో అమెండుమెంటు ఇచ్చాను. కాని మరొక ఉద్దేశము కాదని మనవి చేస్తున్నాను ఇండియా గవర్నమెంటు పాలసీ అయిన non-alignment వల్ల ఫలితము వచ్చినదని కాంగ్రెసు పెద్దలు చెప్పక తప్పదేమో అని నా అభిప్రాయము మనస్సులో ఇష్టమువున్నా లేక పోయినా అట్లాచెప్పక తప్పదు. స్వతంత్రము వచ్చి 16 సంవత్సరాలయినది 15 సంవత్సరాల స్వతంత్రము అనుభవించిన తరువాత ఈ పాలసీ వల్ల ఎక్కడ వున్నాము అంటే అడవిలో అన్న అనే పరిస్థితిలో పడవలసి వచ్చినది ఇది non alignment policy ఫలితమేమో అని నా ఉద్దేశము సామ్రాజ్య వాదులైన అమెరికా, ఇంగ్లండు దేశాలు ప్రపంచాన్ని ఆక్రమించు కొని, పీడించి, దోపిడి చేస్తున్న దేశాలుగా కమ్యూనిష్టు దేశాలు అయిన రష్యా చైనాలు ప్రచారము చేస్తూవచ్చినవి ఆదేశాలే ఈనాడు మన ప్రక్కన వింటదే అగత్యము ఏర్పడినది మనం స్నేహితులను కొన్నవారు ప్రక్కలో బల్లెమై మన సరి హద్దులలో ప్రవేశించి గుడారాలు వేసుకొని, స్థావరాలు కట్టుకొని సేవలను దింపుకొని అనేక అక్రమాలు చేస్తున్నప్పటికి మన ప్రధానమంత్రి ప్రేమతో చైనా వారి మనస్సును మార్చవచ్చుననే భ్రమలో పడ్డారు అది మనలను మనమే మోసం చేసుకోవటం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను నిజంగా ఏ కమ్యూనిష్టు అయినా ఒక కమ్యూనిష్టు దేశం మరొక దేశం మీద దురాక్రమణ జరిపింది అని చెప్పాడంటే అతను కమ్యూనిష్టు మతానికి చెడిపోయిన వాడు అయిపోతాడు కమ్యూనిష్టు మత ప్రకారం కమ్యూనిష్టు సిద్ధాంతం ప్రకారం, కమ్యూనిష్టు సూత్రాల ప్రకారం. కమ్యూనిష్టు దేశం మరొక దేశం మీద దండయాత్ర చేయటం. దురాక్రమణ జరపటం ఆ దేశంలో వున్న దరిద్రులందరికీ విముక్తి కలిగించటానికి చేసిన నిర్విహాండమైన త్యాగంగా కమ్యూనిష్టు మతంలో, కమ్యూనిష్టు విధానంలో, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలలో చిత్రింపబడివున్నదే కమ్యూనిస్ట్ దేశం మరొక దేశం మీద దండయాత్ర చేసిందని చెప్పటం మహా పాపం అని వారి అభిప్రాయం కాని ఎవరైనా కమ్యూనిస్ట్ కమ్యూనిస్ట్ దేశం దురాక్రమణ చేసిందని చెప్పటానికి పూనుకొన్నారంటే ఆయన కమ్యూనిస్ట్ కులానికి విద్రోహి, దుర్మార్గుడు, మహా పాతకుడుగా చిత్రించబడుతాడు కమ్యూనిస్ట్ సిద్ధాంతం ప్రకారం కాని ఇండియన్ కమ్యూనిస్ట్‌పార్టీ వారు చైనా వారు మన పై దురాక్రమణ చేస్తున్నారని అంటున్నారు మరోప్రక్క బెంగాల్ అస్సాంలలో కమ్యూనిస్ట్ నాయకులను నిర్బంధించటం అన్యాయమని ఇండియన్ కమ్యూనిస్ట్‌పార్టీ నాయకులేకాక రష్యాలోని ప్రావ్దా పత్రిక కూడా తీవ్రంగా చిత్రిస్తే విమర్శించింది అధ్యక్షా తమరు ఆ విషయాలన్నీ ప్రతికలలో చూస్తే వుంటారు ఎందుకు ఆ కమ్యూనిస్ట్ నాయకులను నిర్బంధించవలసి వచ్చిందో పత్రికల వల్లనే తేట తెల్లమయింది

అస్సాంలో, బెంగాల్‌లో బహిరంగసభలు పెట్టి మనకు విమోచన కల్గించటానికి వస్తున్న చైనా సేనాలు కాని అవి దురాక్రమణ చేస్తున్న సేనలు కావు, వారికి మనం సన్మానం చేయాలి, స్వాగతం ఇవ్వాలి ఇవిగో మీకు రేషన్ కార్డులు, ఇవి మీరు తీసుకోండి చైనా వారు జయించుకొన్న వెంటనే ఈ కార్డు చూపించారంటే మీకు ఏవి కావాలంటే అవి మీ ఇంటికి తీసుకు వచ్చి ఇస్తారు అని వారు ఆ కార్డు బట్వాడా చేసిన తరువాత జరిగిన సంఘటన కాని మరొకటి కాదని తమకు మనవిచేస్తున్నాను రష్యాకు, చైనాకు చాలా విభేదాలు వున్నాయని పత్రికలలో చెప్పబడుతున్నది కాని పత్రికలలో చూపబడుతున్న వాటికి, క్రియా రూపంలో జరిగి సంఘటనలకు ఎక్కడా సంబంధంలేదనే విషయం నేను ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు ఈ నాడు సేనలు ఉపయోగిస్తున్న ఆయుధాలు చైనా ఉత్పత్తి చేసుకొన్నవి కావని చైనా భారతదేశము మీద దండయాత్ర చేస్తున్నప్పుడు చైనా రష్యా సరఫరా చేసినవనీ అందరకూ తెలిసినదే వారికి వున్న బాంబర్లు కాని, జెట్ ప్లేన్స్ కాని, ఆటొమేటిక్ గన్స్ కాని, మెషిన్ గన్స్ కాని, యావత్తు యుద్ధ సామగ్రి అంతా రష్యా సానుభూతి సహకారాల వల్ల సమకూర్చబడినవని నేను చెప్పవలసిన అవసరం లేదు ఇండియా మీద చైనా దురాక్రమణ చేసిందన్న వార్త క్యూబా మీద అమెరికా బ్లాక్ ఏడ్ ప్రకటించిందన్న వార్త ఏక కాలంలో వచ్చాయి అనాడే రష్యా యుద్ధ సామగ్రి సేనలు, క్యూబాలో ప్రవేశించి వున్నట్లయితే ప్రపంచ చరిత్ర మరొక రీతిగా తారుమారయ్యేది కమ్యూనిష్టుల సిద్ధాంతం ప్రపంచంలో కమ్యూనిజాన్ని సాధించినప్పుడు కాని కమ్యూనిజానికి స్థిరత్వం లేదు దానికి అభివృద్ధి లేదు అనేది వారి తత్వం ఏ కమ్యూనిష్టు అయినామాకు ఆ అభిప్రాయంలేదని చెప్పుకొంటే అది ప్రపంచాన్ని మోసం చేయటానికి చేస్తున్న ప్రయత్నం అయినా అయి వుండాలి లేదా కమ్యూనిజానికి ద్రోహం తల పెట్టిన వాడు అయినా అయివుండాలి అంతేకాని ఆరెంటికి మధ్య మరో మార్గం లేదని మనవిచేస్తున్నాను ఈ నాడు చైనా చేస్తున్న దురాక్రమణకు రష్యా సహకారం సహాయం లేదనుకొంటే అది ప్రమాద మని గుర్తుంచుకోవాలి మన ప్రధానమంత్రికి ఇవన్నీ తెలియనివి కావు వారు విజ్ఞాన వంతులు ప్రపంచంలో రాజకీయాలను, ఆశయాలను సంపూర్ణంగా తర్కించి పాండిత్యం సంపాదించు కొన్న వారికి ఈ విషయాలన్నీ తెలియపని కాదు ఆయన బాధ్యతలు ఆయనకున్నాయి తన కున్న బాధ్యతలలో ఎంతవరకూ మాట్లాడాలో అంతవరకే మాట్లాడుతారు కాని అదనంగా మాట్లాడలేరు కాని వారు భ్రమలో వున్నారు ప్రేమలో గాంధీగారు చెప్పిన ప్రేమ సూత్రం ద్వారా వారు ఒక ప్రక్క మనకు ద్రోహం చేస్తున్నా మన వెనుక గోత్రలు త్రవ్వుతున్నా—ప్రధానమంత్రిగారికి అవి తెలపివున్నా ప్రేమ చూపిస్తే మార్చుకొంటారేమోనని భ్రమపడి దలైలామను తెచ్చి ఇండ్లో కూర్చోపెట్టి టిబెట్ మీద చైనా ఆక్రమణను అంగీకరించటం జరి

గింది. దానిని గురించి నవంబరు పదవ తేదీనే మన ముఖ్యమంత్రిగారు విజయవాడలో మాట్లాడుతూ టిబెట్ నుండి చైనా దురాక్రమణదారులను తరిమికొట్టినప్పుడే భారత దేశానికి స్థిరత్వము, భద్రత వుంటుందనే సత్యాన్ని స్పష్టంగా చెప్పారు. అదే విషయాన్ని రాజేంద్రప్రసాద్‌గారు కూడ చైనావారు చేసిన ఆక్రమణ అంగీకరించటమే మనము చేసిన మహా పాపం, ఆ పాపం ఫలితమే ఈ నాడు అనుభవిస్తున్నామని చెప్పారు. నిజంగా ఈనాడు కమ్యూనిష్టులు మేము కమ్యూనిజాన్ని వదులుకొన్నామని చెబితే అర్థం వుంది. కాని మాది కమ్యూనిస్టుపార్టీ అయినప్పటికీ మేము దేశ రక్షణ కోసం చైనాను ఎదుర్కొంటామని చెప్పటం ఒక కమ్యూనిష్టుపార్టీ ఒక కమ్యూనిష్టు దేశాన్ని ఎదుర్కొంటామని చెప్పటం కమ్యూనిస్టుల సిద్ధాంతంలోనే లేని విషయం. అయితే వారిలో రెండు గ్రూపులు వున్నాయి. రష్యా గ్రూపని, చైనా గ్రూపని, నాకు తెలిసినంతవరకూ, ఏదో కొంతకాలము సహవాసం వల్ల ఆ రోజులల్లో సుందరయ్య, సత్యనారాయణరాజు గార్లతో కలసి నేను రెడ్డికర్నాటిరేషన్ బ్లాకును నడిపించటానికి పూనుకొన్నా—అది పాపమో, పుణ్యమో కాని—ఆ పాత్రలోనేనూ ఒక భాగస్తుడ్ని కనుక నాకు కొద్దో గొప్పో తెలిసినంతవరకూ చెప్పగలుగుతాను. దీనిలో ఒక వర్గం వారు ఇదే సమయం, మనం బైటపడి చైనాను బలపరిచి భారతదేశంలో కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించుకోవాలి అని వాదించేవారు. అది చైనా వర్గం. ఇక రెండవ వర్గం వారు ఇంకా సమయం రాలేదు. ఇప్పుడే బైటపడకూడదు. మరి కొంతకాలం వేచివుండాలి అని చెప్పేవారు. అది రష్యా వర్గం. అంతేకాని ఆ రెండు వర్గాలలో పెద్ద అభిప్రాయ భేదాలున్నాయనుకోవటం పొరపాటు. అందుచేత దానిని గురించి జాగ్రత్తగా ఆలోచించుకోవాలి.

ఇక డిఫెన్స్ వ్యవహారం గురించి అనేక మంది పెద్దలు చెబుతున్నారు. ప్రజలలో అద్భుతమైన చైతన్యం, ప్రోత్సాహం, పట్టుదల, పౌరుషము వచ్చాయని చెప్పుతున్నారు. గాంధీమహాత్ముడు సంపాదించిన పవిత్రమైన మన స్వాతంత్ర్యాన్ని చైనా దుర్మార్గులు అపహరించుకొనటానికి వస్తున్నారు. వారిని ప్రతిఘటించాలనే ఆవేశం, ఉద్రేకం, పట్టుదల దేశంలో నలు మూలలా ప్రారంభమైనది. కాని దురదృష్టం ఏమిటంటే కేంద్రప్రభుత్వం కాని రాష్ట్రప్రభుత్వం కాని ఆ ప్రోత్సాహాన్ని, ఆ పట్టుదలని ఎంత వరకూ ఉపయోగించుకొంటున్నాయని చూస్తే పూర్తిగా ఉపయోగించుకోలేకపోతున్నాయనే విషయాన్ని అందరూ అంగీకరిస్తారని నమ్మకం. మన సేనలు చైనా సేనాలు చూస్తే చైనాలో 25 లక్షల మంది తర్ఫీదు పొంది భారతదేశం సరిహద్దులోనే పది లక్షల మందిని తెచ్చిపెట్టారని తెలిసింది. మనకు 8 లక్షల మంది వున్నారు. ఫరవాలేదు అనుకొంటే లాభం లేదు.

ఈ నాడు దేశంలో కొంత మంది Military Officers ఉన్నారు నేను ఇటీవల ఢిల్లీకి వెళ్లేటప్పుడు వారిని కలుసుకోవడం సంభవించింది పది లక్షలమంది N C C వారు ఉన్నారు వారందరిని Camps లో పెట్టి ఒక నెల రోజులలో వారికి పూర్తిగా Military training ఇవ్వవచ్చు దీనికి ప్రభుత్వము పూనుకొంటే చాలా బాగుంటుంది, అది చాలా అవసరమని ఒక ఆవేదన, అత్యగత మన దేశంలో ఉన్నది అంతేకాకుండా retired personnel ఉన్నారు State Governments ను మీరు ఒక లక్షమందిని వీరిని మీఖర్చుతో తయారు చేయండని కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాన్ని ఇచ్చిఆవిధంగా దేశములో అక్కడ యువకులను సమీకరణ చేసి వారందరికి పూర్తి శిక్షణ ఇవ్వాండి ఇదివరకే కొంత మందికి ప్రాథమిక శిక్షణ ఉన్నది ఈ cease fire వల్ల రాజీ పడిపోయారని కొంతమంది అలాంటి భ్రమలో లేకపోలేదు, కాని ఇది చాలా మోసము అస్సాములో oil వారికి కావాలి బర్మాలో oil వారికి కావాలి అవసరమైతే సింగపూర్‌లో ఉన్నటువంటి నావిక కేంద్రాన్ని ఈ నాడు చైనా వారు సంపాదించుకోడానికి ప్రయత్నం చేయాలనేది వారి దృక్పథ లో ఉన్నదని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు ఫార్మోజాలో ఉన్నటువంటి ప్రమాదాన్ని తట్టుకోవడానికి ఈ ప్రక్క వాటుగా వచ్చి ఇండియాను పాకిస్తాన్‌ను ఆక్రమించుకొని సింగపూర్‌లో కేంద్రము పెట్టుకొని Pacific, Indian oceans మధ్యను ఆధిక్యతను సంపాదించుకోవాలని చైనా చేస్తున్నటువంటి ప్రయత్నం ఇది అని చెప్పవలసియున్నది, కనుక ఈ cease fire అనేటటువంటిది మోసం అని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు అందుచేత దానికి తగినటువంటి ప్రయత్నం మన కేంద్ర ప్రభుత్వం చేయవలసిన అవసరం ఉన్నది అందువల్ల కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి సాంప్రదాయాలను బట్టి కేంద్ర ప్రభుత్వానికి చెప్పిగాని, చెప్పకపోయిన ఫర్వాలేదు అనుకొంటే వారికి చెప్పకుండానే ప్రతి జిల్లాలో ఒక camp వెంటనే open చేసి యువకులకు శిక్షణ ఇప్పించడం అవసరం అందులో మనది కోస్తా రాష్ట్రమని ఏనాడు ఎటువంటి ప్రమాదమైనా ముందుగా మనకు వచ్చే అవకాశం వున్నదని మనవి చేస్తున్నాను ఒక విషయం బర్మా నుంచి వచ్చి పోయే మిత్రుల వల్ల తెలుస్తుంది బర్మా గవర్నమెంటు సిబ్బందిలోనే 15 20 percent మంది చైనా వారు ఉన్నారని, బర్మా వ్యాపారం అంతా చైనావారి చేతిలో ఉన్నది చైనా వారు తలపెట్టుకొంటే ఒక రోజు పట్టదు బర్మాను తన హస్తంగతం చేసుకోడానికి అన్న విషయం మన Military నిపుణులకు తెలుసును మన ప్రభుత్వానికి తెలుసును, బర్మామీదుగా వ్యవహారం జరిగేటప్పుడు మన కోస్తాకు తీవ్రమైన ప్రమాదం వుండక తప్పదు విశాఖపట్టణం భారత దేశంలో రెండవ శ్రేణికి చెందినటువంటి యుద్ధ కీలక స్థానము కనుక దానికి తగిన బందోబస్తులు వెంటనే మన ప్రభుత్వం

చేయవలసిన అవసరం ఉన్నది. ప్రమాదం వచ్చిన తరువాత ఏర్పాటు చేసే దాని కంటే ముందే చేసుకోవడం మంచిది. ఇప్పుడు మనకు ప్రమాదం యొక్క ఋజువు అవనే అయింది. కనుక దానికి తగిన బందోబస్తు చేయాలని మనవి చేస్తున్నాను. నేను ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భములో వినయపూర్వకంగా ఒక విజ్ఞప్తి చేయ దలచుకొన్నాను. ఇది unity సమయము united front కావాలి. ఈ యుద్ధ పరిస్థితిని బట్టి సి. బి. గుప్తాగారు అన్ని పార్టీల సహకారము సాధించడానికి గాను వివాదాస్పదమైన సమస్యలను ఏమీ తీసుక రావడానికి నేను ఇష్టపడను. అందు కొరకే Land Revenue Bill ను వదులుకొంటున్నాను. మద్యపాన నిషేధాన్ని కూడా రద్దు చేస్తున్నాను అని పత్రికావిలేకరులతో చెప్పినటువంటి ప్రకటనలు గత నెల 10, 19, 11 తేదీలలో "Hindu" లో ప్రకటించబడినవి. అది నవంబరు 1, 2 తేదీలలో జరిగిన సంఘటనలు. ముఖ్యమంత్రి గారికి అన్ని విషయాలు తెలుసును. అందువల్ల వివాదాస్పదమైన సమస్యలను ఈనాడు మన శాసనసభలో చర్చకు పెట్టడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము అది మంచిదని నమ్మి ప్రవేశపెట్ట వచ్చును. కాని అది అక్రమమైనదని అన్యాయమని మనసారా భావించినటువంటి వారిలు ప్రతి పక్షములో ఉన్నాము అనేటటువంటి విషయం కూడా వారికి తెలుసును. ఎకరానికి 30, 40 రూపాయలు రాబట్టడంతో మన బ్రతుకు తీరిపోతుంది. ఈనాడు కావాలంటే దేశరక్షణ నిధికి గాను ఇచ్చు పెట్టడానికి ఎకరానికి ఇంత ఇవ్వాలని ఒక బిల్లు పెట్టండి . .

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- ఆ బిల్లు వస్తున్నది గదా. అప్పుడు ఆ విషయం మాట్లాడ వచ్చు.

శ్రీ జి. లచ్చన్న :- పరవాలేదండి. చెప్పవచ్చును. There is nothing wrong. కనుక యుద్ధానికి డబ్బు కావాలన్నట్లయితే ప్రతి మాగాణి ఎకరానికి 2 బస్తాలు ఇవ్వాలని ఒక బిల్లు పెట్టండి. దానిని మేము హృదయపూర్వకంగా బల పరచడానికి సిద్ధంగా వున్నాము. కాని తరతరాలు శాశ్వతంగా వారియొక్క మనస్సులలో ఆవేదన అసంతృప్తి కలిగించడానికి అవకాశమిచ్చేటటువంటి Taxation Bills ను ఇప్పుడు ప్రవేశ పెట్టకండి అని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఇప్పుడు బీహారు గవర్నమెంటు ప్రత్యక్షంగా ప్రకటన చేశారు. నవంబరు 7 వ తేదీన బీహారు ముఖ్యమంత్రిగారు "In view of the emergency, I am dropping this land legislation" అని అన్నారు. వారిది రూపాయికి పావులా పెంచేబిల్లే అయినప్పటికి కూడా దానిని వారు drop చేసుకొంటున్నానని ప్రకటన చేశారు. ఒక వేళ మన రాష్ట్ర ప్రభుత్వం వారు ఆ విధంగా చేయటానికి కేంద్ర ప్రభుత్వం వారు

అడ్డు వస్తారని అనుకొంటే అదేమి కాదు, మొరార్జీదేశాయి గారి నుండి కూడా జవాబువచ్చింది, అది రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఇష్టము అది వారికి ఇష్టమైతే మాకు ఏమీ అభ్యంతరము లేదు అని వారు కూడా తెలియజేశారు, నేను లాల్ బహదూర్ శాస్త్రిగారిని S K పాటిల్ గారిని కలిశాను, హైద్రాబాదుకు గాను రైతులకు కావలసిన సహాయము మదుపు కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది అని వారుచెప్పారు, కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు ఒక రాయి కాదు, రెండు రాళ్లు ఈ రైతుల మీద వేస్తూ ఉన్నారు, అది ఎంత వరకు న్యాయమో, ధర్మమో సభలో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను, అందువల్ల ఈ నాడు మొత్తం అన్ని వర్గాల యొక్క అన్ని పక్షాల యొక్క సహకారాన్నిరాబట్టి ప్రతి పక్షంలో ఏలాంటి అరిమరయి లేకుండ అందరు సంపూర్ణంగా ప్రభుత్వం తలపెట్టినటువంటి యుద్ధ కార్యక్రమాలకు అన్ని విధాలా సహకరించడానికి గాను ఈ ఆపద సమయంలో ఇటువంటి taxation బిల్లులు తీసుకు రావద్దని మనవి చేస్తున్నాను, ఈ నాడు prohibition విషయములో మైసూరు ముఖ్యమంత్రిగారు "ఈ యుద్ధ పరిస్థితులలో మేము దీనిని సడలించుకోవడం మంచిదని అనుకొంటున్నాము, అయితే దీనిని party నిర్ణయానికే విడిచిపెడుతున్నాము," అని ప్రకటన చేశారు ఈశుభ వార్తలు నిన్న మొన్న విన్నాము మన రాష్ట్రములో కూడా మన పాలక పక్షమయినటువంటి కాంగ్రెస్ పార్టీలోకూడ ఈ విషయం చర్చకు వచ్చిందని విన్నాము దాని వలన కనీసం 15 కోట్లకు తక్కువ లేని ఆదాయం వెను వెంటనే మన ప్రభుత్వానికి వస్తుంది 2 3 ఏళ్లలోనే దాని వలన 25 కోట్ల వరకు కూడ ఆదాయము వచ్చే అవకాశము ఉన్నది, కనుక దీని వలనవచ్చే ఆదాయాన్ని జత మొత్తాన్ని వదులు కొని కోట్లకొలది ప్రజలసొత్తును prohibition కొరకు దుర్వినియోగమైపోవడమే గాక, శారీరకంగా మానసికంగా సమాజము పతనము అవుతున్నదనే విషయాన్ని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను అందువల్ల ఈ prohibition ను temporary measure గా emergency పరిస్థితుల దృష్ట్యా, ఎత్తివేసే దానికి ప్రభుత్వము కాస్త యోచనచేయవలెనని 6వ తేది Cabinet meeting లో ఈ విషయాన్ని తీసుకోవలెనని నేను ముఖ్యమంత్రిగారికి వినయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తూ, ప్రార్థిస్తూ వేడుకొనుచున్నాను, అంతే కాకుండా వివాదాస్పదమైన సమస్యలు ఈనాడు చర్చకు పెడితే కొంత వరకు దానిని మేము ప్రతిఘటించి విమర్శించినప్పుడు ఆ విమర్శను ఇష్టపడినటువంటి ప్రజలలో కొంతవరకు అసంతృప్తి కలిగేదానికి అవకాశం ఉంటుంది అటువంటి పరిస్థితిని ఇప్పుడు కలుగజేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను, మరి ఈ Defence fund విషయంలో మనము వెనుకబడి వున్నామని అందరు అంటున్నారని ముఖ్యమంత్రిగారు వారి ఉపన్యాసములో అన్నారు. నిజమే మనకంటే చిన్న రాష్ట్రం అయిన మద్రాసు వంటి

రాష్ట్రాలు. అక్కడ industries ఎక్కువగా వున్నందు వలన అక్కడ వున్న Industrialists ను పట్టి ఎక్కువ మొత్తంలను వసూలు చేసి ఇచ్చి యుంటారు. కాని మనము కూడ ముందుకు వెళ్ళి చేయగలిగింది ఇంకా ఉన్నదని ముఖ్యమంత్రిగారు విన్నానే ప్రకటించారు. అందు వలన ఈ విషయంలో మనము అధనంగా వసూలు చేసుకోడానికి తీవ్రమయిన కృషి చేయవలసి యున్నది ఈ విషయంలో ఇదిగో ప్రభుత్వము మనమీద ఈ విధంగా దయచూపింది మనమందరము ఏకంగా వినండి ప్రభుత్వము ఏమి చెబితే అదే చేస్తామనే ఉత్సాహం కుతూహలము రైతాంగంలో ప్రజలందరిలో కలిగిదానికి ఈ రెవిన్యూ బిల్లులకు తాత్కాలికంగా రద్దు చేయవలసి నది గని సమర్పించి మేము విమర్శన చేసే దానికి ఇప్పుడు సమయం కాదని మరొక సారిగా ఈ విన్నపాన్ని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి చేస్తూ నా వవరణను ప్రతిపా స్తున్నాను.

Add the following at the end of the 2nd para of the Resolution

"And appreciate the stand taken by the Government of India by not accepting the deceitful peace negotiations of China by their so called cease fire and this House is also confident that the Government of India will take early opportunity to drive out the enemy from the outskirts of our Mother Land by securing all necessary help from all friendly nations."

Mr Speaker — Amendment moved

శ్రీ కె గోవిందరావు— అధ్యక్షా సభానాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను అయితే నాకు ముందు మాట్లాడిన శ్రీ లచ్చన్న గారు కమ్యూనిస్టులపైన, కమ్యూనిస్ట్ విధానాలపైన విమర్శిస్తూ వారు Left Consolidation Block లో ఎప్పుడున్నప్పుడు తెలుసుకొన్న విషయాలగురించి వారు వివరించిన అభిప్రాయాలపైన ఇక్కడ చెప్పటానికి నాకు పూర్తిగా అవకాశం లేకపోయినప్పటికీ వారు మాట్లాడిన ఉద్దేశం నాకుతెలుసు. కమ్యూనిస్టులపైన వారికి అక్కసువుండటం ప్రత్యేకమైన విషయమని నేను అనుకోవటంలేదు మన దేశంలో స్వతంత్ర్యం వచ్చి

నప్పటినుంచి ఏమూల సిద్ధాంతాలను మన నాయకులుగా ఉన్న నెహ్రూగారు అనుసరిస్తూ వచ్చారో, వాటిని మార్చాలని స్వతంత్రపార్టీ వారు లోకసభలోను, బయట ప్రయత్నిస్తూ వచ్చారు ఆ పార్టీకిచెందిన లచ్చన్నగారు కమ్యూనిస్ట్‌పార్టీని గురించి అక్కసు వెలి బుచ్చటం ప్రత్యేకమైన విషయంగా నేను తీసుకొనటం లేదు

ఈరోజున కమ్యూనిస్ట్‌పార్టి జాతీయసమితి ఒక తీర్మానం ప్యాస్‌చేసింది దానిని హృదయపూర్వకంగా అన్ని ప్రాంతాలలోను అమలు జరుపుతున్నామనేది ప్రభుత్వానికి సభవారికి తెలుసు అంతేకాదు, ఆ తీర్మానాన్ని తప్పనిసరిగా అమలు జరిపి తీరులా మని ఇప్పుడు అరెస్టయిన మా పార్టి నాయకులు స్వయంగావచ్చి సంజీవరెడ్డి గారికి తెలియ జేశారు కమ్యూనిస్ట్‌పార్టీ జాతీయసమితి తీర్మానాన్ని సంతోషిస్తున్నామని నెహ్రూగారు, లాల్‌బహదూర్‌శాస్త్రిగారు, అందరూచెప్పారు అయినప్పుడు లచ్చన్నగారు మాట్లా డుతూ అది formal గా చేసిన తీర్మానమని, అది ఒక టెక్నిక్ అని, tact అని ఏదో చెప్పారు ఒక్కొక్కరికి ఒక్కొక్క టెక్నిక్ ఉన్నది వారి టెక్నిక్ కూడ మాకు తెలుసు దేశాన్ని ఎదుర్కొంటున్న అవాంతర పరిస్థితిని అందరూ సంఘటితపడి ఐక్యతతో ఎదుర్కొనే విధానం ఏమిటా అని ఆలోచించాలికాని, బయట శత్రువులను ఎదుర్కొనవలసిన మనం ఇక్కడ అనవసరంగా ఒకరిపైఒకరు యుద్ధం చేసుకొంటూ మాట్లాడుకొనుట ఏమాత్రం సబబైనవిషయం కాదని నమ్ముతున్నాను నేను సామాన కమ్యూనిస్ట్ కార్యకర్తను అక్టోబరు 21న చైనా దాడిచేసినప్పుడునేనుభారతదేశ పౌరునిగా మిగతా దేశం అంతటితోబాటు దిగ్భ్రాంతిచెందినాను అందరికంటె ఎక్కువగా కూడ, కమ్యూనిస్ట్‌గాఉన్న నేను చాల సహజంగా బాధపడినాను నేను 15,20, సంవత్సరాల నుంచి కమ్యూనిస్ట్‌పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నాను నాకు ఉన్న అనుభవములో కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతం ప్రకారం ఒక కమ్యూనిస్టు దేశం వెళ్లి ఇంకొక దేశం పైన దాడి చేయాలని గాని, బలవంతంగా ఆక్రమించుకోవాలని గాని వశపరచుకోవాలనిగాని, కమ్యూనిజమ్‌ను రుద్దటానికి ఆ పని చేయాలనిగాని ఎక్కడాఉన్నట్లు ఎరుగను కమ్యూనిజమ్ అనేది, దానిని తీసుకు వెళ్లి ఒకదేశంలో దిగుమతిచేసే సరుకు ఎంతమాత్రం కాదని కమ్యూనిస్టు సిద్ధాంతం ఘోషి స్తోంది ఆ పరిస్థితులలో చైనా భారతదేశంపై massive attack చేసినప్పుడు మెక్‌మోహన్ రేఖను దాటింది అని రేడియోలో ప్రకటించి ముందుకు వచ్చినప్పుడు సహజంగా మేము బాధపడ్డాము ఇది భారతదేశంపైన మిత్రత్వంపైన దాడి చేయటమే

గాక కమ్యూనిస్టు సిద్ధాంతాలపైన, మూల సూత్రాలపైన, ఒక విధంగా దెబ్బ తీసిందని విఘాతం కలిగించిందని నమ్ముతున్నాను అంతమాత్రాన కొంతమంది మిత్రులు చెప్పినట్లు, అది కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఉన్నటువంటి లోపంఅని నేను అనుకోవటంలేదు కమ్యూనిస్టు సిద్ధాంతం మంచిదే ఆ సిద్ధాంతం ప్రకారం ఏ దేశంలో వారు ఆ దేశంలో ఒక ఉన్నత సామాజిక వ్యవస్థను నెలకొల్పుకోవాలని అక్కడ ఉన్న ప్రజలు కష్టపడి వారి శ్రమ ఫలితాన్ని అనుభవించగలగాలని ఉన్నత మానవులుగా గౌరవంగా, బ్రతికే సమాజాన్ని నిర్మించుకోవాలని ఉన్నది ఆ ఆశయంలో లోపంలేదు దానికి వక్రభాష్యంచేసి. తల్లకిందులుగా అమలుజరిపి పొరుగున స్నేహభావంతో ఉంటూ అన్నివిధాల దిగజారుతున్న భారదేశంపైన దాడిచేయటం చైనా వారియొక్క బుద్ధి పొరపాటు తప్పు కమ్యూనిస్టు సిద్ధాంతంయొక్క లోటుకాదు మనదేశంలో సోషలిజం అమలుజరుపుతామనిచెప్పాము అది అమలు జరగకపోతే అది సోషలిజమ్ సిద్ధాంతంయొక్క తప్పుకాదు ఆ తప్పు మనది అవుతుంది చైనాచేసిన ఈ పనివల్ల అంతర్జాతీయంగా వివిధ కమ్యూనిస్టు దేశాలలో సంక్షోభం ప్రారంభమైనది కమ్యూనిస్టు చైనా అవలంబించిన విధానం సరిగాలేదనే పద్ధతిలో ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ, జెకోస్లొవేకియన్ కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నాయి ఈ విధంగా మొత్తం కమ్యూనిస్టు ప్రపంచంలో ఒక విధమైన కలవరాన్ని, సంక్షోభాన్నిలేపి ఎప్పుడూ శాంతినికోరుతూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడి శాంతి కోసం, disarmament కోసం పనిచేస్తున్న భారతదేశంపైన చైనా దాడిచేయుటం ఘోరమైన విషయమని అనేక మంది గుర్తిస్తున్నారు. అనేక మంది భారత దేశానికి సహాయంచేయాటానికి సిద్ధపడుతున్నారు ఇవాళ పత్రికలలోచూస్తే సోవియట్ రష్యా MIG Jets గురించి ఇంతకు ముందు భారతదేశంతో చేసుకొన్న అగ్రిమెంటు సంపూర్ణంగా అమలు జరుపుతుందని చెప్పినట్లు నెహ్రూగారు ప్రకటించారు మేము ఇదంతా చెబుతున్నప్పటికి మా జాతీయ సమితి తీర్మానం అమలు జరుపుతుందని చెప్పిన ప్పటికి కొంతమంది మిత్రులు పదేపదే question చేస్తూ వచ్చారు. దానికి ఏ విధంగా సమాధానంచెప్పాలో తెలియుటలేదు చైనాచేసినదాడి, కమ్యూనిజానికి సంబంధించిన వ్యవహారంకాదు ఏ కారణంచేత చేశారనే వివాదంలోకి పోయేదానికంటే వారు చేసిన ఘాతుక దాడినితిరిగి కొట్టాలని మిగతా భారతీయులందరితోబాటు నెహ్రూజీ నాయకత్వం క్రింద నిలబడి పోట్లాడటానికి సిద్ధముగాఉన్నామని జాతీయసమితి తీర్మానంచెప్పింది దానికి మేము అమలుజరుపుతున్నాము ఇంతచెప్పిన తరువాత కూడ, దీనికి నమ్మలేములంటే

మేము చేయగలిగింది ఏమీలేదు మేముఎవరివద్దనో సర్టిఫికేటుపుచ్చుకోవాలనే ఉద్దేశంతో చెప్పటలేదు ఎవరికి భయపడి చెప్పటలేదు Defence Committes లో స్థానం ఉన్నా, లేకపోయినా, మేముచెప్పేమాటలు, జంఅవునోకాదో మేముచేసే కార్యక్రమం ఏమిటో ప్రజలు నిర్ణయిస్తారు మా నిజాయితీ చిత్తశుద్ధి, మేము పనిచేసే ప్రజలకు తెలుసు మాకు చేతనైనంతవరకు మా శక్తివంచనలేకుండ దేశరక్షణకు కృషిచేస్తామని హామీయిస్తున్నాము.

మా జిల్లాలో అక్టోబరు 31 తేదీలోపల చిట్టివలస కేంద్రంలో కార్మికులను ఉత్తేజపరచి 10 వేల పైచిలుకు వసూలుచేయటం జరిగింది అనకాపల్లి ప్రాంతంలో వెంటనే చేయటానికి అవకాశం కుదరలేదు తీవ్రంగా వరదలువచ్చాయి తీవ్రనష్టంకలిగింది మిగతాచోట్ల మా కార్యకర్తలు సమావేశమై కార్యక్రమంవేసుకొని అమలుజరుపుతున్నారు.

ఈ పరిస్థితులలో ప్రత్యేకంగా మేము ప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకురావలసినవిషయం నిన్న సంజీవరెడ్డిగారు చెబుతూ ఏదో ఒకకిష్టములేకపోయినా దేశంలో సెక్యూరిటీ రీజన్సుకోసం కొంతమంది నాయకులను అరెస్టుచేశామని చెప్పారు ఇంకా ఏమన్నారంటే ఒక తీర్మానం ఉన్నప్పుడు వివిధరకాల అభిప్రాయాలు వస్తూంటాయి, కాదనిఅనను, ప్రస్తుత పరిస్థితులలో జాతీయసమితిచేసిన తీర్మానానికి కొందరు వ్యతిరేకంగా ఉన్నారనితెలిసి నిర్బంధించకతప్పలేదని చెప్పారు అయితే తీర్మానం జరగక ముందు ఏ రకమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, అది ప్యాస్ అయిన తరువాత సంపూర్ణంగా అమలు జరుపుతామని సుందరయ్యగారు స్వయంగా సంజీవరెడ్డిగారికి చెప్పినతరువాత ఈ విధంగాచేయుట దేశరక్షణకు ఏవిధంగా దోహదంచేస్తుందో తెలియదు. దేశం అంతా ఐక్యంగాఉండి ముందుకు వెళ్ళటానికి సిద్ధంగాఉండాల్సిన సమయంలో ఈ అప స్వరాన్ని తీసేసి నాయకులను విడిచిపెట్టి రాష్ట్రం అన్ని స్థాయిలలోను ప్రజలను ఉత్తేజపరచి దేశ రక్షణకోసం కృషిచేయటానికి అవకాశం కల్పించాలని కోరుతూ విరమిస్తున్నాను

شری ایم - ایم - ہاشم : عالی جناب - میں اس ریزولیوشن کی جو ہاؤس میں پیش ہوا ہے تائید کرتے ہوئے آپ کے توسط سے ممبر صاحبان کے سامنے ایک چیز لانا چاہتا ہوں۔ آپ ہم سب جانتے ہیں کہ ہمارے دیش نے دنیا کی ہر مصیبت کے وقت کسی نہ کسی ڈھنگ سے امداد کی کبھی مالی امداد دی کبھی اخلاقی امداد کی یہاں تک کہ ضرورت پڑنے پر ہمارے سینا کو بھیجنے میں بھی ہم پیچھے نہیں ہٹے۔ یونائیٹڈ نیشنز میں ہم چائنا کے تعلق سے جس ڈھنگ سے ہمیشہ وکالت کرتے رہے وہ تاریخ کے اوراق پر ثبت ہے اور دنیا کی ہر زبان کے اخباروں میں ہم اس کے متعلق پڑھ چکے ہیں۔ لیکن اس کے باوجود ہمارے سامنے جو نقشہ ہے وہ آپ جانتے ہیں۔ بات یہ ہے کہ چائنا میں بچپن ہی سے بچوں کے دماغوں میں زہریلا مادہ بھر دیا جاتا ہے۔ یہ چیز ہمارے سامنے تھی چونکہ ہم خود امن کے سدھانت کو لے کر چل رہے تھے اس لئے ہم نے آخر وقت تک ہمارے پرامن عمل سے اس قسم کی زہریلی باتوں کو قابو میں لانے کی کوشش کی۔ لیکن بدقسمتی سے انہوں نے ہم کو دھوکا دیا۔ دھوکا ہی نہیں دیا بلکہ انہوں نے ہم کو چھرا گھونپا۔ ٹھیک ہے جیسا وہ کریں گے ویسا ہی وہ بھریں گے۔ ان کے اس عمل کی وجہ سے وہ دنیا بھر کی نظروں میں کتنے گر چکے ہیں وہ آپ ہم سب جانتے ہیں۔ وہ اپنی تقریروں میں جو کئی زبانوں میں نشر کی جاتی ہیں یہ جھوٹ بات کہتے ہیں کہ انہوں نے ہندوستان پر اگریشن AGGRESSION نہیں کیا بلکہ خود ان کی ٹریٹری TERRITORY پر اور ان کے ہوم گارڈز پر حملہ کیا گیا۔ یہ کتنا جھوٹ ہے۔ آپ خود جانتے ہیں۔

میں اس موقع پر ایک چیز آپ کے سامنے لانا چاہتا ہوں۔ ہمارے دیش میں بعض ایسے عناصر بھی موجود ہیں جن کے تعلق سے ہمیں سوچنے اور غور کرنے کی ضرورت ہے۔ میں کسی خاص جماعت کا نام تو لینا نہیں چاہتا لیکن یہ عرض کرنا چاہتا ہوں کہ ہمیں پرجا عوام کو کافی ایجوکیٹ کرنے کی ضرورت ہے۔ چاہے کمیونسٹ پارٹی ہو، چاہے سوتنتر

پارٹی ہو چاہے سواتنترا پارٹی ہو یا لاٹلسٹ ہوں ان میں سے اگر کسی کی بھی غیر غلط گفتگو سے دشمن کو فائدہ پہونچتا ہو تو ایسی گفتگو کو سختی سے روکنے کی عوام میں صلاحیت پیدا کردینی چاہیئے ۔ محاذ پر کیا ہو رہا ہے ۔ وہاں کیا حالات ہیں ۔ دشمن سے کیسا لڑنا چاہیئے وہاں کن کن ہتیاروں کی ضرورت ہے ۔ کونسا جنرل کیا غلطی کر رہا ہے ۔ ان سب چیزوں میں سمجھے بغیر ہم کو یہ چاہیئے کہ اپنی اپنی بستی میں اپنے اپنے گاؤں میں لوگوں کو صحیح طور پر ایجوکیٹ کریں تاکہ وہ لوگ غیر غلط باتوں میں نہ آجائیں ۔ مثلاً یہ کہ میں نے بعض مقامات پر یہ بات سنی ہے کہ اب کمیونسٹ آنے والے ہیں ۔ یہ ہونے والا ہے ۔ وہ ہونے والا ہے ۔ وغیرہ وغیرہ ۔ ایسے حالات میں ہم پر یہ ذمہ داری عاید ہوتی ہے کہ ہم عوام کو اس بات سے واقف کرائیں کہ کسی قسم کا غلط پروپیگنڈا ان کے سامنے آرہا ہے اور اس پر کیا ایکشن ان کو لینا چاہیئے ۔ اگر ہم عوام کو اس سلسلہ میں صحیح طور پر ایجوکیٹ کریں گے تو غیر ذمہ دار لوگوں کو ایسی باتیں پھیلانے کا موقع نہیں ملے گا ۔ آپ جانتے ہیں کہ جب کوئی اپیڈیمک پھوٹ پڑتی ہے تو ہم عوام کو انا کولیشن لگواتے ہیں تاکہ وہ اس بیماری کا شکار نہ ہونے پائیں اسی طرح غلط سلط افواہوں سے عوام کو بچانے کے لئے یہ ضروری ہے کہ ہم ان کو قبل از قبل آگاہ کردیں ۔

آپ جانتے ہیں کہ سارے دیش میں ڈیفنس فنڈ جمع ہو رہا ہے ۔ ہمارے اسٹیٹ میں جمع ہو رہا ہے ۔ لیکن میں سمجھتا ہوں کہ اگر آندھرا پردیش کی جانب سے ایک ڈویژن فوج کا اکوپمنٹ ہماری طرف سے فراہم کریں اور اس ڈویژن کو تمام ساز و سامان سے لیس کردادیں تو ٹھیک ہوگا ۔ اگر ہم یہ نعرہ شروع کریں تو میں سمجھتا ہوں کہ جو شخص ایک سو روپیہ ڈیفنس فنڈ میں دینے والا ہے وہ ایک ہزار روپیہ تک بھی دے سکے گا وہ یہ سمجھے گا کہ مادر وطن کی حفاظت کے لئے میں ڈائرکٹ حصہ لے رہا ہوں ۔ ہمارا کام یہ ہوگا کہ اس ایک ڈویژن کو پوری طرح تیار کرنے کے لئے ۔ اسکو ہتیار اور اکوپمنٹ جمع کرنے کے لئے عوام کو موبلائز کریں ۔

ایک چیز اور میں یہ عرض کرنا چاہتا ہوں کہ آل انڈیا ریڈیو سے جو خبریں نشر ہوتی ہیں انکو سننے کا بہت سے لوگوں کو موقع نہیں ملتا۔ مثلاً کاروباری لوگ اور ایسے لوگ جو بازار وغیرہ میں بیٹھتے ہیں ان کو یہ خبریں سننے کا موقع نہیں ملتا۔ میری تجویز یہ ہے ایسے ایمرجنسی حالات میں ہر چوراستے پر لاوڈ اسپیکر لگائے جائیں تاکہ اس بستی کے کاروبار کرنے والے ان خبروں کو سن سکیں۔ ہر دس میل یا تین میل پر ایسا لاوڈ اسپیکر لگانے کی ضرورت ہے تاکہ عوام کو اس کے ذریعہ صحیح طریقہ پر ایجوکیٹ کیا جاسکے۔

ہمارے چیف منسٹر صاحب نے اعلان کیا ہے کہ ہمارے جو بھی وسائل ہیں وہ منسٹر کے حوالے کر دئیے جائینگے۔ آپ جانتے ہیں کہ ہمارا اسٹیٹ اگریکلچرل اسٹیٹ ہے ہمارے پاس زراعت میں بڑی حد تک ترقی ہوئی ہے لیکن اور زیادہ پروڈکشن بڑھانے کے لئے ضرورت اس امر کی ہے میکانائزڈ طریقہ پر زراعت کیجائے۔

میں ایک خاص چیز آپ کی توجہ میں لانا چاہتا ہوں وہ یہ کہ آج کل جو طرف ایک وہ ہیرنگ کمیشن چل رہا اور کہیں کچھ کیا جا رہا ہے۔ اور کہیں کچھ کیا جا رہا ہے۔ جیسا کہ بخشی غلام محمد صاحب کی تقریر سے ظاہر ہے کشمیر کے مسئلہ کے تعلق سے سیز فائر لائن پر گفتگو ہوگی ایسی چیزیں جب ہمارے سامنے آتی ہیں تو عوام کو سمجھانا ضروری ہے کہ سیز فائر لائن کیا چیز ہے۔ ہمیں یہ بتانا ضروری ہے کہ اس کا ڈھانچہ کیا ہے۔

آخر میں میں صدر صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے مجھے تقریر کا موقع دیا۔

శ్రీ వి రామారావు ( )–

అధ్యక్షా, మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మన దేశంపై చైనా aggression చేసిన సందర్భంలో కొంత మాట్లాడాలని భావిస్తున్నాను సరిహద్దు పోరాటంలో బలిదానం చేసిన శూరులకువీరులకు నేను జోహారులు చెబుతున్నాను Indian army is the best army in the world అని యింతకు పూర్వం జరిగిన first World War, Second World War సందర్భంలో ప్రపంచంలో పేరు ప్రతిష్టలు పొంది ఉన్నది Indian army చేసిన సేవకు Britishers, American Military Commanders చాల సంతోషించారని చెబుతున్నారు చైనా దేశమును ఎదిరించడం సామాన్యమైన సంగతికాదు దానిని మన ఇండియన్ జవాన్సే ఎదిరించారు చైనా వారు చీమల పుట్టగా రాకపోయినట్లయితే కొద్దిమంది సిపాయిలు అయినప్పటికి వారిని తరిమి వేసే వారు మన జవాన్ ఒక డైతేవారు50 మంది ఈ ప్రకారంగా చీమల పుట్టగా వచ్చినట్లయితే ఎంత మందిని చంపవలెనని అక్కడ నుంచి retire అయి వచ్చిన officers చెబుతున్నారు Sick man of Asia అని చైనాకు ప్రత్యేకంగా పేరు వచ్చింది ఆ sickeness ను India కు కూడ కలుగ జేయాలని చైనా భావించింది అయితే చైనా ఈ నాడు ప్రపంచంలో మానవ సమాజంలో లేదు అని కూడ మనం U. N. O. resolution ను బట్టి గ్రహించగలుగుతున్నాము వారి యొక్క పుట్టుపూర్వోత్తరాలు చైనా దేశం యొక్క చరిత్ర చదివితే తేటగా తెలుస్తుంది. వాళ్ళ emperors మొదలు కొని యిప్పడున్నటువంటి మావ్ చౌ ఎన్ లై ల వరకు కూడ regionalists అని, militarised, sacrificed అని వారి యొక్క చరిత్ర మానవత్వానికి సరిపోదు అని చెప్ప బడుతూ ఉన్నది Second world war లో Indian army పాకిస్తాన్‌కు కొంత Hindusthan కు కొంత విభజన జరిగింది అప్పుడు మనకు officers యొక్క strength తక్కువ అయింది నేను army లో Sub-commissioned officer గా పని చేసినప్పుడు Commissioned officers అంతా foreigners ఉండే వారు ఒక soldier 5 మందిని ఎదిరించగలుగుతాడు, 10 మందిని ఎదిరించ గలుగుతాడు, 100 మందిని ఎదిరించ గలుగుతాడు Military tactics అలాగ ఉంటుంది Commander యొక్క తత్వం పైన ఆధారపడి ఉంటుంది నా యొక్క అనుభవాన్ని బట్టి మన ఇండియన్ సిపాయిలకు military officers, well trained officers, experienced officers లేరేమోనని నాయొక్క భావం Second World War అయిపోయిన తరువాత మళ్ళీరాలేదు మంచి trained officers అంతా foreigners ఉండే వారు ఇప్పుడు వాళ్ళంతా వెళ్ళిపోవడం జరిగింది.

Indian army లో నవాబుల కొడుకులు, జాగీర్దారు కొడుకులు మొదలైన వాళ్ళను Commissioned officers చేయడమైనది సాధారణంగా ఒక officer కు training from bottom to top కావలసి యుంటుంది Leading hands military లో సరిగా లేకపోవడం కొంత లోపం ఏమోనని నేను భావిస్తున్నాను మనదేశం యొక్క Prime Minister శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కు తన జీవితంలో ఇది కొరత ఉండినదేమోనని భగవంతుడు ఆయన జీవితంలోనే ఇండియా సంతతను military minded గా చేయాలి అని ఈ ప్రకారంగా జరిగిందేమోనని భావిస్తున్నాను

శ్రీ ఎం రామగోపాలరెడ్డి (మైదారం) — అధ్యక్షా, ఉపన్యాసాలు నిన్నటినుంచి వింటున్నాము కాని అర్థం అవడం లేదు. China history చదువుతున్నారు చైనా ద్రోహం చేసినది అంటున్నారు యుద్ధానికి సన్నద్ధం అయి వచ్చినవాడు ద్రోహం చేయకపోతే ఏమి చేస్తారు? ఎక్కడైనా ప్రేమ పత్రాలు పంపించి ఫలానా date నాడు ఫలానా చోటికి వస్తున్నాము మీరంతా దయచేసి యిక్కడకురండి కలుసుకుందాము అని వ్రాస్తారా? ఇటువంటి మాటలు అనవలసిన అవసరం లేదు చైనా వాళ్ళు దుష్టులు, దుర్మార్గులు, రాక్షసులు, వాళ్ళంతా చచ్చిపోతారు అని శపిస్తే చచ్చే కాలం కాదు యిది శాంతితో చావరు దావు దెబ్బ కొడితే చస్తారు దానికి ఏవిధంగా తయారు కావలెనో ఆ విధంగా తయారు కావాలి ఇంతవరకు మాట్లాడినవారు, మనం తయారుగా లేము, మనకు అనుభవం లేదు అనే దానిని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను మనకు తగినంత అనుభవం ఉన్నది 80 సంవత్సరాలు ఆయుధాలు ఉన్న వాళ్ళతో ఆయుధాలు లేని వాళ్ళు పోట్లాడాము అది ఎంత సాహసమో ఊహించుకోవలసి ఉన్నది. ఏమైనా గాని పురాణ కాలానికి పోవలసిన అవసరం లేదు ప్రకాశం పంతులు గారి దగ్గర మందుగుండు గోలి ఏమీ లేదు అంగి విప్పి తుపాకితో నన్ను కొట్టు, నా మందిని కొట్టవద్దు అని ముందట నిలబడ్డప్పుడు కొట్టమని, పైవికుని కోంగా తుపాకి క్రిందపడి పోయింది అటువంటి చరిత్ర, అట్లా కొట్లాడిన వారు మనవాండ్లు మనకు అనుభవం లేదు. వాళ్ళకు అనుభవం ఉన్నది అంటే అది పోను పాటు వాళ్ళకు 30 ఏండ్ల అనుభవం ఉంటే మనకు 80 ఏండ్ల అనుభవం ఉన్నది ఆ అనుభవాన్ని లెక్క చేయకపోవడం విచారకరం మనం యుద్ధానికి తయారుగా లేము అనటానికి కారణాలు ఏమీ లేవు ఈ ప్రణాళికలు అన్నీ వేసినది దేనికోసం? 9 కోట్ల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం చేసినాము ఎన్నో కిలో వాట్ల విద్యుచ్ఛక్తి produce చేస్తున్నాము ఎన్నో steel factories పెట్టినాము ఇవన్నీ యుద్ధానికి దోహదం కావా? తినటానికి తిండి లేకుండా కట్టటందుకు బట్ట లేకుండా ఉండేం

దుకు యిల్లు లేకుండా ఏమి యుద్ధం చేస్తారు? యుద్ధానికి తగిన సన్నాహం పూర్తిగా మన దగ్గర ఉన్నదని నేను భావిస్తున్నాను సభ్యులు గ్రామాలలో ఇటువంటి ఉపన్యాసాలు చేయడం భావ్యం కాదు చదువు కొన్నవారు తక్కువ ఉన్నారు గ్రామాలలో యిటువంటి ఉపన్యాసం యివ్వడం ప్రమాదకరం మనం పూర్తిగా యుద్ధం కోసం తయారుగా ఉన్నాము చైనా యుద్ధ సామగ్రితో యుద్ధానికి తయారుగా ఉన్నది బట్టలు లెకుండా, తిండి లేక electricity లేక తయారుగా ఉన్నది వాళ్ళు మందు గుండుతో తయారుగా ఉన్నారు మనకు మందు గుండు కొరత ఉన్నది మందు గుండును మనము కోరగనే, బ్రిటన్, అమెరికాలు మూడు గంటలకు ఒక్కొక్క విమానం చొప్పున 50 విమానాలను మనకు అందచేసినారు యుద్ధానికి తయారు స్వల్పకాలంలో కావచ్చు తినేందుకు వస్తువులు అన్నీ యింటిలో ఉంటే బ్రాహ్మణుడు ముహూర్తం పెట్టిననాడు పెళ్ళి చేసుకోవచ్చు పుకార్లు దేశ గౌరవానికి హాని కలిగిస్తాయి ఎందరో హేమా హేమీలు మాట్లాడినారు ఈ విషయం ఒక్కరూ మాట్లాడ లేదు చైనావారికి పోరాటం అనుభవం ఎక్కువ ఉన్నదని అంటారు మనం పంచవర్ష ప్రణాళిక అ పేరు పెట్టుకుని అన్ని పనులు చేసుకుంటున్నాము వాళ్ళు ప్రణాళిక పేరు బ్రహ్మాండమైన ముందడుగు" ఆ పేరు వినగానే నరకాసురుడు, బకాసురుడు హిరణ్యాక్షుడు, రావణాసురుడు మొదలైన పేర్లు జ్ఞాపకం వస్తాయి వాళ్ళ మన స్తత్వంలోపలనే ఆటువంటి అహంకారం ఉన్నది ఆ "బ్రహ్మాండమైన ముందడుగు'' బ్రహ్మాండంగ వెనుకకు పడ్డది దానితో వారి ఆర్థిక వ్యవస్థతలం క్రిందులైనది మీకు ఎట్లా తెలుసునన వచ్చు హాంకాంగ్ పట్టణానికి పోయి చూచి వచ్చిన వారు అనేకులు కలరు ప్రతి నిత్యం 10 వేల మంది ఉపవాసాలతో తిండి లేక బాధపడి చైనా విడిచి, అన్ని ఆటంకాలు తప్పించుకొని హాంకాంగ్ పట్టణానికి వలస పోవుతున్నారు పోవడానికి కారణం ఏమి? చైనా అంతా సస్యశ్యామలంగా ఉండి భూలోక స్వర్గం అయిపోతే వలస పోవలసిన అవసరం ఏమిటి? ఇండియాకు ప్రతి దినం పాకిస్తాన్ నుంచి అనేకులు వలసవస్తుం ఉండం మనము నిత్యము చూస్తూన్న విషయమే హిందువులే కాదు మహమ్మదీయులు కూడాను పొరపాటున పాకిస్తాన్ పోయినాము అని పాకులు చెప్పి తిష్ట వేసుకుని కూర్చుంటే మన పోలీసు వారు పట్టుకొని పోయి పాకిస్తాన్ border లో విడిచి పెట్టి వస్తున్నారు అందువల్ల మన ఆర్థిక పరిస్థితి బాగుగా ఉన్న దనడానికి ఈ ఒక్కని దర్శనము చాలు యుద్ధం చేసే ఆర్థిక స్థోమత మనకు పూర్తిగా ఉన్నది గ్రామాలలో అపోహాలు బయలు దేరి తీయడం విచారకరం మనకు కష్టాలు ఉన్నాయి, మన నాయకులు దూరదృష్టితో పనిచేయటం లేదు అని ప్రచారం చేస్తే, నాయకులపై నమ్మకం సన్నగిలితే తరువాత మిగిలేది ఏమిటి? మన నాయకులు ఏమి పొరపాటు చేయలేదని నేను స్పష్టంగా చెప్పుతున్నాను. నేను 10, 12 ఏళ్లలో శ్రీ పి వి నరసింహారావు గారితో పాటు

గొన్నాను మూడు గంటల ఆలస్యంగా సభలకు హాజరైన రాత్రి 11, 12 గంటల వరకు ప్రజలు ఎదిరిమాస్తు ఉన్నారు నేను ఆ సభలో మాట్లాడేటప్పుడు యిదే అన్నాను "ప్రొద్దుటి నుంచి తిండి తినక ఉన్న వాళ్ళు మీలో ఒక్కరు లేరని నేను భావిస్తున్నాను "మనం గవర్నమెంటు, మన దేశం సాధించింది యిది" అని దానికి వ్యతిరేకంగా ఒక్క వినాదం కూడరాలేదు ఇంకోమాట కూడ చెప్పినాను మీ అందరి శరీరం మీద బట్టలు ఉన్నాయి అందుచేత అందరికి బట్టలు ఉన్నాయని ఊహించుకుంటున్నాను మినిస్టరు గారు వచ్చినారని తెల్లబట్టలు తొడుగుకు వచ్చారని నేను అనుకొన వచ్చు గానితెల్ల బట్టలుఆఫీసర్లు మొదలైన వారు తొడుగు కొనవచ్చు గాని సర్వసాధారణమైనవాళ్ళు ప్రత్యేకంగా బట్టలు తొడగవలసిన అవసరం లేదు గృహాలు చిన్నవో, పెద్దవో ప్రతి మనిషికి ఉన్నాయి అటువంటి పరిస్థితి ఉన్నదేశాన్ని వెనకకు గొట్టాలని అంటే చైనా తరం కాదు మనకు సహకరించే వారందరికి కృతజ్ఞత చెప్పుకుంటూ నేను విరమిస్తున్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను యీ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను ఇంతకుముందు చాలామంది సోదరులు మాట్లాడారు. చైనా మనపై దురాక్రమణ జరిపినది, ఇప్పుడు దీనిపై మనం చేయవలసినది ఏమిటి? అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నేను మాట్లాడుతాను మన సోదరులు తమ ఉపన్యాసాలలో రామాయణం, భారతములమంది ఎన్నో ఉదహరణలు చెప్పారు మనం స్వాతంత్ర్యం సంపాదించుకుని పదిహేను సంవత్సరాలు అయిపోయి, పదహారవ సంవత్సరములోనికి వచ్చేస్తున్నాము అయితే; వీరానికి స్వాతంత్ర్యము మనకు నిజ జీవితములో కనబడుతున్నదా అని నేను అడుగుతున్నాను, ఒకరిని ఒకరు ద్వేషించుకోవడం నానాటికి పెచ్చుపెరిగిపోతున్నది. మనిషికి మనిషికి మధ్య వడగొట్టడేటి గోడలు పెరుగుతున్నాయి సహకారము, సహనము, సహవాసము అనే మాటలకు అర్థాలు కూడా పోతున్నాయి మేము ఎల్లె ప్రాంతాలకు వెళ్ళి చూస్తున్నాము. తిరిగి పోలీసు చర్య జరిగితే బాగుండును అనే అభిప్రాయానికి ప్రజలు వెళ్ళవలసిన అవసరం ఎందు వలన కలుగుతుంది? పరమాత్ముడు మనలను ఎప్పుడూ కనిపెట్టి చూస్తూ ఉంటాడు మనలను మనం గమనించేట్లు ఆయన చేస్తూ ఉంటాడు మనలో ఇటువంటి అవాంఛనీయమైన పరిస్థితి ఏర్పడడంబట్టె చైనా దండయాత్రను మనపై ఆయన ప్రయోగించాడు, ఇది మన మేలునకే వచ్చినది. మనలను తిరిగి ఏకము చేయడానికి వచ్చింది, సంవత్సరాల తరబడి మనము సాధించుకోలేకపోయినది దానిని చూడండి యీ ఒక్కనెల పదిహేను రోజులలో జరిగినది. చైనా దండయాత్రలో మనమంతా ఏకమైనాము, అందువలన ఇది మన మంచికే వచ్చినదనినేను మనవిచేశాను గౌతు లచ్చన్న గారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ సోదరుల గూర్చి చెప్పారు

నేను దీనికి రామాయణ యితిహాసము నుండే ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను సీతను రావణాసురుడు ఎత్తుకొని పోయినాడు విభీషణుడు అన్నగారి వద్దకు వెళ్ళి ఇది మంచిది కాదు ఇది తగదు అనిచెప్పినప్పటికి రావణాసురుడు వినలేదు అప్పుడు విభీషణుడు రాములవారి వద్దకు వచ్చినాడు. అదే విధముగా మన కమ్యూనిస్ట్ సోదరులు కూడా ప్రవర్తిస్తారని నేను ఆశిస్తున్నాను వారు కూడా మనతో కలిసి వుంటే మనం తప్పక జయించ గలము కనుక లచ్చన్నగారు వెలిబుచ్చిన అభిప్రాయమేమి నాకు ఇందులో కనబడడం లేదని మనవి చేస్తున్నాను

శ్రీ రామారావుగారు మాట్లాడుతూ గురుకులాలను జ్ఞాపకం చేశారు బాధ్యత గలిగిన శాసన సభ్యుడిగా నేనొక విషయము చెప్పదలచు కొన్నాను బడికి వెళ్ళే కుర్రవాడి మొదలు అందరూ శాసన సభలోనున్న మనమంతా కూడా రైఫిల్ ట్రెయినింగ్ పొందడం చాలా అవసరం అందులో ఏమి తప్పులేదు. ఆ విధంగా చేసినప్పుడే మనం సర్వ సైనిక సంసిద్ధతను సమకూర్చుకొనగలమని చెబుతున్నాను. దీక్షబూని రైఫిల్ ట్రెయినింగ్‌ను అందరికి యిచ్చే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎ సంజీవరెడ్డి (ఆత్మకూరు) అధ్యక్షా స్వాతంత్ర్య సంపాదనానంతరము నుండి పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశాన్ని సుసంపన్నం చేసుకుందామని అంతకు ముందు మనం కన్న కలలన్నీ నిజంచేసుకొనడానికి గాను భారత దేశం ప్రతిక్షణం శ్రమించి ముందుకు వెడుతున్నది కాని, దురహంకారముతో కమ్యూనిస్టు చైనా యీ విధంగా దురాక్రమణ చేస్తుందని అనుకోలేదు అయితే మన తటస్థ విధానమువల్లనే యిది జరిగినదని మనం యీనాటికైనా ఒప్పుకొనడం మంచిది అలాగాక ప్రపంచంలో మన తటస్థ విధానము యింకా నిలచివున్నదని, ప్రపంచ కమ్యూనిష్టు దేశాలు చైనాను సమర్థించడం లేదనిగాని అనుకొనడం పొరబాటని మనవి చేస్తున్నాను. భారత దేశమే దురాక్రమణ జరిపిందని ఇటాలియన్ కమ్యూనిష్టు పార్టీ ఒకసారి చెప్పింది ఇతర కమ్యూనిస్ట్ దేశాలలాగే అమెరికా, ఇంగ్లండు కూడా మనపై చైనా దురాక్రమణ జరిపినప్పుడు తటస్థంగా ఊరుకుని వుంటే మన పరిస్థితి ఏమయి వుండేది? అందుచేత యికనైనాయీ తటస్థ విధానము వదిలి, అటు అమెరికా, ఇంగ్లండ్ కూటమిలో చేరడమో, లేక యిదేవిధంగా చైనా దురాక్రమణను జరపనిస్తూ ఉండడమో జరుగాలి యీ సమయములో మరింత లోతుకు వెళ్ళి ఆలోచించ వలసి వుంది. సైనిక కూటమితో చేరిన యితర రాజ్యాలంటే చైనాకు భయమే ఏ సైనిక కూటమిలో చేరని, తటస్థ విధానములో వున్న, భారత దేశం పై కేవలు హింసాత్మకమైన విధానాలతో వస్తున్నారు. అంతే గాక, నేపాల్ అమెరికన్, బ్రిటీష్ సామ్రాజ్య వాదుల చేతులలోకి వెళ్ళిపో

తున్నారని కూడా యీ కమ్యూనిస్ట్ రాజ్యాలు అంటున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా, అమెరికా బ్రిటన్, ఫ్రాన్సులతో కలిసి నప్పుడు అది ప్రజా యుద్ధము ఇప్పుడు సామ్రాజ్య వాదుల చేతిలో కీలుబొమ్మగా మారడము అవుతుందా? దీనిని ఏమి అనాలో నాకేమి అర్థంకావడం లేదు అమెరికా నుండి, బ్రిటన్ నుండి ఆయుధాలు సరఫరా లేకుండా చైనా వారి తుపాకులకు భారతీయులు ఆహుతికావాలని వారి ఉద్దేశమేమో మన ప్రక్క యీ కమ్యూనిస్టు దేశాలు వున్నంత కాలము మనకీ ప్రమాదము తప్పదు కనుక ఇప్పటికైనా తటస్థ విధానాన్ని వదలి, బ్రిటన్ యిచ్చే సహాయాన్ని పుచ్చుకుని స్వసైనిక సంస్థలకు తయారు కావాలని నేను మనవిజేస్తున్నాను

శ్రీ పి సత్యనారాయణ అధ్యక్షా, చైనా దురాక్రమణను ఖండిస్తూ ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఈ తీర్మానం మీద ముఖ్యమంత్రిగారు చాలా హృద్యంగా వివరించారు సభ్యులంతా తిరిగి తమతమ నియోజక వర్గాలకు వెళ్ళినప్పుడు ఎటువంటి ఉన్నత భావంతో వుండాలో వారు మాటిగా వివరించారు అలాంటి సూక్తైన వివరణ యిచ్చినందుకు యీ సందర్భంలో వారిని అభినందిస్తున్నాను. మన భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధానం ఏ విధంగా జయం పొందింది వారు ఉదాహరణలతో వివరించారు. వారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను కాని అధికార పక్షంలో వుంటే కొంతమంది మిత్రులు యిప్పటికైనా యీ తటస్థ విధానం ఉపసంహరించు కోవాలి. అనుభవంలో ఏవంత తెలివైనది అని అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు ఇది చాలా విచారకరమైన విషయం. తటస్థ విధానం జయంపొందుతున్నది ఒక్క భారత దేశంలోనే కాదు తటస్థవిధానమును అవలంబిస్తున్న దేశాలు యింకా అనేకం ఉన్నాయనే విషయం మనం గుర్తించుకోవాలి భారత దేశానికి యిప్పుడొచ్చిన ప్రమాదాన్ని చూచి ఈ తటస్థవిధానమును వదులుకోవాలి అనడం సరియైనది కాదు చైనావల్ల వచ్చిన ప్రమాదాన్నెదుర్కొనడానికి భారత దేశానికి యీనాడున్న పొజిషను వుండడానికి కారణం తటస్థ విధానమేనని నేను గట్టిగా నమ్ముతున్నాను ఈ యుద్ధం వల్లనే దీనినెదుర్కోడానికి దేశంలో ప్రజలంతా ఏకమైనారు. ఒక మాట మీదకు వచ్చారు అన్ని విధాల రక్షణ చర్యల్లో పాలుపంచుకుంటున్నారు పరిశ్రమలలో వున్న కార్మికులు నిన్ననే మా పార్టీ నాయకుడు చెప్పినటుగా, ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంఘాలలో వున్నవారే 8 లక్షల రూపాయలవరకు రక్షణ నిధికి సమర్పించారనే విషయం యీ సదర్భంములో మరొక సారి తమందరి దృష్టికి తెస్తున్నాను. 8 లక్షల రూపాయలు సమర్పించిన సంఘాలలో

సాధారణంగా కమ్యూనిస్టులే నాయకత్వం వహిస్తున్నారు ప్రధాన మంత్రి నెహ్రూ దగ్గరనుంచి పిలుపు వచ్చిన మరుక్షణం నుండి కార్మికులను రంగంలోని తెచ్చి, వారిని ఉత్తేజపరచి రక్షణ నిధికి 8 లక్షలు సమర్పించడమే కాకుండా ఉత్పత్తిని పెంచడానికి తగు సలహాలివ్వడం జరిగింది స్థానిక పరిశ్రమల యజమానులతో సంప్రదింపులు జరిపి ఉత్పత్తిని పెంచడానికి ఆచరణయోగ్యమగు సలహాలు యివ్వడం గట్టి చర్యలు తీసుకోవడం జరిగింది కార్మికులు తమ సెలవు దినాలను కూడ వదులుకొని దేశ రక్షణకు ముందుకు వచ్చిన విషయం ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను ముఖ్య మంత్రిగారు రాష్ట్రప్రజలందరికీ చేసిన విజ్ఞప్తిలో ప్రత్యేకించి బొగ్గుగని కార్మికులు చూపిన ఆదర్శమును గురించి చెప్పారు, ఒక్క బొగ్గుగనిపనివారే కాదు, ప్రాగా టూల్‌పని వారు నాగార్జునసాగర్ పనివారు , ఆర్ టి సి పనివారు అనేక మంది కార్మికులు మొత్తం దేశంలోని ప్రజలందరితో కలసి రంగంలోకి వచ్చారు వీరిని ఉత్సాహపరచి ఉత్పత్తిని పెంచ వలసిన అవసరం ఎంతో వుంది, మనం యుద్ధరంగంలో కొంత నష్టాలు పొందాము యుద్ధంలో గెల్చేది ఒక్క యుద్ధరంగములోనే కాదు అని ప్రధాన మంత్రి చెప్పారు ఉత్పత్తిని పెంచడం ద్వారా రక్షణ చర్యలు బలపర్చాలని చెప్పారు అలాంటి పరిస్థితులలో పరిశ్రమలు ప్రధానపాత్ర వహించ వలసి యున్నది కార్మిక వర్గాన్ని ఉత్తేజపరిచి ఇంకా అదనంగా ఉత్పత్తి పెంచడానికి లోతుగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ప్రజలంతా యీనాడు దేశభక్తితో దేశాన్ని రక్షించుకోవాలనే పట్టుదలతో వున్నారు మనం చేసే ప్రయత్నాలను ఎవరో కొద్దిమంది తప్పుడుధోరణిలో తమ స్వార్థానికి వినియోగించుకోకుండా చూడాలని మనవిచేస్తున్నాను, దేశరక్షణ నిధి వసూళ్లలో అధికారపూర్వకమైన వ్యక్తులే వసూలుచేయాలి తప్ప ఇతరులు వసూలు చేయకూడదని ప్రభుత్వం ఒక మంచి చర్య అప్పుడే తీసుకుంది, దేశ సౌభాగ్యాన్ని పెంచడానికి ముందుకు వస్తున్న కార్మికులు వారికి ఇష్టంలేకుండా పనిభారాన్ని పెంచే చర్యలు తీసుకోకుండా వుండడానికి తగు రక్షణ కల్పించాలనికూడ ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri B Hanumantha Rao (Mudinepalli) —

Mr Speaker, Sir I take this opportunity to say a few words in Support of the resolution moved by our hon Chief Minister condemning the aggression of China on our territory

Sir, we are passing through a very perilous time The integrity of the country is in grave danger We are

confronted in the North by a most ruthless, unprincipled, crafty enemy For ten years we tried to cultivate friendship with this neighbour, but when we offered our hand of friendship, they preferred to stab us in the back What has just happened now in the North is not a mere border clash It was a pre-meditated well-planned invasion of India The Country has risen like one man to oppose this invasion If today, the Chinese say that they are withdrawing from the NEFA area, it is not because they are loving us it is because they have stretched their neck far too much and their positions are militarily, untenable I have no doubt that at an appropriate time in future—it will not be far off—China will launch a full scale invasion of India We should be prepared for this contingency and prepare ourselves to meet this aggression I do believe, Sir, that one of the immediate objectives of China in launching this aggression is to throw mud at our Prime Minister They are jealous of him, they are jealous of his reputation in the international circles, they are jealous of the progress we are making under our Five Year Plans, under his able guidance They would like to put a halt to the momentum of our development by introducing this element of War into our economy In this emergency, Sir, it is most heartening to see the response of the country This ancient country is really electrified in this present emergency Never were we united so well as we are The magnificient response of the people is really spectacular It is for the Governments—in the Centre as well as States-to harness this upsurge of people's energy not only to defend our country but to build up our economy As you know, Sir, modern wars are total in character There is no question of war-front or home-front Every kisan and mazdur is as much in the battle field as a professional soldier We have, therefore, to build up our economy with redoubled vigour Otherwise, our fate is sealed No amount of help from foreign countries can be of any avail We have to depend solely and mostly on our own inherent strenght. This ware, Sir, is not of our making It is im-

posed on us—the most peace loving people of this earth We have now to show to the world that we are not only peace loving, but we are capable of fighting, that we are capable of stamina and valour I have no doubt that our Jawans–man to man–are infinitely superior to the Chinese in fighting qualities These opium–eaters were never known to be great fighters in history. I am sure when our army is well equiped–which is under way—it will teach Peking the bitterest lesson of its life

I am sorry, Sir, we hear in some quarters some misinformed friends talk flippantly—rather loosely—that these so-called Chinese peace proposals are reasonable and so on This is a most dangerous and damaging talk It is subversive in character really Let us examine, for a moment, what these Chinese proposals are In the first place, they announced these proposals without informing our Government. This is against all standards of international decency and behaviour It is an insult to us because we are having diplomatic relations with China even now The Chinese Premier summoned a press conference in Peking and announced these proposals keeping us in darkness This is infradig to our personality Secondly, the so-called line of actual control as on November 7 1959 is a trap and a ruse If we accept this line, it means that we surrender--rather legalise vast areas which are illegally occupied And the tone of the Chinese note also is arrogant It is a tone of a dictator It is the tone of a victor dictating to the vanquished, and certainly we are not a defeated nation Not only they dictate the line and they say that if we cross the line, they will strike back in self-defence with means that they will launch a full scale invasion of India once again.

శ్రీ జె మల్లారెడ్డి · — అధ్యక్షా, మన సభా నాయకులైన ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈతీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా నిస్సందేహంగా బలపరుస్తున్నాను. ఈతీర్మానాన్ని ప్రవేశపెట్టక ముందే ముఖ్యమంత్రిగారు అక్టోబరు 29

నాడు బ్రాడు కాస్టుద్వారా మనకు సందేశము ఇచ్చారు ఈ ఎమర్జెన్సీ పరిస్థితులలో మనం ఏమి చేయాలి, మన కర్తవ్యం ఏమిటి, అనే విషయాలపై నవంబరు 11 నాడు విజయవాడ నుంచి మరొక బ్రాడు కాస్టు చేశారు మన దేశం ఎదుర్కొంటున్న పరిస్థితిలలో మన కర్తవ్యం ఏమిటనే విషయమై రాష్ట్ర ప్రజలకు సలహా చేశారు వారు తమ సందేశంలో జాతికి సంభవించిన ఉపద్రవాన్ని గురించి చెప్పి ఈ సమయం లో రాష్ట్ర సంపదను భారత దేశానికి అవసరమైనప్పుడు వినియోగం చేయాలని ప్రబోధం చేశారు. ఈనాటి తీర్మానంలో ఆనాటి వారు సందేశం ప్రతిబింబిస్తోంది ఆనాటి వారి మాటలను చెబుతాను "We have decided that all our resources of men, material and money should be placed at the disposal of the Central Government for total war effort" అన్నారు ఆ విషయాన్నే ఇప్పుడు ఈతీర్మానంలోని మొదటి పేరాలో రూపొందించారు దానిని మనం తుచ తప్పకుండా సమర్థించాలి. కేవలం ఈ తీర్మానం పాస్ చేసినంత మాత్రం చేత మనం ఊరుకోవడం కాదు. ముఖ్యమంత్రిగారి సందేశాన్ని గ్రామ గ్రామాన అన్ని నియోజక వర్గాలలో ప్రతి పౌరుని వద్దకు తీసుకు పోవాలి చైనా దురాక్రమణ గురించి బాహాటంగా ఇక్కడ చర్చించినాము. నేను ప్రత్యేకంగా మరల చెప్ప వలసిన అవసరం లేదు నేను గౌరవ నీయులైన పి వి నరసింహారావు గారితోను National Defence Council లోని ఇతర స్నేహితులతో కలసి జిల్లాలో తిరిగినప్పుడు తెలియవచ్చింది. భారత ప్రభుత్వం తయారుగా లేకుంటే, చైనావారికి మనం లొంగి పోవాలా అనే రకం ప్రజలలో ఉంది

(Mr Speaker in the Chair)

మన భారత దేశం అటువంటి పొరపాటు చేయకూడదని చెప్పాము ఇది మన బలహీనత మాత్రంకాదు 15 సంవత్సరాలు మనం అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువగా ఖర్చు చేస్తూ మిలటరీ విషయంలో ఎక్కువగా పెంపొందించ లేకపోయాము. మాట్లాడిన మిత్రులు చాలా మంది కమ్యూనిస్ట్ పార్టీని గురించి చెప్పారు యు డి ఎఫ్ పక్షం నుంచి కూడా కొన్ని మాటలు చెప్పాలని అను కొంటున్నాను నిన్న ఇద్దరు ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు గంభీర మైన ఉపన్యాసం చేశారు. వారి ప్రతి చర్యను గురించి ప్రభుత్వమే కాకుండా జాతి అంతా కూడా ఇప్పుడే కాకుండా ఏ జాతీయ కార్యక్రమం వచ్చినా కూడా, అనుమానిస్తూనే ఉంటున్నది జాతీ యోద్యమంలో కూడా వారు పొరపాట్లు చేశారు చైనా దురాక్రమణ సందర్భంలో కూడా పొరపాట్లు చేసుకుంటూనే వస్తున్నారు దానికి వారు సంజాయిషీ ఇచ్చు

కోవాలి, వారు తమ నిజాయితీ ప్రజలకు నచ్చేటట్లు చేసి డిఫెన్సు ఫండు కలెక్షన్సు లోను తదితర ప్రచార కార్యక్రమాలలోను పాల్గొని ఎటువంటి శంకలు లేకుండా తొల గిస్తారని అను కొంటున్నాను ఇటువంటి జాతీయ కార్యక్రమాలలో వారిని Untouchables గా ఉంచడం మాకు ఇష్టంగా లేదు వ్యవసాయ ఉత్పత్తును పెంచాలని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు ఫ్యాక్టరీలలోను, fields లోను కూడా ఉత్పత్తిని పెంచాలి, అయితే ఒక్క విషయంలో శ్రద్ధ తీసుకోవాలి రైతులు ఉత్పత్తి చేసే వస్తువుల విలువయి తగ్గి పోతున్నాయి ధరలు పెరుగరాదని మన ఉద్దేశం కాని చాలా తగ్గిపోవాలని రైతులు బాధపడాలని కాదు ధరలు పడిపోతే ఉత్పత్తి పెరుగదు ధరలు నిలబెట్టాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ పి సిద్దయ్య నాయుడు (సూళూర్ పేట) — అధ్యక్షమహాశయా మన సభానాయకులు, ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని అక్షరాలా హృదయపూర్వకంగా బలపరుస్తూ నాకుతోచిన కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను చైనా దుర్మార్గుల, రాక్షసుల aggression గురించి మన దేశంలో భారతీయులలో కూడా రెండు అభిప్రాయాలున్నాయంటే అది సహించరాని విషయం విన్న మాట్లాడిన వారు ఇండియా కవున్సిలు చేసిన రిజల్యూషనులో పద జాలం కుదరక ఏదో విధముగా రూపొందించారని పత్రికల ద్వారా తెలిసినది మాతృదేశ స్వాతంత్ర్యానికి భంగం కలిగే పరిస్థితులలో దానిగురించి రెండు అభిప్రాయా ములుండడం సహించరాని విషయం అందువల్లనే ప్రభుత్వం వారికి అనుమానం ఏర్పడ డానికి అవకాశం ఉంది ఉండడం అవసరం కూడా ఉండడం న్యాయం కూడా కనుక ఈ నాటికైనా చైనా వారి aggression ఒక యదార్థమని చెప్పడానికి దొంగను దొంగగా చిత్రించడానికి aggression ను aggression గా చెప్పడానికి ఏమీ అనుమానపడ వలసిన అవసరం లేదు ఏదో tactics కోసం వ్రాసినట్లు ఒక పెద్ద కమ్యూనిష్టు నాయకుడు చెప్పారని పేపరులో వచ్చింది, దాన్ని గురించి ప్రతిపాదనలు వచ్చి సవరణలు జరిగినట్లు తెలుస్తోంది ఇది tactics కి సమయం కాదు వ్యవసాయ పన్నుల బిల్లు కాదు జిల్లా పరిషత్తుల పంచాయతీ సమితుల బిల్లు కాదు, భిన్నాభి ప్రాయాలు ఉండడానికి argument కి అవకాశం లేదు ఒకటే మార్గం జాతి ఐక్యత కోరి ప్రతి భారతీయుడూ ఏకకంఠంతో శ్రీ నెహ్రూ గారిని బలపరుస్తూ ప్రభుత్వాన్ని బలపరచ వలసిన సమయం యిది, ఇంక కొంత మంది మిత్రులు, కొన్ని సంఘాలు నెహ్రూ గారిని బలహీన పరచుటకై హీన పరచుటకై మన సైన్యాలకు కాలికి చెప్పులు లేకుండా, చొక్కాలు లేకుండా ఫ్రంటుకి పంపించారని, అన్యాయం చేశారని, మనం అసమర్థుల మని విమర్శలు చేశారు మన నాయకులు శ్రీనెహ్రూ

గారు అనుసరించిన Neutrality పద్ధతి మన జాతిని రక్షించిందని తప్పక ఒప్పుకోవాలి Non-alignment విధానాన్ని యీ దినం కూడా మనం వదుల కూడదని మనవి చేస్తున్నాను 15 సంవత్సరాలుగా మనం ఆ పాలిసీతో విదేశాంగ నీతితో బాగు పడ్డాం స్వరాజ్యం వచ్చిన తరువాత తుపాకులు పట్టుకుని సైన్యము పెట్టి ఉంచకుండా Home-Front ను బాగ చేసుకుంటూ ఆహారోత్పత్తిని పెంచుకున్నాం వస్త్రోత్పత్తిని పెంచుకున్నాం అన్ని రంగాలలో స్వయం సమృద్ధిని గాంచబోతున్నాం దురదృష్ట వశాత్తు రాక్షసులు మన అభివృద్ధిని కుంటు పరచడానికి అన్యాయం చేశారు లేని యెడల ఇంతా రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి ఉండే portion ఎంతో బాగా ఉండేది 1952 సంవత్సరంలో కమ్యూనిస్టు పోటీ చేసి ప్రచారం వ్యాపకం చేస్తున్నాను పుచ్చిపోయిన జొన్నలు బియ్యం చూపిస్తూ అతడానికి ఆరు గజాలు గుడ్డ మగ వానికి మూడు గజాలు గుడ్డ, పుచ్చిన జొన్నలు యిచ్చే మన నాయకులు చేసినది. కాబట్టి మనం బాగుపడాలంటే, ప్రజల దారిద్ర్యం పోవాలంటే కమ్యూనిస్టు పార్టీకి vote యివ్వాలని చెప్పారు. ఈ నాడు ప్రజలు తికమక పడ్డారు రీవస్థితిలో ఐకమత్యం రాదు ఎవరైతే ecoromic గా దరిద్రంలో ఉన్నారో వారు తుపాకులు పట్టుకోవాలని కోరరు యుగ పురుషుడు శాంతి దూత మన నాయకుడు అనుసరించిన విధానం దేశ సౌభాగ్యానికి తోడ్పడుతుంది గాంధీమహాత్ముడు చెప్పినట్లు కేవలం తీర్మానాలను చేసినందు వల్ల ప్రయోజనం లేదు మన ఆశయాలను ప్రతి పల్లెకు ప్రతి ఇంటికి ప్రచారం చేయవలసి ఉంటుంది అప్పుడే పెద్ద గలం అందుచేత చైనా దురాక్రమణ గురించి దురుద్దేశ్యములను గురించి మన బాధ్యతలను గురించి ఇంటింటా తప్పక ప్రచారం చేయాలి దుర్మార్గులైన చైనా వారు ముందుకు వచ్చినందు వల్ల అధైర్య పడ కూడదు అంతిమ విజయం మనదేననే విశ్వాసంతో ధైర్య సాహసాలతో ప్రజలు ఏకమై పోరాడాలనిమనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ వి రామచంద్రరావు (మేడ్చల్)—అధ్యక్షా మూడు సంవత్సరాల క్రితం—ఆదే డిశంబరు నెల, నేడు అయిదవ తారీఖు. అది తొమ్మిదవ తారీఖు ఆనాడు ఇదే విషయం గురించి ఒక adjournment motion తెచ్చాను. ఇదే అసెంబ్లీలో దాని గూర్చి చర్చ జరుగ లేదు అప్పుడు మన రాష్ట్రంలో శ్రీ సంజీవరెడ్డి గారే ముఖ్యమంత్రిగా ఉన్నారు ఇప్పుడు కూడా శ్రీ సంజీవరెడ్డి గారే ముఖ్యమంత్రిగా ఉన్నారు ఆ adjournment motion ఏ విషయమైతే ప్రతిపాదించ బడినదో ఇంచు మించుగా అదే మన ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానంలో ఉంది సరే నేటికయినా మన ప్రభుత్వం మనకు ఎంతటి విపత్తు సంభవించిందో గుర్తించిందంటే "Better late than never" అనే సామెత ప్రకారం సంతోషించాలి చైనా గూర్చి చెప్పాలంటే అదే దేశంలో ఒక పెద్ద నది ఉంది ఆ నదిని హొయంగ్ హో

అని చీనీ భాషలో అంటారు దానిని yellow river అంటారు దానికి ఒక మారు పేరు ఉంది China sorrow అంటారు. అక్కడ ప్రజలు Yellow river అనేది చైనా దేశానికి China sorrow గా ఎలా పరిణమించిందో, అట్లానే Asia అంతటికే కాదు కాదు ప్రపంచం అంతటికీ చైనా ఒక హుయాంగ్‌హూగా పరిణమించింది అంటే ఏమీ సందేహం లేదు హుయాంగ్‌హోలో మూడువేల సంవత్సరాలలో 1500 సార్లు దానిలో floods వచ్చాయి, ఆ floodsవల్ల లక్షలాది ప్రజలు నాశనం అయినారు, ఎంత నష్టం వారికి కలిగిందో చెప్పవలసిన అవసరం లేదు చైనా దేశ చరిత్ర చదివితే సుస్పష్టం చైనా దేశంలోని జిల్లాలలో అది ప్రవహిస్తూ వినాశకారిగా ఎట్లా ఉందో యిక్కడ చైనా దేశం మావ్‌సేటుంగ్ అధ్వర్యాన South East Asia మొదలు మెల్లగా యూరేషియా ఆ తరువాత ప్రపంచం అంతటా వ్యాపించడానికి ప్రయత్నం చేస్తున్నదంటే అందులో ఏమీ సందేహం లేదు చైనా మూల సిద్ధాంతము కమ్యూనిజము కాదు Expansionism, ఆ expansionism ఏ రూపములో వ్యాపిస్తోంది అంటే మావ్-సే-టుంగ్‌గారు ఒకసారి ఇట్లా చెప్పారు It has got an historic mission అంటే revolutionary liberation of Asia, awakening of Asia అంటే ఈ revolutionary liberation అనేది ఎట్లా వస్తుంది అంటే It is done not gently, not kindly, not politely, not plainly అట టిబెట్ తీసుకొందాము త్రికమ్సుగారు international jurists కు ఒక report జెనీవాలో submit చేస్తు వ్రాశారు, ఈ liberation పరిణామంగా 6500 మంది టిబెటన్లు చచ్చారు నిర్దయతో చంపారు ఇది చైనీయుల లిబరేషన్ ఒక వైపున monasteries విధ్వంసము చేయబడినవి దలైలామా టిబెట్ దేశానికి God king యువకుడు, 1935 లో పుట్టాడు ఆయన ముస్సోరీలో Press Conference లో మాట్లాడుతూ ఈ revolutionary liberation అంటే extermination, death అని అంత కంటే ఏమీలేదని చెప్పారు Howell Thomas అనే ఆయన దలైలామా గురించి వ్రాస్తూ ఒక సంఘటన గురించి వివరంగా వ్రాశారు చక్రాపాస్ అనేది నేపాలు దగ్గర వుంది 1959లో దలైలామా భారత దేశం వచ్చిన తరువాత టిబెటులో ఒక పెద్ద rebellion వచ్చినది దానిని అణచేందుకు చైనా సైన్యము హోరాహోరి పోరాడవలసి వచ్చినది ఎంతో నిర్దయగా హత్యలుజరపవలసి వచ్చినది దలైలామా వచ్చాడని 3వేల మతగురువులు కూడ అక్కడ నుంచి వచ్చేస్తూవుంటే ఈ విషయము తెలుసుకొని చైనీయులు పారాట్రూప్స్ వదలి చక్రాపాస్‌ను Seal off చేసి ఒక దినములో ఆ 3000 మంది టిబెటన్ లామాలను చంపారు, 1000 మంది మత గురువులను Concentration Camp లో పెట్టి ఒక రోడ్డును వేయమని బలవంతపెట్టారు, వీరంత నిరాహార దీక్షను పూనుకొన్నారు ఆ Concentration Camp Commandant వారికి అన్నము లేదని అన్నాడు, తత్పరిణామముగా

1000 మంది లామాలు చనిపోయారు వారందరిని ఒక్క సమాధిలోనే పూడ్చి పెట్టారు. Revolutionary liberation and awakening of Asia అమలులోకి తెచ్చుటకు ఒక పద్ధతి పెట్టారు ఈ పద్ధతిని Westerners Maos' strategy అని అన్నారు తెలంగాణా నాయకులు ఇక్కడ వున్నారు నాకు చిరపరిచితులు కాబట్టి చెప్తున్నాను Mao's strategy కి తెలంగాణా struggle కి ఏమీ భేదము లేదని నిరాఘాటముగా చెప్పగలను ఆ చైనాలోని మంచూరియాలో 1945లో Training Camps open చేశారు కొంత మంది కార్యకర్తలను తయారు చేశారు వారు గ్రామాలకు వెళ్లి కమ్యూనిజానికి వ్యతిరేక శక్తులను గుర్తించడము రెండవ కర్తవ్యము వారిని అవమాన పరచడము running dog and a lackey of the American and British Imperialists అని నెహ్రూగారిని గురించి అప్పుడు అన్నారు. తరువాత కొరియా సంగ్రామంలో చైనా దేశస్థులు లక్షలాదిగా చచ్చారు అప్పుడు Indians are very excellent people Pandit Nehru is a great man అని మావ్ సేటుంగ్ అన్నారు సమయము వచ్చినప్పుడు ఇలా వేషాలను మార్చి కార్యాలను సాధించడము చక్కగా తెలుసు ఆర్థికస్తోమతను ఆధారముగా చేసుకొని ఎక్కువ పలుకుబడిని ఎవరయితే సంపాదిస్తారో వారిని discredit చేయడము Maos strategy లోని మొదటి పాయింటు ఆట తరువాత చంపడము న్యాయము చెప్పే tribunals ఏర్పరడము కూడా Mao's strategy లోని పాయింట్ తరువాత భూస్వాముల దగ్గర నుంచి భూములు గుంజుకొనేదే గాక వారికి influence వున్నట్లయితే వారిని discredit చేసి ఆ భూములు ఒకరిద్దరికి కాదు ఎక్కువ మందికి పంచి పెట్టాలట ఎందుకంటే ఎక్కువ మందికి పంచిపెడితే అంత మంది ఆ భూమిని రక్షించుకొనే నిమిత్తమయినా కమ్యూనిస్ట్ పార్టీకి సహకరిస్తారనే ఉద్దేశ్యమట United front ను నిర్మించడము ఒక పాయింటు Liberation army ని నిర్మించడము మరొక పాయింటు కమ్యూనిస్టుల ద్వారా నడిపించ బడిన తెలంగాణా struggle లో కూడా ఇలాంటి Tribunals వుండేవి. Non-Communists ను discredit చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు ఎంతో మందిని చంపారు కనీసము 1000 మందిని అయినా చంపారు ఇవన్నీ నేను వేరే చెప్పనవసరము లేదు ప్రభుత్వము దగ్గరవున్న records ను బట్టి తెలుస్తుంది

Sri V Visweswara Rao Sir, I take objection when he is referring to Telangana affairs and the previous struggles We have to answer all those things This is not the forum for discussing that subject

Mr Speaker It is better Sri Ramachandra Rao does not refer to those things, some more bitternes will be created if he does so

శ్రీ వి రామచంద్రరావు ,— Mao's strategy ని వారు ఏవిధముగా South East Asia లో జరిపిస్తున్నారో ఆలాంటిది తెలంగాణాలో కూడా జరిగినదని చెప్పాను కాని అది వివరణాత్మకముగా చర్చనీయ మైన విషయముగా చేయాలనినాఉద్దేశము కాదు ఒక్క విషయము వైపు ప్రభుత్వ దృష్టిని ఆకర్షింప చేస్తున్నాను "Resolution ను Pass చేశాము, మేము చెప్పే మాట నిజము'' అని చేసే వాదనను గుర్తించాలని, దాని background ను గుర్తించాలని ముఖ్య మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను

ఆ తరువాత నిన్ననో, మొన్ననో కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఒక రిజల్యూషన్ పాస్ చేయబడింది దాని లాస్ట్ పేరాగ్రాఫ్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి నాయకత్వాన్ని చాలా ప్రశంశించారు అంతేకాకుండా మొదటిసారిగా కాంగ్రెసును కూడా ప్రశంశించారు 1936 వ సంవత్సరంలో జరిగిన ఒక సంఘటన నాకు గుర్తుకువస్తున్నది, 1936 వ సంవత్సరంలో మంచూరియాలో నేషనలిస్ట్ చైనాకు చాంగ్‌కై షేక్ నాయకుడు. ఇంచుమించు నేడు చైనా ఈ మహోన్నత స్థితికి వచ్చిందంటే దానికి ప్రధాన కారణం చాంగ్‌కై షేక్ అని అనవచ్చు, ఆలాంటి చాంగ్‌కై షేక్‌ను కిడ్‌నాప్ చేసుకొన్నాడు చాంగ్ అనే ఒక మారషల్ కిడ్‌నాప్ చేసుకొని అతన్ని చంపటానికి కూడా సిద్ధం అయ్యాడు ఆలాంటి సమయంలో నేడు చైనా దేశానికి ప్రధానమంత్రిగా వున్న చౌ ఎన్ లై మనం ఈయన్ను చంపకూడదు, ఈయన్ని వదలాలి, ప్రపంచ పరిస్థితులను గుర్తిస్తే అతను వుండాలి, అతను వుంటేనే మనకు లాభకరంగా వుంటుంది, మనం అతన్ని చంపకుండా అతన్ని యుటిలైజ్ చేసుకోవాలి అని వాదించి, చచ్చే పరిస్థితిలో వున్న చాంగ్‌కై షేక్‌ను రక్షించాడు నేడు వీరు నెహ్రూ ప్రభుత్వాన్ని ప్రశంశిస్తున్నారంటే ఒకటే ఉద్దేశం వుంది భారత దేశంలో ఒక్క నెహ్రూ తప్ప అంత డైనమిక్ పర్సనాలిటీ ఇంకెవరూ లేరు, భారతదేశం అంటే నెహ్రూ, నెహ్రూ అంటే భారతదేశం, ఇలా నేటి పరిస్థితి వుంది కనుక నెహ్రూకు వ్యతిరేకంగా చెప్పి వారు భారతదేశంలో నెగ్గలేరు ఆ సత్యాన్ని వారు గుర్తించారు కాబట్టి నెహ్రూ కావాలని అంటున్నారు నెహ్రూగారి మన స్తత్వాన్ని కూడా వారు గుర్తించారు దానిని వారు గుర్తించే సమయానికి వెస్టరన్ బ్లాకు, అమెరికన్ బ్లాకులు తోడ్పడిన వారు, చస్తుంటే ఆరమ్స్ ఇచ్చిన వారు, ఆలాంటి వారి బ్లాకుతో చేరకూడదు అంటూ, నెగోషియేషన్స్ కూడదని అంటూ ఎవరు వాదిస్తారో వారిని దేశద్రోహులని అనాలనే విధానం లేవదీశారు. అంతేగాక తప్పకుండా నాన్ ఎలైన్‌మెంట్ పాలసీకే స్వస్తి కావాలంటున్నారు. మా వద్ద వెపన్స్ లేక చస్తుంటే

నాన్ ఎలైన్‌మెంట్ అంటే అర్థం ఏమిటి? కేవలం వారి దృష్టిలో, వారి అర్థంలో వారి పాలసీని మనం ఎడాప్ట్ చేసి వుంటే మనకు డెఫెన్స్ లేకుండా వుండేది. తేజ్‌పూర్, అస్సాం కూడా పోయ్యేవి. బహుశా ఢిల్లీ వరకూ కూడా వచ్చేవారేమో అలాంటి పరిస్థితి ఏర్పడింది అమెరికన్ బ్లాకులలో చేరమని కాదు నా వాదన నాన్ ఎలైన్‌మెంట్ యొక్క అర్థం ప్రస్తుత పరిస్థితులలో నెహ్రూ గారు ఎలా ప్రతిపాదిస్తున్నారో అది ఇంపుగాను మంచిదని నేను ఒప్పుకొంటున్నాను అంతేగాక వారు ఇప్పుడు కాంగ్రెసును ప్రేమిస్తున్నట్లు కన్పిస్తోంది ఎందుకంటే ఆ యునైటెడ్ ఫ్రంట్ టాక్టిక్స్, ఇన్‌ఫిల్ట్రేషన్ టాక్టిక్స్ మనకు తెలుసు కాబట్టి సంజీవరెడ్డి గారు ఈ విషయాలన్నీ వారితో ఎలా ప్రవర్తించాలో నిర్ణయించుకోవాలి నిజంగా నేను సంజీవరెడ్డి గారి సాహసాన్ని ప్రశంసిస్తున్నాను. మన దేశం మీద చైనా జరిపిన ఎగ్రెషన్‌ను చూస్తూ మాపాలంటే టిబెట్ లోకి పోయి మనం పోరాడాలి అని వారు అన్నారు టిబెట్ కాదు, నేను ఇంకొంచెం ముందుకు అడుగేస్తున్నాను కమ్యూనిస్టులకు ఫిఫ్త్ కాలమ్‌గా సౌత్ ఈస్ట్ ఏషియాలో ఏ స్టేట్స్ వున్నాయో ఆ స్టేట్స్ యొక్క టోటల్ పాపులేషన్‌లో 8 పర్సెంటు ఓవర్ సీస్ చైనీస్ వున్నారు నాటి బర్మాకి కూడా అంతటి పొటెన్షియల్ ఫిఫ్త్ కాలమ్ లేదు ఈ చైనీస్‌కు అంతటి పొటెన్షియల్ ఫిఫ్త్ కాలమ్ వుంది మలయా దేశంలో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్న గొరిల్లాలు చైనీయులే బర్మాలో కమ్యూనిస్టులతో చైనీస్‌తో కాంటాక్ట్ ఏర్పాటు చేసిన వారు ఈ ఓవర్‌సీస్ చైనీసే. మన దేశంలో కూడా చైనా దేశస్తులు వున్నారు కాబట్టి ఈ విషయాన్ని గుర్తించి ముఖ్యమంత్రి గారు టిబెట్‌లోకి పోయి పోట్లాడినట్లయితే చైనా దురాక్రమణ అంతం అవుతుందని చెప్పారు. చాలా సాహసోపేతమైన మాట. నేను తప్పకుండా దానిని సమర్థిస్తున్నాను సమర్థిస్తూ ఇంకో మాట చెబుతున్నాను వాళ్లకు ఫిఫ్త్ కాలమ్‌గా 8 పర్సెంట్ ఆఫ్ ది సౌత్ ఈస్ట్ ఏషియన్ స్టేట్స్ ఓవర్‌సీస్ చైనీస్ వున్నట్లయితే చైనాలో కూడా మూడు కోట్ల నాన్ చైనీస్ వున్నారన్నమాట చైనా చేయుటం గుర్తించాలి మనం కూడా గుర్తించాలి మూడు కోట్ల మంది చైనీయులు బోర్డర్ ఏరియాస్‌లో వున్నారు చింగ్‌చాంగ్‌లో వున్నారు, ఇన్నర్ మంగోలియాలో వున్నారు. మంచూరియాలో వున్నారు ఆ మూడు కోట్ల నాన్ చైనీస్ అందరూ మావ్ యొక్క డిక్టేటర్‌షిప్‌ను ఒప్పుకున్నవారు కారు వారిలో కూడ ఒకవిధంగా అగ్ని ప్రజ్వరిల్లుతూ వుంది సింకియాంగ్‌లో 90 పర్సెంటు ముస్లిం పాపులేషన్ వుంది 1949 సంవత్సరంలో సింకియాంగ్‌ను వారు పూర్తిగా వశపర్చుకొన్నారు ఇన్నర్ మంగోలియా, ఔటర్ మంగోలియా రష్యా సరిహద్దులలో వున్నాయి మనది నాన్ కమ్యూనిస్టు దేశం. 2, 500 మైళ్ల సరిహద్దు ఒక నాన్ కమ్యూనిస్ట్ దేశం ఇంకో కమ్యూనిస్ట్ దేశంతో బోర్డర్ లైన్ ఇంత పొడుగ్గా ఇంకే దేశానికి లేదు మన దేశం కంటె పొడుగ్గా సోవియట్ రష్యాకు చైనాకు వుంది స్టాలిన్ వుండగా మావ్ సేటుంగ్ గారు మీకు

షాంకాంగ్ ఎందుకు? షాంకాంగ్‌లో వుండే ప్రజలు మా దేశంలో వున్నారని చెప్పారు షాంకాంగ్ అంటే చైనాలో ఒక తుర్కిస్తాన్ వుంది. రష్యాలో ఒక తుర్కిస్థాన్ వుంది రెంటూ కలసి సోవియట్ రష్యాలో ఎటానమస్ రిపబ్లిక్‌గా ఎందుకు వుండకూడదని స్టాలిన్ అంటే మావ్ సేటుంగ్ ఒప్పుకోలేదు ఔటర్ మంగోలియా రష్యాలో ఎటానమస్ రిపబ్లిక్‌గా వుంది దాని అనువంశీయులే ఇన్నర్ మంగోలియాలో వున్నారు మంచూరియా ఇంచుమించు సైబీరియా ప్రాంతంలో వుంది వారు కూడా బోర్డర్‌లో వున్నందువల్ల కొంత సంఘర్షణ జరుగుతున్నట్లు మనకు కనబడుతున్నది నేషనలిస్ట్ చైనా వున్నప్పుడు కూడా చాంగ్‌కై షేక్ సౌత్ ఈస్ట్ ఏషియన్ కంట్రీస్ పైన ఒక కన్ను వుంచాడు రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత నాజి శక్తులు తుదిముట్టిన తరువాత బర్మా నుండి కూడా రాష్ట్రీయ చైనా సైనికులను బలవంతంగా తీసివేయవలసి వచ్చింది చైనీయులు ఇంపీరియలిస్ట్సు అని, రాజ్య విస్తరణ వారి యొక్క మహదాశయమనే సత్యాన్ని మనం గుర్తించాలి మన నాయకులు ఒక భ్రమలో వున్నారు అది పిచ్చి భ్రమ అని నేను అంటాను రష్యా దేశం మనకు మిగ్స్ సప్లయి చేస్తుందనుకొంటున్నాము కాని న్యాయరీత్యా, చట్టరీత్యా రష్యామనకు సప్లయిచేయదని నేను అనుకొంటున్నాను ఎందుకని మీరు అడగవచ్చు 1950 వ సంవత్సరంలో మావ్ సెంటుంగ్ రష్యా వెళ్లారు అక్కడ ట్రీటి జరుపుకొన్నారు ఆ ట్రీటి ఏమిటంటే ట్రీటి ఆఫ్ ఫ్రెండ్‌షిప్, ఎలియన్స్ అండ్ మ్యూచువల్ అసిస్టెన్స్ (Treaty of alliance and mutual assistance)

1950 ఫిబ్రవరినెలలో ఆ ట్రీటి పైన చైనా వైపు చౌ ఎన్ లై రష్యా వైపు విషన్స్కి గారు సంతకాలు చేశారు దానిలో ఆర్టికల్ 3 లో ఈ విధంగా వుంది

Article 3 "Each contracting party undertakes not to conclude any alliance directed against the other contracting party and not to take part in any collusion or in any action or measures directed against the other contracting party"

ఇంత స్పష్టంగా ఒక ట్రీటీలో వున్నపుడు వారు మనకు మిగ్స్ సప్లయి చేస్తారనే మాట భ్రమ మనం ఆ భ్రమలో పడవలసిన అవసరం లేదు మనం సన్నద్ధులమై వుండాలి, జాగరూకతతో వుండాలి ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా ఆమోదిస్తూ "మీరు ముందుకు నడవండి, మేము తరువాత వస్తాము, మీరు చైనా దురాక్రమణను దూరం చేయటానికి ఏ ప్రయత్నం చేసినా మేము వాటిని సమర్థించటానికి, సహాయం చేయుటానికి సంసిద్ధంగా వుంటాము. చివరకు ఒక మనవి చేసి సెలవు తీసుకొంటాను, లచ్చన్న గారు మీ సమక్షాన లాండ్

ఎసెన్‌మెంట్ బిల్లు గూర్చి కొన్ని మాటలు చెప్పారు నేను వాటిని పునరావృత్తం చేయదలచుకోక వారు చేసిన అప్పీలుతో ఏకీభవిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు నా అభివందనలు అందచేస్తూ సెలవు తీసి కొంటున్నాను

శ్రీ జి. సి కొండయ్య (నెల్లూరు) — అధ్యక్షా, చైనా దురాక్రమణ గురించి నేను ఒక తీర్మానాన్ని ఇచ్చి ఉన్నాను ఇప్పుడు ముఖ్యమంత్రిగారి తీర్మానం దృష్ట్యా దానిని నేను రద్దు చేసుకొంటూ ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని నేను బలపరుస్తూ నాకు తోచిన విషయాలను కొన్ని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను చైనా దురాక్రమణ అనేది రాజకీయ ప్రాతిపదిక సూత్రాల మీదనే భారత దేశాన్ని చర్చకు పురికొల్పడం అనేది ముఖ్యమైన విషయం బహుశ ఒక విధంగా చూస్తే, మనము మన సైనిక సంపదను, యుద్ధతంత్రానికి సంబంధించిన అన్ని శక్తి సామర్థ్యాలనేకాకుండా, మన రాజకీయ విశ్వాసాలను రాజకీయ సిద్ధాంతాలను, వీటన్నింటిని కూడా మనము ఈ వేళ సమీకరించుకొని ఒక స్పష్టమైన మార్గములో దేశాన్ని మనము నడిపించు కోవడం కొరకు, ఈ దురాక్రమణ తోడ్పడిందేమోననే అభిప్రాయము కూడా నాకున్నది చైనా దీనిని ఏదో ఒక సరిహద్దు తగాదాగా చిత్రించడం కొరకు ప్రయత్నం చేయడం జరిగింది కాని ఇది కేవలం సరిహద్దు తగదా కాదు అనేది ఈ వేళ ఏకగ్రీవంగా కమ్యూనిస్టు పార్టీతో సహా అంగీకరించడం అనేది చాలా ముఖ్యమైన అంశము ఎందుచేతనంటే టిబెట్‌ను ఆక్రమించేంతవరకు ఏమీ వివాదము లేనట్లు, టిబెట్ ఆక్రమణ తరువాత 1954లో ఏదో ఒక Map చూపించి దానిని సరిహద్దు అనడము, తరువాత 1956 లో ఇంకా కాస్త పొడిగించి, ఇది మా సరిహద్దు అనడము, 1958లో ఇంకొక Map చూపించడం, 1960లో మరొక Map వేసి భారతదేశము యొక్క భూభాగాన్ని దాదాపు 80 వేల చదరపు మైళ్ళ తనదని ఆ Map లో చూపించడం జరిగింది, కాని సరిహద్దు ఇక్కడికి ఉన్నదని తెలిసినట్లయితే, అది సరిహద్దు తగాదాగానే పరిష్కారం చేసుకోడానికి వీలుండేది కాని అదేమీ కాదని స్పష్టమైన తరువాత, ఈ వేళ చైనా దురాక్రమణకు, వెనక ఒక ఉద్దేశం ఉన్నదని వ్యక్తం అవుతున్నది నాకు అర్థం అయినంతవరకు నేను దానిని చెప్పదలచు కొన్నాను బహుశ, నా అభిప్రాయముతో కొంత మంది ఏకీభవించక పోవచ్చును అయిన, దానిని దాచిపెట్టు కోవడం వల్ల ప్రయోజనం లేదని నేను చెప్పుతున్నాను, ఇప్పుడు జరుగుతున్నది ప్రజాస్వామిక్యానికి కమ్యూనిజంకు మధ్య జరుగుతున్న యుద్ధమని నేను స్పష్టంగా నమ్ముతున్నాను ఇది దాచిపెట్టుకొంటే కూడా లాభము లేదు అని నేను అభిప్రాయపడుతున్నాను కాబట్టి ఈ విషయాన్ని కూడా చర్చించు కోవలసిన అవసరం ఉన్నది అనేక రాజకీయ Deplomatic Reasons వల్ల ఇది ప్రజాస్వామ్యానికిని కమ్యూనిజంకును మధ్య యుద్ధముగా తయారవుతున్నదని నా అభిప్రాయము ఇది అటువంటి యుద్ధముకాదు అని కొందరు అనుకోవచ్చును అప్పుడు ఈ చైనా cease fire proposal అనేది చాల మోసం, యుద్ధం చాల పొడిగింప బడుతున్నది చాలా కాలము

వరకు దీర్ఘ యుద్ధంగా ఉంటుందని పండిట్ నెహ్రూ చెప్పిన తరువాత అదే Statement లోనె ఇంకొక మాట అన్నారు ఇది భారత దేశ స్వాతంత్ర్యానికే కాకుండా, ఆసియా స్వాతంత్ర్యానికే కాకుండా, ప్రపంచ ప్రజాస్వామ్యానికే విరుద్ధంగా పరిణమించిందని అన్నారు ఆ విధంగా అన్నప్పుడు దీని underlined meaning ఏమిటి? చైనా ఎత్తుగడలనుచూచిన తరువాత వాళ్లు టిబెట్‌నాకును స్వాధీనం చేసుకొన్న తరువాత, మనకు contacting place ఏర్పడింది—సరిహద్దు గురించి మనతో దెబ్బలాడడానికి వాళ్లకు అవకాశం లభించింది 1950 లో భారతదేశము ఆయుధపోరాటాన్ని రద్దు చేసు కొన్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ issue చేసిన circular ను కమ్యూనిస్టు మిత్రులకు జ్ఞాపకం చేస్తున్నాను అది ఇక్కడ దాచి పెట్టుకొంటె లాభం లెదు అన్ని విషయాలు మనము చర్చించు కొంటెనే తీర్మానం యొక్క ఉపయోగం ఉంటుంది అప్పుడు వారు Withdraw చేసుకొంటూ వారు ఈ విధంగా చెప్పారు "ఏదేశములో నైనా సరే కమ్యూనిస్టు విప్లవం జయప్రదం కావాలంటె ఒక కమ్యూనిష్టు దెశము సరిహద్దులో ఉన్నప్పుడే అది జయప్రదం అవుతుంది ఆ సరిహద్దు లేక పోయినట్లయితే యుద్ధ కాలములో army action వల్ల సాధ్యం అవుతుంది, ఇవి రెండు లేని భారత దేశములో ఆయుధ పోరాటము విఫలం అవుతుందని అందుకనే ఆయుధ పోరాటాన్ని రద్దు చెసుకొని రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మారిపోయిన పరిస్థితులను అనుగుణంగా party policies ను రూపొందించ వలసిందని ఆ నాడు వారి circular యొక్క ఉద్దేశము ఈ వేళ కమ్యూనిష్టు చైనాతొ సరిహద్దు దొరికింది 2500 మైళ్లు సరిహద్దు దొరికిన తరువాత ఇప్పుడు కమ్యూనిస్టులు ఆ చైనా దురాక్రమణ అని అంటు న్నారు అంటె మరి ఆ circular యొక్క విలువ ఏమైనట్లు? ఎందుకంటే ఈ వెళ అనేక కారణాల వల్ల ఎంత మంది చెప్పినాసరె, కమ్యూనిష్టులపై కూడ ప్రజలకు కొన్ని అను మానాలు ఉండడానికికారణం ఏమిటి అని ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది ఇది ప్రధానంగా కమ్యూనిష్టుకు సంబంధించిన సమస్యగాని, కమ్యూనిస్టేతరులకు సంబంధించిన విషయము కాదు కమ్యూనిస్టులది అంతర్జాతీయ ఉద్యమమని వాళ్ళే చెప్పు కొంటున్నారు విశాలాంధ్ర editor ఒక సభలో మాట్లాడుతూ రెండు సార్లు మావ్ సేటుంగ్‌తోను, చైనా నాయకులతోను మేము సంబంధం పెట్టుకొన్నాము, సరిహద్దు విషయంలో పేచీ పెట్టవద్దని మేము చెప్పుకున్నాము, సరేనని వారుకూడా ఒప్పుకున్నారు తరువాత మమ్మల్నికూడా మోసము చేశారు అని వారు అన్నారు అంటే వీరు భారత దేశంతో సంబంధం లేకుండానే వాళ్ళ కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో మాట్లాడడానికి వీరికి ఆధారం ఉన్న దన్న మాట అంటే దీనికి అర్థ మేమిటి? ఇది భారత దేశమునకు సంబంధించిన పార్టీ కాదు, ఇది ఒక అంతర్జాతీయ సంఘానికి సంబంధించినటువంటి భ్రాంతి, ఇది కమ్యూనిస్టులు కూడా ఒప్పుకొంటున్నారు.

ఇది చాలా సంతోషించ వగిన విషయం. ప్రాథమికంగా వారి principles లో ఏమి ఉన్నది అనేది 1920 లో నే ఆ విషయం చెప్పారు. అనాడు మాస్కోనుంచి ప్రారంభించిన Communism కాంటినెంటల్ ప్రవేశిస్తుంది. అక్కడ నుంచి కలకత్తా వెళ్ళుతుంది ఆ తరువాత న్యూయార్కు నుంచి లండన్ చేరుకొంటుంది. అ globe circle పూర్తి అవుతుందని చెప్పినారు దాన్ని కమ్యూనిస్టులు నమ్ముతున్నారు ఏ రాజకీయ పార్టీ అయినా సరే, ప్రపంచములో ఏ రాజకీయ సిద్ధాంతం అయినా సరే. ప్రాంత్రాత్మకంగా ప్రపంచమంతా స్వాధీనం అవుతుంది ప్రపంచమంతా మన ఆధిపత్యము ప్రపంచమంతా పరిపాలించుందని చరిత్ర కాసించిన వారము మేము అని చెప్పేవాళ్ళ సిద్ధాంతము ఒకటి ఉన్నదని అడుగుతున్నాము. అటువంటి సిద్ధాంతాన్ని నమ్ముతూ వారు ఈనాడు ఈ విధమైన తీర్మానం చేయడానికి కారణం ఏమిటి అని మనము ఆలోచించినప్పుడు ముఖ్యంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం యొక్క పాలసీస్‌ను దేశములో కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన విధానాన్ని మనము చూచి నప్పుడు, ఈ వేళ కమ్యూనిస్ట్ యొక్క తీర్మానం యొక్క కీలకము కూడా అర్థమవుతుంది 1933 లో Recolonization theory వచ్చినప్పుడు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక direction వచ్చింది భారత దేశంలో నాయకత్వాన్ని నడుస్తున్న బూర్జువా ఉద్యమం జయప్రదమయినట్లయితే బూర్జువా గవర్నమెంటు ఇక్కడ వస్తుందని, కార్మిక నియంతృత్వాన్ని సాధించడానికి వీలు లేదని అందుకని ఆ జాతీయ విధానానికి వ్యతిరేకంగా పోట్లాడమని అనాడు విరోధం వచ్చినప్పుడు. నల్లజెండాలు పట్టుకొని అప్పుడు కాంగ్రెసు అధ్యక్షులైన రాజేంద్ర ప్రసాదుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఈ దేశంలో ఉద్యమాన్ని నడిపారు. 1934 లో హిట్లర్ అధికారానికి వచ్చిన తరువాత. రష్యాకు తీవ్రమైన ప్రమాదమైన ఫాసిస్టు దాడి ఉంటుందని అంచనా వేసిన తర్వాత అప్పుడు National United Popular Front అని అందరిని కూడా కలుపుకొని ఫాసిస్టు ప్రమాదానికి వ్యతిరేకంగా జాతీయ ఐక్య సంఘటన కావాలని నినాదము వచ్చిన తరువాత, ఇక్కడి జాతీయ కమ్యూనిస్టు పార్టీ ఆవేళ జాతి ఐక్య సంఘటన పేరుతో కాంగ్రెసుతో కూడా కలిసి జాతీయ ఉద్యమాన్ని నిర్మించాలనే నినాదానికి రావడం జరిగింది 1939 లో యుద్ధం ప్రారంభం అయినప్పుడు, రష్యా హిట్లర్‌తో సంధి చేసుకొని ఈ యుద్ధం సామ్రాజ్య యుద్ధమని అన్నప్పుడు వెంటనే భారత దేశ కమ్యూనిస్‌పార్టీ ఇది సామ్రాజ్య యుద్ధం, ఈ యుద్ధ వ్యతిరేకత ఉద్యమానికి సిద్ధము కాండి అని పిలుపు నిచ్చారు 1942 లో హిట్లర్ సంధిని తిరస్కరించి మాస్కోమీద దాడి ప్రారంభించినప్పుడు. ఆ వేళ మాస్కోకు నాయకుడైన స్టాలిన్ ఇదంతాకూడా ప్రపంచ యుద్ధమని ప్రపంచంలో గొప్పవారందరూ అంతా మమ్ములను బలపరచ వలెననే నినాదం ఇచ్చినప్పుడు. వెంటనే భారత దేశ కమ్యూనిస్ట్ పార్టీ ఇది ప్రజాయుద్ధ మని నినాదము ఇచ్చింది యుద్ధం అయిపోయిన తరువాత నెహ్రూగారు అధికారానికి రావడం, భారత దేశములో స్వాతంత్ర్య ప్రభుత్వం

ఏర్పడినప్పుడు ఆనాడు అంతర్జాతీయ కమ్యూనిష్టు ఉద్యమం భారత దేశంలో నెహ్రూ స్థిరపడినట్లయితే, ప్రజాస్వామ్యం స్థిరపడినట్లయితే 1949 లో కమ్యూనిష్టుల సాహధీన మైన చైనాకు ప్రాధాన్యం తగ్గుతుందని ఆసియాలో పజాస్వామ్యం మధ్య, ప్రజా స్వామిక నియంతృత్వం మధ్య పోటి రావటం తప్పదు ఈ పోటీ వచ్చినప్పుడు కమ్యూనిష్టు చైనా యొక్క borders అరికట్టవలసిన పరిస్థితి ఏర్పడినది, అందు వల్ల, ఆ స్థిరమైన పరిస్థితులలోనే భారత దేశము విప్లవాన్ని సాధించి communism ను ఎదుర్కొనడానికి నినాదము వచ్చినప్పుడు నెహ్రూ ప్రభుత్వము బూర్జువా ప్రభు త్వాన్ని కీలుబొమ్మ ప్రభుత్వమని, British Imperialists పెట్టిన ఒక పెద్ద కీలు బొమ్మ ప్రభుత్వమే గాని, స్వాతంత్య్ర ప్రభుత్వము కాదని, ఆయుధ పోరాట ముష్టో దానివి గొట్టమని ఆనాడు నినాదము ఇచ్చినప్పుడు భారత కమ్యూనిష్టు పార్టీ ఆనాడు ఆయుధపోరాటాన్ని ప్రోత్సహించినది దీనికి వారు అభ్యంతరం చెప్పవచ్చు కాని దీనికి చారిత్రాత్మక ఘటనలు ఉన్నాయి వారు దీనికి background ఇంకొ కటి చెప్పుకొంటే చెప్పుకోవచ్చు కాని recorded evidence ఉన్నది దీనిని మనము కాదన లేము ఇది జరిగిన తరువాత అన్నిటి కంటే ప్రమాదకరంగా అమెరికా war basis కట్టు కోవడం, ప్రపంచంలో కమ్యూనిష్టు దేశాలచుట్టూ, రష్యా చుట్టూ, atomic basis కట్టుకోవడం, మొత్తంమీద కమ్యూనిష్టు స్వాధీ నము చేసుకొన్న East European countries లో తిరుగుబాటు రావడం ఇప్పుడు ఉన్న ప్రమాదకరమైన పరిస్థితికి అమెరికా కారణం కాబట్టి అమెరికాను ఎదిరించ డానికి non-alignment countries అన్ని శాంతివంతముగా స్వాతం త్ర్యాన్ని సంపాదించుకొన్న దేశాలన్ని కూడా ఏకం చేయాలనే నినాదం ఇచ్చారు అంతర్జాతీయ కమ్యూనిష్టు ఆ నినాదం ఇచ్చారు కాబట్టే, దానినే ఈనాడు అనుసరిం చారు ఆ background లో చూచినప్పుడు ఈ వేళ రష్యా-చైనా వివాదము కూడా వున్నది రష్యా national interests కు ను చైనా national interests కు ను మధ్య conflict వచ్చినప్పుడు అది వారిద్దరి మధ్య వున్న భేదాభిప్రాయమేమో గాని, అయినా ఇది ప్రజా స్వామ్యానికి కమ్యూనిజముకు మధ్య conflict రావడానికి సంపూర్ణముగా తోడ్పడుతుందనే విషయం స్పష్టమవుతున్నది కనుక ఈ వేళ మన భారత దేశంలో ఈ Chinese విపత్తును ఎదిరిస్తున్నప్పుడు అదృష్ట వశాత్తో దురదృష్ట వశాత్తో కమ్యూనిష్టు చైనాతో మనము పోరాటం' సాగించవలసి వచ్చింది ఇరవై యేళ్లు ఈ దేశంలో చైనా భూలోక స్వర్గమని ప్రచారం చేసింది, ఈ మధ్యనే నేను ఒక లెక్క వేశాను విశాలాంధ్ర publishers బెజవాడలో ఉన్నారు వాళ్లు publish చేసిన తెలుగు పత్రికలలో చైనావారు చేసే ప్రచారం గురించి ఉంటుంది చైనా కమ్యూనిష్టులు publish చేసిన పుస్తకాలు, పత్రికలు దాదాపు 90, 100 ఉన్నాయి, వాటిలో చైనా పెద్ద

భూలోక స్వర్గంగా ఉన్నట్లు, వారు ప్రచారము చేసేటట్లు ఉన్నది. చైనాలో రైతాంగానికి ఎంతో భూమి పంచినట్లు, వారికి తిండి కొరతే లేనట్లు ఆరకంగా చాలా ప్రచారము చేశారు ఆ రకంగా అక్కడ వున్నట్లు ఎవరైన నమ్మినట్లయితే, అది కేవలం భ్రమ అని హెచ్చరిక చేస్తున్నాను. ఈ వేళ ఇక్కడ వున్న పరిస్థితులలో ప్రజలలో ఒక బ్రహ్మాండమైన ఆవేశం, జాతీయ వెల్లువ వచ్చింది కాబట్టి, దీని వ్యతిరేకతను తట్టుకోవానికి వీలు లేక ఈ వేళ వారు నోరు మూసుకొని ఊరుకున్నారు. అంతా silence అయిపోయింది గాని మీరు లోపలికి వెళ్లి ప్రజలతో సంబంధం పెట్టుకొని ఒంటరిగా మాట్లాడినట్లయితే లోపల ఏమి వున్నదో అర్థం అవుతుంది. కనుక ఈ వేళ దేశంలో ఏమి ప్రమాదం లేదు, అంతా ఒకటే అనే అభిప్రాయానికి మనం రావడం అనేది బహుశః అది సరియైన political assessment కాదేమో నని నేను అభిప్రాయ పడుతున్నాను

అందువల్ల మనము కమ్యూనిస్టు చైనాతో పోట్లాడ వలసిన పరిస్థితి ఉన్నది. అక్కడ కమ్యూనిస్టు గవర్నమెంటు, వారు చేసిన సంస్కరణలు వారి అపజయాలు ఇక్కడ భారతదేశంలో 15 ఏళ్లుగా మనం వేసుకొన్న రెండు మూడు ప్రణాళికలు, మన అభివృద్ధి ఈ అభివృద్ధి ముందు చైనా యొక్క ప్రోగ్రెస్ చూస్తే ఎంతో వెనకబడినట్లు కనబడుతుంది ఉదాహరణకు ఒక విషయం చెబుతాము భారతదేశం నుంచి తోబుట్టువులను బంధువులను వదులుకొని ఇంకొక దేశంలో బ్రతుకుతానని పారిపోయే మనిషిని మన దేశంలో ఒక్కరిని చూడము 2/1/2 కోట్ల జనాభాగల తూర్పు జర్మనీ నుంచి 30 లక్షల మంది 10 ఏళ్లలో పశ్చిమ జర్మనీకి పరుగెత్తారంటే అక్కడ ఎలాంటి భూలోక స్వర్గాన్ని నిర్మించారో తెలుస్తుంది సిమెంట్ గోడ కట్టుకొని బ్రతికే ప్రభుత్వం ఎక్కడైనా ఉన్నదా? హాంగ్‌కాంగ్‌లో 6 లక్షలు ఉన్న జనాభా 30 లక్షలకు 4 ఏళ్లలో పెరగటానికి కారణం ఏమిటి? చైనాలో సంస్కరణల పేరుతో నిర్బంధించి ఒక State Capitalist and tyrannical Governmentను ఏర్పరచి ప్రజలనుండి ఆస్తిపాస్తులను గోల్లాడ గొట్టి లాక్కొని, అందరినీ State కు slaves గా చేసి పరిపాలిస్తున్నారు మన భారతదేశంలో ప్రజలకు అన్ని హక్కులు ఇస్తున్నారు కమ్యూనిస్ట్ పార్టీ అయినప్పటికీ ఎన్నికలలో పోటీ చేసి అధికారంలోకి రావటానికి వీలైన ఒక democratic multi-party system ను ఏర్పాటుచేశారు. అయినప్పటికీ కమ్యూనిస్టులను అరెస్టు చేశారని, జాతీయ సమితి తీర్మానం ప్యాస్ చేసిన తరువాత కూడ అరెస్టు చేయటం న్యాయమా? అనుమానించటం న్యాయమా?- అంటున్నారు చైనా చేసినది అన్యాయమని చెప్పి మాట్లాడే అవకాశం చైనా పార్లమెంటులో ఎవరికైనా ఉన్నదా? చైనా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నది తప్పు. భారత

ఏర్పడినప్పుడు ఆనాడు అంతర్జాతీయ కమ్యూనిష్టు ఉద్యమం భారత దేశంలో నెహ్రూ స్థిరపడినట్లయితే, ప్రజాస్వామ్యం స్థిరపడినట్లయితే 1949 లో కమ్యూనిష్టుల సాహాధీనమైన చైనాకు ప్రాధాన్యం తగ్గుతుందని, ఆసియాలో పజాస్వామ్యం మధ్య, ప్రజాస్వామిక నియంతృత్వం మధ్య పోటీ రావటం తప్పదు ఈ పోటీ వచ్చినప్పుడు కమ్యూనిష్టు చైనా యొక్క borders ఆరికట్టవలసిన పరిస్థితి ఏర్పడినది, అందువల్ల, ఆ స్థిరమైన పరిస్థితులలోనే భారత దేశము విప్లవాన్ని సాధించి communism ను ఎదుర్కొనడానికి నినాదము వచ్చినప్పుడు నెహ్రూ ప్రభుత్వము బూర్జువా ప్రభుత్వాన్ని కీలుబొమ్మ ప్రభుత్వమని, British Imperialists పెట్టిన ఒక పెద్ద కీలు బొమ్మ ప్రభుత్వమే గాని, స్వాతంత్ర్య ప్రభుత్వము కాదని, ఆయుధ పోరాటముతో దానిని గొట్టమని ఆనాడు నినాదము ఇచ్చినప్పుడు భారత కమ్యూనిష్టు పార్టీ ఆనాడు ఆయుధపోరాటాన్ని ప్రోత్సహించినది దీనికి వారు అభ్యంతరం చెప్పవచ్చు కాని దీనికి చారిత్రాత్మక ఘటనలు ఉన్నాయి వారు దీనికి background ఇంకొకటి చెప్పుకొంటే చెప్పుకోవచ్చు కాని recorded evidence ఉన్నది దీనిని మనము కాదన లేము ఇది జరిగిన తరువాత అన్నిటి కంటే ప్రమాదకరంగా అమెరికా war basis కట్టు కోవడం, ప్రపంచంలో కమ్యూనిష్టు దేశాలచుట్టూ, రష్యా చుట్టూ, atomic basis కట్టుకోవడం, మొత్తంమీద కమ్యూనిష్టు స్వాధీనము చేసుకొన్న East European countries లో తిరుగుబాటు రావడం, ఇప్పుడు ఉన్న ప్రమాదకరమైన పరిస్థితికి అమెరికా కారణం కాబట్టి అమెరికాను ఎదిరించ డానికి non-alignment countries అన్ని శాంతివంతముగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న దేశాలన్ని కూడా ఏకం చేయాలనే నినాదం ఇచ్చారు అంతర్జాతీయ కమ్యూనిష్టు ఆ నినాదం ఇచ్చారు కాబట్టే, దానినే ఈనాడు అనుసరించారు ఆ background లో చూచినప్పుడు ఈ వేళ రష్యా-చైనా వివాదము కూడా వున్నది రష్యా national interests కు ను, చైనా national interests కు ను మధ్య conflict వచ్చినప్పుడు అది వారిద్దరి మధ్య వున్న భేదాభిప్రాయమేమో గాని, అయినా ఇది ప్రజా స్వామ్యానికి కమ్యూనిజముకు మధ్య conflict రావడానికి సంపూర్ణముగా తోడ్పడుతుందనే విషయం స్పష్టమవుతున్నది కనుక ఈ వేళ మన భారత దేశంలో ఈ Chinese విపత్తును ఎదిరిస్తున్నప్పుడు అదృష్ట వశాత్తో దురదృష్ట వశాత్తో కమ్యూనిష్టు చైనాతో మనము పోరాటం సాగించవలసి వచ్చింది ఇరవై యేళ్లు ఈ దేశంలో చైనా భూలోక స్వర్గమని ప్రచారం చేసింది, ఈ మధ్యనే నేను ఒక లెక్క వేశాను విశాలాంధ్ర publishers బెజవాడలో ఉన్నారు వాళ్లు publish చేసిన తెలుగు పత్రికలలో చైనావారు చేసే ప్రచారం గురించి ఉంటుంది చైనా కమ్యూనిష్టులు publish చేసిన పుస్తకాలు, పత్రికలు, దాదాపు 90, 100 ఉన్నాయి, వాటిలో చైనా పెద్ద

భూలోక స్వర్గంగా ఉన్నట్లు, వారు ప్రచారము చేసేటట్లు ఉన్నది. చైనాలో రైతాంగానికి ఎంతో భూమి పంచినట్లు, వారికి తిండి కొరతే లేనట్లు, అరకంగా చాలా పచారము చేశారు ఆ రకంగా అక్కడ వున్నట్లు ఎవరైన నమ్మినట్లయితే, అది. కేవలం భ్రమ అని హెచ్చరిక చేస్తున్నాను. ఈ వేళ ఇక్కడ వున్న పరిస్థితులలో ప్రజలలో ఒక బ్రహ్మాండమైన ఆవేశం, జాతీయ వెల్లువ వచ్చింది కాబట్టి, దీని వ్యతిరేకతను తట్టుకోడానికి వీలు లేక ఈ వేళ వారు నోరు మూసుకొని ఊరుకున్నారు. అంతా silence అయిపోయింది గాని మరు లోపలికి వెళ్లి ప్రజలతో సంబంధం పెట్టుకొని ఒంటరిగా మాట్లాడి నట్లయితే లోపల ఏమి వున్నదో అర్థం అవుతుంది కనుక ఈ వేళ దేశంలో ఏమి ప్రమాదం లేదు, అంతా ఒకటే అనే అభిప్రాయానికి మనం రావడం అనేది ఒకవేళ అది సరియైన political assessment కాదేమో నని నేను అభిప్రాయ పడుతున్నాను

అందువల్ల మనము కమ్యూనిస్టు చైనాతో పోట్లాడ వలసిన పరిస్థితి ఉన్నది అక్కడ కమ్యూనిస్టు గవర్నమెంటు, వారుచేసిన సంస్కరణలు వారిఅపజయాలుఇక్కడ భారతదేశంలో 15 ఏళ్లుగా మనం వేసుకొన్న రెండు మూడు ప్రణాళికలు, మన అభివృద్ధి ఈ అభివృద్ధి ముందు చైనా యొక్క ప్రోగ్రేస్ చూస్తే ఎంతో వెనకబడినట్లు కనబడుతుంది ఉదాహరణకు ఒక విషయం చెబుతాను భారతదేశంనుంచి తోబుట్టువులను బంధువులను వదులు కొని ఇంకొక దేశంలో బ్రతుకుతానని పారి పోయే మనిషిని మన దేశంలో ఒక్కరిని చూడము 2/1/2 కోట్ల జనాభాగల తూర్పు జర్మనీ నుంచి 30 లక్షల మంది 10 ఏళ్లలో పశ్చిమ జర్మనీకి పరుగెత్తారంటే అక్కడ ఎలాంటి భూలోక స్వర్గాన్ని నిర్మించారో తెలుస్తుంది సిమెంట్ గోడ కట్టుకొని బ్రతికే ప్రభుత్వం ఎక్కడైనా ఉన్నదా? హాంగ్‌కాంగ్‌లో 6లక్షలు ఉన్న జనాభా 38 లక్షలకు 4 ఏళ్లలో పెరగటానికి కారణం ఏమిటి? చైనాలో సంస్కరణల పేరుతో విర్పంధించి ఒక State Capitalist and tyrannical Governmentను ఏర్పరచి ప్రజలందరి ఆస్తిపాస్తులను గోల్లాడ గొట్టి లాక్కొని, అందరినీ State కు slaves గా చేసి పరిపాలిస్తున్నారు మన భారతదేశంలో ప్రజలకు అన్ని హక్కులు ఇస్తున్నారు కమ్యూనిస్ట్ పార్టీ అయినప్పటికీ ఎన్నికలలో పోటీ చేసి అధికారంలోకి రావటానికి వీలైన ఒక democratic multi-party system ను ఏర్పాటుచేశారు. అయినప్పటికీ కమ్యూనిస్టులను అరెస్టు చేశారని, జాతీయ సమితి తీర్మానం ప్యాస్ చేసిన తరువాత కూడ అరెస్టు చేయటం న్యాయమా? అనుమానించటం న్యాయమా?– అంటున్నారు చైనా చేసినది అన్యాయమని చెప్పి మాట్లాడే అవకాశం చైనా పార్లమెంటులో ఎవరికైనా ఉన్నదా? చైనా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నది తప్పు. భారత

దేశం మీద చేస్తున్న దాడి తప్పు అని చెప్పటానికి అక్కడ ఎవరికైనా అవకాశం ఉన్నదా? అది ఆలోచించమని నేను కమ్యూనిస్టు సభ్యులను అడుగుతున్నాను

శ్రీ ఎ పి వజ్రవేలు చెట్టి(కొప్పం) అధ్యక్షా, నిన్నటి రోజున ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను ఆ తీర్మాన పాఠములో అనేక అంశములు ఉన్నవి వాటన్నిటిని గురించి ముఖ్యమంత్రి గారు వివరించారు వారు చెప్పిన దానిలో ఒక్క అంశాన్ని గురించి వారు మాటి మాటికి ప్రస్తావించారు బయట కూడ వారు చేసిన ప్రసంగాలలో ఆ అంశాన్ని గురించి చెబుతూ వచ్చారు ఈ నాడు మనకు ఎన్ని అపజయాలు కలిగినా ఎన్ని చిక్కులు ఉన్నా, ఎన్ని బలహీనతలు ఉన్నా, చేయవలసిన పనులు ఎన్నో ఉన్నా, వాటినన్నింటిని అధిగమించి చిట్ట చివరకు అంతిమ విజయం మనదే, జయం తప్పకుండ మనకే ఉంటుంది అనే అంశాన్ని వారు మాటల్లో చెప్పారు గాని ఈ తీర్మానంలో కనబడుట లేదు। అది ఇందులో పెద్దలోటుగా కనబడుతోంది 6 వ పేరాలో ఆఖరు అంశంలో వ్రాసినది చదువుతాను

"To do his duty and offer every sacrifice in this hour of crisis and trial and to continue to do so however long and hard the struggle may be"

గడ్డు పరిస్థితులలో ఉన్నారని హెచ్చరిక చెస్తూ అంతిమ విజయం మనదే అన్న ఉత్సాహం, ఆత్మ విశ్వాసం, అందులో పొందు పరచక పోవటం పెద్ద లోపమని అనుకొంటున్నాను—దానికి సభవారు ఆలోచించి చేర్చాలని కోరుతున్నాను—ఇక్కడ చర్చలలో సిద్ధాంత రీత్యా కార్యక్రమాల రీత్యా వ్యక్తుల రీత్యా చాల ప్రస్తావనలు వచ్చాయి విధి లేక నెహ్రూ నాయకత్వం గురించి, తటస్థ విధానం గురించి ప్రస్తావించారు లచ్చన్న గారు మాట్లాడుతూ ఈ తటస్థ విధానం విధిలేకుండ నెహ్రూ గారు ఆచరణలో పెట్టవలసి వస్తోందని చెప్పారు కాని నెహ్రూ గారు అటువంటి వారు కారని భావిస్తున్నాను ఈ తటస్థ విధానం మంచిదని బాగా పనిచేస్తోందని ఈ ఆపత్సమయంలో కూడ పనికి వస్తోందని దానిని తప్పక కొనసాగించాలని వారు చెబుతుంటే అది విధి లేక అనుసరిస్తున్నారని వీరు చెప్పటం చాల మోసముతో కూడుకొన్న సమస్యగా అనుకొంటున్నాను ఇక్కడ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ చెప్పారు. ఆ తటస్థ విధానాన్ని మనం గట్టిగా అమలు పరచాలని, కొనసాగించాలని వారు కాంగ్రెసు పార్టీ లీడరుగా చెబుతుంటే వెనక కాంగ్రెసు బెంచెస్‌లో కూర్చున్నవారు ఒకరిద్దరు తప్ప మిగతా వారు చెబుతూ తటస్థ విధానం భగ్నమయినదని మోసం జరిగిందని, దానిని వదిలిపెట్టాలని, అమెరికా ఆయుధాలు సప్లయి చేస్తోంది కాబట్టి ఆ కూటమిలో చేరిపోవాలని, ఈ తటస్థ విధానానికి నాశనం కలిగించే రీతిగా చెప్పటం చూస్తే విచారకరంగా ఉన్నది, లచ్చన్న గారు నెహ్రూ గారిని పొగిడారు విధిలేక

ఇప్పుడు వేరే మార్గము లేని పరిస్థితులలో ఆయన యుగ పురుషుడని, జాతికి నాయకుడని పొగిడారు అందులో కూడ మోసం ఉన్నది ఆచార్యులు గారు ఇక్కడ స్వతంత్ర పార్టీకి నాయకుడుగా ఉండవచ్చును వారి నాయకుడు అధ్యక్షుడుగా వారు ఢిల్లీ పార్లమెంటులో ఏమి చెప్పారు? శాంతి సమయంలో నెహ్రూ పెద్ద నేతగా నికి ఎవ్వరు గాని, ఈ యుద్ధ కాలములో ఆయన పనికిరాడని, ఆయనను మార్చి వేయాలని దించి వేయాలని చెబుతుంటే, ఇక్కడ ఏమి చేస్తూ నెహ్రూ గారు గొప్ప వారే గాని వారి తటస్థ విధానము మార్చాలని చెప్పటం మోసంతో కూడుకొన్నదని అనుకొంటున్నాను తటస్థ విధానం వల్ల మన దేశానికి, జాతికి, నష్టం కలిగితే మార్చు వేయవచ్చును, గాని గత పది పదిహేను సంవత్సరముల చరిత్ర చూస్తే మనముందర కొన్ని సంఘటనలు ఉన్నవి ఈనాడు చైనా మన దేశంపైన మోసంతో దాడిచేసి దండయాత్ర చేసింది. అందువల్ల మనదేశానికి నష్టం వచ్చింది కాబట్టి తటస్థ విధానం వదులుకొని కమ్యూనిష్టు కూటమికి వ్యతిరేకంగా అమెరికా కూటంతో చేరాలని కొందరు వాదిస్తున్నారు ఇప్పుడు కొండయ్య గారు మాట్లాడుతూ ఈ యుద్ధం ఇండియా చైనాల మధ్య జరుగుతున్నది కాదని, ప్రజాస్వామ్యం కమ్యూనిజ సిద్ధాంతాల మధ్య జరుగుతోందని ప్రపంచ వ్యాప్తంగా చిత్రించటానికి పూనుకొన్నారు అయితే దానిని నేను ఒక విషయం అడుగుతున్నాను ఈనాడు తటస్థ విధానం వదులు కోవాలని చెబుతున్నారు కదా. పది పన్నెండేళ్ల ముందర పాకిస్తాన్‌తో మనకు వివాదం వచ్చింది ఆనాడు పాకిస్తాన్ మనదేశం పైన దండయాత్ర చేసింది కాశ్మీరులో ప్రవేశించింది, ఆనాడు వారికి అమెరికా, బ్రిటన్ ఆయుధాలు సప్లయి చేసినాయి దానికి మనమందరం వ్యతిరేకించాము ఆ సందర్భంలో మనలను ఆదుకొన్నవారు నైతిక బలం యిచ్చిన వారు—రష్యా వారు UNO లో ఎన్నో సార్లు "వీటో" ఉపయోగించి కాశ్మీర్ విషయంలో మన ప్రక్క గట్టిగా నిలబడ్డారు 1953, 54 లో మనకు పాకిస్తాన్‌తో పేచీలు ఎక్కువగా వచ్చినప్పుడు అమెరికా వారు వారికి ఆయుధాలు సప్లయిచేసిన సందర్భంలో, మన తటస్థ విధానం మార్చుకొన్ని కమ్యూనిష్టు బ్లాకులో చేరుదామని ఎవరైనా చెప్పియుంటే అది సరి అవుతుందాని నేను అడుగుతున్నాను అది ఆనాడు సరి కాదు. ఈనాడు సరి కాదు మన తటస్థ విధానం వల్లనే మన జాతి, మనదేశ గౌరవం పెంపొందించింది అందుచేత ఇది వదులుకో కూడదని మనవి చేస్తున్నాను ఆ రీతిగా మన తటస్థవిధానాన్ని కమ్యూనిష్టుపార్టీ పరిపూర్ణంగా ఆదరిస్తోంది, దానిని కొనసాగించటానికి పాటు పడుతుందని చెబుతున్నాను

అనుకోకుండా ఆకస్మాత్తుగా మనపై యుద్ధము జరుపబడుతున్న ఈ విపత్కర సమయములో మనకు పెద్ద ఎత్తున ఆయుధాలు లేని సమయములో సకాలంలో, సక్రమంగా పెద్దమోతాదులో మనకు ఆయుధాలు సప్లయి చేసిన అమెరికా బ్రిటన్‌లను మనమందరం తప్పని సరిగా అభినందించాలి, వారికి మన ధన్యవాదాలు అర్పించాలి అర్పించ వలసిన అవసరము, విధి, కర్తవ్యము మనపైన ఉన్నది. కాని జి సి కొండయ్య గారు చెప్పినట్లు ప్రజాస్వామికమును కాపాడటానికే వారుతోడ్పడుతున్నారని కమ్యూనిష్టు చైనాను, కమ్యూనిజమును ఎదిరించటానికే వారు సహాయం చేస్తున్నారని ఈయుద్ధం ఆ రెండు సిద్ధాంతములతోనే కూడుకొన్నదని, అందువల్ల మనం ఒక్క కూటమిలో చేరవలెను అని అనుకొన్నట్లయితే అందుకు

ప్రయత్నించినట్లయితే దానివల్ల మనకు చాలా ప్రమాదం ఏర్పడుతుంది మనం చైనాను మిత్రుడని నమ్మాము, భాయిభాయి అన్నాము వారి కపటం వలన మనం మోస పోయాము వారితో మనకు స్నేహభావం ఉన్నప్పుడు వారిని నమ్మాము అప్పుడు మనకు కమ్యూనిస్టు బ్లాకునుండి కొంత సహాయము వచ్చింది అందువలన మనము నమ్మాము ఇప్పుడు ఆపద సమయంలో మనకు అమెరికా నుండి బ్రిటన్ నుండి ఎక్కువ సహాయం వస్తుంది దానిని మనం కొంత పరిమితిలో చూడాలి అంతే గాని దానికి మనం లేని విలువ ఇచ్చి దాని వెనుక ఉన్న ప్రమాదం గుర్తించకపోతే యీ వైఖరి వచ్చే రోజులలో దేశానికి నష్టం కలుగజేస్తుందని మనవి చేస్తున్నాను బ్రిటిష్ వారి స్వభావమును, వారి స్వభావము వలన కొన్నిచోట్ల ఇటీవల ఏర్పడిన సంఘటనలను మనం ఏక వైపున చూస్తూనే మరొక వైపున మరచిపోతే మనకు ఆపద కలుగుతుంది బ్రిటిష్ వారు ఏమి చేశారు? నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఈజిప్టుపైన సూయజ్ విషయంలో దాడి జరుపలేదా? యుద్ధము జరుపలేదా? అక్కడ బాంబులు వేలాది మందిని చంపలేదా? దానిని మనం కొంత గుర్తుంచు కోవాలని చెబుతున్నాను సోషలిస్టు సిద్ధాంతాలకు లోబడిన ఒకదేశం గౌతమాల అనే దేశం శామెరికా ప్రక్కన కొన్నిమైళ్ళ దూరంలో ఏర్పడితే దానిపై ఒకే రోజులో దండయాత్రచేసి అమెరికా ఆ దేశ స్వాతంత్ర్యాన్ని రద్దు చేయలేదా? ఆ దేశ ప్రజ లను చంపలేదా? అదంతా మనము దయచేసి జ్ఞాపకం ఉంచుకోవాలి క్యూబా అమెరికా దగ్గర ఉంది అక్కడ కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది అందువలన క్యూబాను నాశనం చేస్తామని చెబుతూ ఆ కాస్ట్రోను నాశనం చేయటానికి అమెరికా వాళ్లు యీనాడు పూనుకోవటం లేదా? కాబట్టి వారి వర్గ స్వభావాన్ని సామ్రాజ్య వాద స్వభావాన్ని మనం మరచి పోకూడదు ఈ అవసరమైన సమయములో మనం ఎవరిని ఎట్లా ఉపయోగించు కోవాలో అట్లా ఉపయోగించు కోవాలి ఎందుకు గాను ఉపయోగించు కోవాలి? మన దేశంపై జరిగిన దండయాత్రను ఎదుర్కొ_టానికి, మన స్వాతంత్రిమునకు ఏర్పడిన ముప్పును తొలగించు కోటానికి మనం అమెరికా వారిని ఉపయోగించుకోవాలి, అంతేగాని మనం అమెరికాకు ఉపయోగ పడేటట్లుగా, అమెరికా ప్రపంచములో కమ్యూనిస్టు వ్యతిరేకతత్వాన్ని ప్రచారం చేసి కమ్యూనిజాన్ని ఎదిరించి ఓడించే దానికి చేసే ప్రయత్నాలలో మనం వారి చేతి కీలుబొమ్మలుగా మాత్రం ఉండ కూడదని హెచ్చరిక ఈ సభలో నేను చేయాలని అనుకొంటున్నాను, సమయము లేనందు వల్ల ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ జి సి. కొండయ్య అధ్యక్షా, ఒక పర్సనల్ ఎక్స్‌ప్లెనేషనండి పాకిస్తాన్‌కు అమెరికా వారు ఆయుధాలు ఇచ్చి మన కాశ్మీర్‌పై దాడి చేయటానికి ప్రోత్సాహించి నారని గౌరవ సభ్యులు అన్నారు, అది తప్పు, ఇవాళ మనకు ఆయుధాలు సప్లయి చేయుచున్న దేశం మీద అటువంటి నిందా పూరిత ఆరోపణలు చేయుటం తప్పు, ఆవేళ ఆయుధాలు ఇచ్చే టప్పుడు ఇండియా మీద దాడి చేయటానికి మేము ఇవ్వలేదని వాళ్లు స్పష్టం చేశారు అందుకని వారిపై అటువంటి ఆరోపణ చేయటం సరైందికాదని మనవిచేస్తున్నాము.

شری ٹی۔ انجیا (مشیرآباد) جناب صدر۔ مکھیہ منتری صاحب نے جو پرستھاو پیش کیا ہے میں اسکی تائید کرتا ہوں۔ چین نے آج بھارت پر جو حملہ کیا اُسکی وجہ سے بھارت ورش کے سارے لوگوں میں جاگرتا آگئی ہے۔ اس میں شک نہیں کہ ہم نے انکی طرف دوستی کا ہاتھ بڑھایا لیکن اس دوستی کا جواب انہوں نے دشمنی سے دیا۔ اس لئے اب ہمارے لئے یہ ضروری ہوگیا کہ ہم اس سے بدلہ لیں۔ جیسا کہ آپ جانتے ہیں ہم امن چاہتے تھے اور ہم نے ساری دنیا میں امن کا پرچار کیا اور پنچ شیل کے اصولوں کا پرچار کیا۔ ہمارے نیتا شری نہرو نے دنیا کو جنگ کی طرف لے جانے کی بجائے اس کی طرف لے جانے کی کوشش کی نہیں ان تمام چیزوں کے باوجود چین نے ہماری پشت میں خنجر بھونک دیا۔ اس میں شک نہیں کہ ہم اون سے بات چیت کرنے سے پہلے یہ ضروری ہے کہ ہماری عزت پر جو حملہ کیا گیا ہم اسکا بدلہ لیں ہم کو ایک دفعہ ہماری طاقت کا بھی مظاہرہ کرنا چاہئے۔ ہم کو یہ بتا دینا چاہئے کہ ہم امن بھی چاہتے ہیں اور ضرورت پڑجائے تو جنگ کے لئے بھی تیار ہیں۔ ہماری عزت پر جو حملہ کیا گیا ہے اس کا پوری طرح سے جواب دینا ضروری ہے۔ اس وقت بہت سے لوگ امریکہ کے گن گا رہے ہیں اور بہت سے لوگ رشیا کے گن گا رہے ہیں لیکن میں کہونگا کہ ہمیں نہ تو امریکہ پر بھروسہ کرنا چاہئے نہ برطانیہ پر اور نہ رشیا پر بھروسہ کرنا چاہئے۔ بلکہ ہم کو اپنے دیش کے (۴۰) کروڑ انسانوں پر بھروسہ کرنا چاہئے ہم کو ایک دوسرے پر وشواس کرنا چاہئے۔ ہمیں اپنے آپ کو مضبوط بنانا چاہئے۔ ہماری طاقت کو بڑھانا چاہئے۔ اور ہمارے پورے ری سورسس کو جنگ میں جھونک دینا چاہئے۔ ہم کو یہ دیکھنے کی ضرورت نہیں کہ کس ملک سے کیا ملنے والا ہے۔ بلکہ ہمارے ۴۰ کروڑ انسانوں کی جو طاقت اور شکتی ہے اس پر بھروسہ کرنا چاہئے۔ اس وقت ہمارا یہ فرض ہے کہ ہم اپنے پیروں پر کھڑے ہونے کی کوشش کریں۔ ہمیں کسی بلاک کی طرف دیکھنے کی ضرورت نہیں ہے۔ اس وقت ہمارے کمیونسٹوں کا ایک سکشن کچھ

اور سوچ رہا ہے اور ایک سکشن کچھ اور سوچ رہا ہے بعض لوگ کہتے ہیں کہ چائنا غلطی
پر ہے اور بعض لوگ ڈر کے مارے کچھ نہیں کہہ رہے ہیں۔ ہمارے دیش میں کچھ
لوگ ایسے بھی ہیں جو یہ چاہتے ہیں کہ ہندوستان کو پوری طرح سے برطانیہ اور امریکہ کی
طرف ہو جانا چاہئے۔ ہمارے چیف منسٹر نے مزدوروں سے اپیل کی ہے کہ وہ زیادہ
پیداوار بڑھائیں۔ چنانچہ انٹک نے اعلان کیا ہے وہ پانچ لاکھ روپیہ جمع کرینگے یہی
معنی نہیں بلکہ ہر ہفتہ زائد کام کریں گے اور سات گھنٹوں کے بجائے آٹھ یا نو گھنٹے تک بھی
کام کرینگے تاکہ اسکی وجہ سے پیداوار میں اضافہ ہو۔ یہی نہیں بلکہ ہمیں اب ملٹری مائنڈڈ
بن جانا چاہئے۔ ہمارے منسٹرس اور ایم ایل ایز پر یہ ذمہ داری ہوتی ہے کہ وہ ملٹری
مائنڈڈ بن جائیں اور ملٹری یونیفام پہنا کریں تاکہ لوگوں کو یہ معلوم ہو جائے کہ وقت
پڑ جائے تو ہم اپنے ملک کی حفاظت کے لئے جنگ کے لئے بھی تیار رہیں۔ آج کل یہ
باتیں سننے میں آرہی ہیں کہ اب جنگ نہیں ہوگی اور چین کی فوجیں واپس جارہی ہیں۔ لیکن
میں کہونگا کہ اس قسم کی باتیں کرنے سے فائدہ نہیں ہے۔ جس طریقے سے چین نے بلاوجہ ہم کو
چھیڑا اسکی وجہ سے یہ ضروری ہو جاتا ہے کہ ہم بھی اس کا جواب دیں۔ اگر ہم اس کا جواب
نہیں دینگے تو دنیا کے لوگ یہی کہینگے کہ ہندوستان کے لوگ لڑنے سے پیچھے ہٹ رہے
ہیں۔ ہندوستان میں لڑنے کی طاقت نہیں ہے۔ یہ چیز ہم برداشت نہیں کر سکتے۔ ہمیں
اعلان کر دینا چاہئے کہ ہم اپنے علاقہ پر چینیوں کا قبضہ برداشت نہیں کر سکتے۔ چینیوں
نے جو سیز فائر کیا ہے اس سے ہمارا کوئی تعلق نہیں انکے حملے کا جواب دینا چاہئے
اور انہیں مار کر پیچھے ڈھکیل دینا چاہئے۔ اتنا کہہ کر میں اپنی تقریر ختم کرتا ہوں۔

శ్రీ పి. నారాయణ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. చరిత్రలో భారత దేశం ఆసేతు హిమాచలం పర్యంతం ఏకైక రాజ్యంగా స్థాపన అయినది. స్వతంత్ర రాజ్యంగా 47 లో ఉత్పన్నం అయినప్పటికీ, గత పది పదిహేను సంవత్సరాలుగా భారత దేశం ఐక్యతకు ముప్పు వాటిల్లునేమోనని మనం భయపడుతూ ఉంటిమి. రాష్ట్రాల తగాయిదాలు, భాషాయుత తగాయిదాలు కులమత తగాయిదాలు నాగ సిక్కు తగాయిదాలు రాజకీయ తగాదాలు దక్షిణ భారత తగాదాలు ఎన్నో మనలను కలత చెందించినవి. కాని, ఇప్పటికి ఒక్కసారిగా ఆ తగాయిదాలన్నీ పోయి, హృదయంలో దాగివున్న దేశ ఐక్యత అనేటటువంటిది పొంగిపొరలి దేశంలో పారుతున్నది. ఇట్టి సందర్భములో పెద్ద చిన్న అందరూ కూడ తమయొక్క సంపూర్ణ దీక్షను సర్వవిధాలా వెలిబుచ్చుతున్నారు. వివిధ ఆలోచనలు, వివిధ అంతర్జాతీయ ఆతురులుగల కమ్యూనిస్టుపార్టీ తాను చైనాను ఎదిరిస్తున్నట్లు అందరూ అనుకోవాలని ఏదో కపట నాటకం ఆడుతున్నది. నెహ్రూ యొక్క అభిమానం చూరగొన వలెనని, ఆయన ప్రేమ పొందవలెనని ప్రయత్నిస్తూ స్వతంత్ర పార్టీ అభివృద్ధి విరోధి పార్టీ అని నెహ్రూ నాయకత్వమును దించవలెనని ప్రయత్నము చేస్తున్నదని ఏమేమో కల్లబొల్లి మాటలు, చిలక పలుకుల దూషణలు మామీద చేస్తున్నారు. కాని ఎంత చెప్పినప్పటికీ వీరి పైన నెహ్రూకు ఉండే ప్రేమ భీముని పైన ధృతరాష్ట్రునికి ఎంత ప్రేమ ఉన్నదో అంత కంటే ఎక్కువ ఏమి లేదు.

ఉదాహరణకు, పోయిన నెల విశాలాంధ్ర పేపర్‌లో పేదలకు బంజరు భూముల పంపకం రద్దు చేయడమైనది అది ప్రభుత్వ నిర్ణయం అని వ్రాసినారు. అది చూస్తూనే పేదలకు heart failure అయినట్లు అవుతుంది. అదే రోజు ఆంధ్ర పత్రిక ఆంధ్రప్రభ చూశాను. యుద్ధం నుంచి తిరిగి వచ్చిన సైనికులకు మాత్రమే బంజరు భూముల పంపిణీ చేయడమైనది ప్రభుత్వ నిర్ణయం అని వ్రాసినారు. ఆ రోజు పేపర్‌లోనే టిబెట్‌కు కూడ విముక్తి చేస్తామని చెప్పినందుకు నెహ్రూ మాట్లాడేది ఒకటి అయితే సంజీవరెడ్డి చెప్పేది మరొకటి అని వెగటుగా కూడ వ్రాశారు. స్వతంత్ర పార్టీని దూషిస్తూ వీళ్ళు ఎన్నెన్నో చేస్తున్నారు. ఆడ లేక మద్దెలపై పడినట్లు ఉన్నది వీరి పరిస్థితి. మమ్మల్ని దూషించే ముందు వీరు ఏమి చేస్తున్నారో ఆత్మశుద్ధి చేసుకోవాలని హెచ్చరిస్తున్నాము. మొదటి నుంచి చైనాను ఎదిరించ వలెనని ఉద్ఘాటిస్తున్న మేము ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ యొక్క సర్వస్వమును దేశ రక్షణకై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పెట్ట వలెనని ముందడుగు వేసినందుకు మన

ముఖ్యమంత్రి గారిని మరొక సారి అభినందిస్తున్నాను ఈ నాడు చూపుతున్న జాతీయ సమైక్య భావం మన నాయకత్వానికి ఆశ్చర్యం గొలుపుతున్నది ఈ నాడు ఈ ప్రజా ప్రవాహం అనే సాధనమును తగు పంటలకు ఉపయోగించి మనభావి జీవితమునకు తోడ్పడేటట్లు చేయుట మన నాయకత్వ రాజకీయ చతురతకు కొలత బద్ధమై యున్నది చైనా అనే కాలసర్పమును భారతదేశమనే మందార పర్వతమునకు మట్టి జాతీయ సమైక్యత అనునటువంటి ఈ యొక్క క్షీ సాగరమునందు చిలికి మన భారతీయ రక్షణ ఔన్నత్యమనేటటువంటి ఈ యొక్క అమృతమును సంపాదించుట మన కర్తవ్యం. ఇందుకు ప్రతి పౌరుని అవసరమైన విధంగా వినియోగించడం మన నాయకత్వం పైన ఆధారపడి ఉన్నది మన ప్రజలు ఈ నాడు చూపుతున్న ఉత్సాహం నిలకడగా ఉన్నది అటువంటి ఉత్సాహం విషయ విజ్ఞానం కుందిగా ఉండవలయును విషయ విజ్ఞానం కలిగిన విద్య, ఉత్సాహమే నిలకడయై ఉంటే ఎన్ని కష్టములకైన ఓర్చి విజయం సాధించగలదు సరిహద్దు పోరాటం అని చెపుతూ మన పవిత్ర భూభాగంపైన దురాక్రమణ జరుపుచున్నది సరిహద్దుకు సంబంధించిన విషయం అని చైనా యొక్క అనుబంధ మానసిక పుత్రులు యిప్పుడు లోపాయి కారి అయిన ప్రచారాలు చేస్తూ ఉన్నారు వేరే ఎవరైన అడిగితే 3 సంవత్సరాలు 57 వ సంవత్సరం వెనక్కు పోతాము అనినా గాని మన వాళ్ళు ఒప్పు కోలేదు మన వాళ్ళే దురాక్రమణ చేసినారనే ప్రచారం చేస్తున్నారు ఇదంతా సామాన్య ప్రజలకు తెలియదు కాబట్టి వాళ్ళు ఒప్పు కోవలసిన పరిస్థితి వస్తున్నది అందువల్ల సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్లుగా maps సహాయంతో చైనా వారు ఎట్లా మనయొక్క నిబంధనలు ఉల్లంఘించుతూ వచ్చినారు ఎట్లా మన సైనికులను హత మార్చి మన భూభాగంలోకి వచ్చినారు అనే విషయాలన్నీ విపులంగా publicity చేయవలెనని, ఈ publicity కి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉపయోగ పడతారని నేను సూచిస్తున్నాను ఈ క్లిష్ట పరిస్థితులలో తొందరలో prohibition ను పోగొట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను Black market లోకి పోతున్న ధనమునంతయు ప్రభుత్వ బొక్క సంలోకి తెచ్చి prohibition ను అంతమొందించ వలెననే ఊహ కలిగినందుకు ముఖ్యమంత్రి గారిని మరొక సారి అభినందిస్తున్నాను

శ్రీ ఎమ్ మునుస్వామి (గూడూరు) అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచు కున్నాను. దేశం విపత్కర పరిస్థితిలో ఉన్నదని మనం అందరము గుర్తించాము అటువంటి పరిస్థితిలో మతం యితర పార్టీ తత్వాలు పెట్టుకొని వాదోప వాదాలతో దిగడానికి యిది సమయం

కాదని నా ఉద్దేశ్యము. విద్యార్థులు మంత్రులు చెప్తూ అమెరికా వారు యిట్లా చేసినారు ఇంగ్లీషు వారు యింకో విధంగా చేసినారు అన్నారు. చైనా వారు చేసేది తప్పు అనే రకంగా మాట్లాడినారు కాని మనం మిలిటరీ పరిస్థితిలో ఉన్నాము. జాతీయ సమైక్యత కావాలి. శత్రువును అందరం కలిసి ఎదుర్కోవాలి. ఈ సమయంలో మనం యిక్కడ కొట్లాడుకోవడం ఒకరిపైన ఒకరు విమర్శలు చేసుకోవడం మంచిది కాదేమోనని నేను అనుకుంటున్నాను. ఇంతకు ముందు [illegible] గారు మాట్లాడుతూ Additional Assessment Revision Bill తీసుకురాకుండా ఉంటే బాగా ఉంటుందేమోనన్నారు. ఈ యుద్ధం యింకెంతవరకో ఆగిపోతుందో, ఎంత కాలం prolong అవుతుందో చెప్పలేము అన్నారు. అటువంటప్పుడు యింకా ముందు ముందు అటువంటి పరిస్థితిని ఎదుర్కోవాలో? ఇప్పుడు మనము కావలసినంత వరకు దేశం నలుమూలల నుంచి విరాళాలు వస్తున్నాయి. ఇంకా ఎంతకాలం యుద్ధం prolong అయితే ఈ విధంగానే విరాళాలు వస్తాయని expect చేయలేము. ఎంత కాలమని ప్రజలు యివ్వగలరు? మన దేశం ప్రస్తుతం పేద దేశం. ఎప్పుడో బాగా ధనవంతమైన దేశంగా ఉంటే ఉండవచ్చును గాని ప్రస్తుతం పేద దేశం. ఇప్పటి వరకు విరాళాలు 11 కోట్లు 12 కోట్లు రూపాయల వరకు వచ్చినట్లు ఉన్నది. ఇది ఎంతకు సరిపోతుంది? అటువంటి పరిస్థితిలో state level లో మనకు ఉన్నటువంటి resources చూసుకొని యింకా taxes వేసుకోవలసి వస్తుంది. Additional Assessment bill revise చేసి యిక్కడ పెంచుతున్నారు. అంటే కొంత తగ్గిస్తున్నారన్న మాట. కొన్ని concessions యిస్తున్నారు. దానిని accept చేయవలసిందే. దానిని వద్దని చెప్పడం భావ్యం కాదేమో. ఇంకా క్లిష్ట పరిస్థితులు వస్తే జాస్తి పన్నులు వేసుకోవలసిన పరిస్థితి కూడ రావచ్చునేమో? మనం యిప్పుడే వెనుకకు తగ్గినట్లయితే బాగా ఉండదేమోనని నేను అనుకుంటున్నాను. చైనా వాళ్ళది aggression అని ఒప్పుకున్నాము. దానిని గురించి ఎందుకు వచ్చినారు ఏమిటి అనే తర్జన భర్జనలకన్న Government of India వారు యుద్ధ విషయంలో ప్రత్యేకించి ప్రతి దానిని కూడ యుద్ధానికే ఎక్కువ వినియోగించవలెనని అనుకుంటూ ఉండే పరిస్థితిలో State level లో కూడ మనం చేయవలసిన పనులు మనం చేయవలసి ఉంటుంది. బంజరు భూములను యుద్ధంలోకి పోయిన వారి కోసం కేటాయించి, assignment చేయవలెనని ప్రభుత్వం ఉత్తరువు చేసిన దానిని కొన్ని పత్రికలు పేద వాళ్ళకు అన్యాయం జరుగుతున్నదని విమర్శించినాయి. ఆ విషయంలో నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. మనదేశంలో భాగ్యవంతులు చాల కొద్ది మంది యుద్ధంలోకి పోయిన వాళ్ళు. ఎక్కువ మంది పేద వాళ్ళే అయి ఉంటారు

తిరిగి యుద్ధంలోనుంచి వచ్చిన తరువాత ఆ పేద వాళ్ళకే పంచి పెట్టడం జరుగుతుంది కాబట్టి ఏదైనా పేద వాళ్ళకే పంచి పెడతారు వారికి ఒక ఆశ ఉంటుంది ప్రభుత్వం తీసుకున్న చర్య చాల సబబుగా ఉన్నది దానిని criticise చేసినందు వల్ల లాభం లేదని నేను అనుకుంటున్నాను ఈ పరిస్థితులలో అధికాహారోత్పత్తి కావలసియున్నది Second world war జరుగుతున్నప్పుడు బంజరు భూములు కాకుండా పోరంబోకు భూములు కూడ grow more food scheme క్రింద ఏ condition లేకుండా ఎక్కడ పడితే అక్కడ సాగుచేసికోవచ్చునని వదలి పెట్టారు అదేవిధంగా యిప్పుడు కూడ బంజరు భూములను యుద్ధంలో నుంచి వచ్చిన తరువాత యిస్తాము అనే ఉద్దేశ్యంతోనే మీరు చేసుకుంటున్నారు? కాబట్టి మీకే యిస్తాము అనే condition లేకుండా పేద వాళ్ళకు చేసుకోమని బంజరు భూములు, పోరంబోకు భూములు వదలడం బాగా ఉంటుందని సూచిస్తున్నాను Second world war సమయంలో మనకు procurement విషయంలో కొన్ని యిబ్బందులు జరిగినాయి వాటన్నిటిని మనం అనుభవించి ఉన్నాము ఇప్పుడు కూడ procurement చేయవలసి వస్తుంది అటువంటి పరిస్థితిలో చిన్న రైతులుగా ఉండేటటువంటి వారి దగ్గరకే officers అంతాపోయి వాళ్ళను యిబ్బందులు పెట్టి వాళ్ళ దగ్గరనే వసూలు చేస్తారు Ryot cum merchant గా ఉండే వాళ్ళు procurement కు ఏదో కొంత యిచ్చి మిగతాది hoard చేసుకొని blackmarket చేసే దానికి వీలు ఉన్నది అటువంటిదంతా ముందు మనం అనుభవించి ఉన్నాము కాబట్టి వాటిని checkup చేసే measures ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను ప్రభుత్వానికి ప్రజలదగ్గరనుంచి వచ్చే విరాళాల విషయంలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి unauthorised people చాలమంది రక్షణనిధి అని డబ్బు వసూలు చేయడం అది కొంత misappropriation జరుగుతోందేమోననే వార్తలు కూడ వింటున్నాము దానికి ఒక నిర్దిష్టమైన పద్ధతి పెట్టి ప్రతి వాళ్ళకు గవర్నమెంటు ద్వారా receipts అందే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తూ సెలవు తీసికుంటున్నాను

శ్రీ జి పి వెంకన్న (ఉరవకొండ).—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానమును ప్రశంసిస్తూ, త్రికరణశుద్ధిగా నేను దానిని బలపరుస్తున్నానని మనవి చేస్తున్నాను. చైనీయులను మనమెక్కడ తరిమి విజయం సంపాదించేంత వరకు [illegible] విజ్ఞప్తి చేయదలచుకున్నాను.

చైనాకు, మనకు తరతరాల నుండి వస్తున్న సంబంధబాంధవ్యాల గూర్చి నేను యిప్పుడు ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరము లేదు స్వాతంత్ర్య సంపాదనానంతరము యీ రెండు దేశాల సంబంధాలు మరింత పటిష్టము చేయడానికి పండిట్‌జీ ఎంతో కృషి చేశారు పండిట్‌జీ రచించిన పంచశీల సూత్రాలపై రెండు దేశాలు సంతకం చేసిన విషయం తమకందరికీ తెలుసు అంతేగాక, ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వం కొరకు మన పండిట్‌జీ ఎన్నోసార్లు పోరాడిన సంగతి ప్రపంచ ప్రజలందరికీ తెలిసినదే చైనా మెక్‌మోహన్ లైన్ దాటి లోపలికివచ్చి దౌర్జన్యము సాగిస్తున్నప్పటికి కూడ, మన సైనికులు చైనీయులచేత తరుమగొట్టబడుతున్న సమయములో కూడ ప్రపంచానికి సత్యాహింసల శాంతిదూతగా నిలిచిన పండిట్‌జీ ఇప్పుడు కూడ ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వానికి పాటు పడ్డారు దానిని జూచి ప్రపంచము విభ్రాంతి జెందినది, ఇట్టి మహానాయకుడు, మనకు స్వాతంత్ర్యము సంపాదించిన యోధ పిలిచినంతనే ప్రపంచములోని స్త్రీలు,పురుషులు,విద్యార్థులు యావన్మంది ఏకకంఠముతో ఒకే మానవునిగా నిలిచినారు

ప్రస్తుత ప్రపంచము మూడు కూటములుగా విభజింపబడినది ఒకటి రష్యా కూటమి, రెండు—అమెరికా కూటమి, మూడు—తటస్థ విధానము నవలంబించు కూటమి ప్రపంచములో నియంతృత్వ విధానముచేతనే సోషలిజము స్థాపించవచ్చునని రష్యా ఉద్దేశము బ్రహ్మాండముగా సైనిక, అణ్వాయుధములు గలిగిన దేశమది పెట్టుబడిదారీ విధానమువలననే శాంతి సుఖాలు సాధించవచ్చునని అమెరికా ఉద్దేశము ఆ సిద్ధాంతమును ఆ దేశము ప్రపంచానికి ఎలుగెత్తి చాటుతున్నది ఈ దేశము కూడ సైనిక, అణ్వాయుధములు కలిగివున్నది తటస్థ విధానమునవలంబించు దేశములలో మన దేశము ముందు నిలిచియున్నది సైన్యము, అణ్వాయుధాలుగాక, సత్యాహింసల ద్వారా ప్రజాస్వామ్యమును స్థాపించవచ్చునని మన పండిట్‌జీ ప్రపంచానికి చాటి ఆశాజ్యోతిగా వెలుగుచున్నారు తటస్థవిధానమును విమర్శిస్తూ ఇంతకు ముందు కొంతమంది మిత్రులు మాట్లాడారు తటస్థవిధానములో భారతజాతికి దృఢవిశ్వాసమున్నదని నేను మనవిచేయుచున్నాను ఆ సూత్రాలు వమ్ము చేయడానికి ఎవరు ప్రయత్నించినప్పటికి భారతప్రజలు వూరుకోరు దేశములోని అన్నిపార్టీలు మన

ప్రియతమమైన నాయకునివెనుకనిలచి చైనీయులను తరిమికొట్టవలసిన తరుణము అనన్య మైనది బంగారము, డబ్బు వస్త్రములు, రక్తము మొదలగునవి సేకరించ దానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పూనుకున్నవి ఇదెసమయములో యుద్ధ పరికరాల తయారీ సూచింపబడదు ప్రతి జిల్లాలో ఒక మిలిటరీ కేంద్రము ఏర్పాటుచేసి తగు శిక్షణావకాశాలను కలుగచేయ వలసినదిగా మనవిచేస్తూ యీ అవకాశమియిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు తెలియజేస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి వి కృష్ణారెడ్డి —అధ్యక్షా, సభ సభానాయకులైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చైనా దురాక్రమణను ఖండిస్తూ తీసుకువచ్చిన తీర్మానమును హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను ఈ అత్యవసర పరిస్థితిలో మాతృదేశ రక్షణకు అవసరమైన త్యాగాలన్నింటిని చేయుటానికిప్రజలు సర్వసిద్ధముగ నున్నారని తెలియజేస్తున్నాను మాతృదేశ సంరక్షణ ఒక్క మహాకార్యక్రమము యీనాడు ప్రజలముందువెదు ప్రజలు ఉత్సాహోద్యోగులైనారు, ప్రజానాయకులపై కూడ యీ సమయంలో ఎంతో బాధ్యత వుంది కాని, కొన్నిచోట్ల యీ విషయాన్ని ఏమాత్రము గుర్తించకుండా కొందరు ప్రవర్తించడం బాధాకరముగావుంటున్నది కర్నూలు జిల్లాలో కలెక్టరుగారు జాతీయ రక్షణ సంఘముతో కాంగ్రెసు శాసనసభ్యులు కాని ప్రజా నాయకులకు ప్రవేశము యివ్వలేదు ఇది నేను ఖండిస్తున్నాను ఈ విషయం ముఖ్యమంత్రిగారు కర్నూలు వచ్చినప్పుడు వారిదృష్టికి తీసుకురావడం జరిగింది ప్రభుత్వాధికారులు యీ విధంగా ప్రవర్తించకుండునట్లు మంత్రివర్గము తగు చర్యలు తీసుకోవలసి వుంది ఈ అత్యవసర పరిస్థితిలో ప్రజలలో ఐక్యభావము చెడని విధముగా ప్రభుత్వము కార్యక్రమములను రూపొందించవలసియున్నదనినేను మనవిజేస్తున్నాను

ద్రవ్యోల్బణంతో నిత్యావసరాల ధరలు పెరుగకుండా ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అవసరమైన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాలి. అన్ని

ప్రాంతాలలోను హోం గార్డ్సును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలలో ధైర్యం, ఉత్సాహం కలుగుతాయి ఇందుకు తక్షణం కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను ఇప్పుడు రాష్ట్ర సమాచారశాఖ తగినంత సమర్థవంతంగా పనిచేయడం లేదని చెప్పుటకు విచారిస్తున్నాను గ్రామాలలో వాడవాడలా ప్రజాసేవకులను సహాయంగా తీసుకొని చైనాయొక్క దురంతాలు జనానికి అర్థమయ్యేటట్లు ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది జిల్లా పరిషత్తులలో, సమితులలోకూడ యీ కార్యక్రమం చేపట్టే టట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను జాతీయావసరాలకు డబ్బు ఎక్కువగా కావలసియున్నది ప్రజలందరూ వ్యతిరేకించిన అదనపు భూమిశిస్తు శాసనాన్ని అమలుజరుపకుండా వాయిదా వేసి, మద్యనిషేధాన్ని రద్దు చేయడం ద్వారా వచ్చే 10_12 కోట్ల రూపాయలతోను, పరిపాలనలో మిగులు చేసే మొత్తంతోను రక్షణ కార్యకలాపాలు సాగించాలని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను ఈ సమయంలో దేశరక్షణకున్నంత ప్రాధాన్యత వ్యవసాయంలోను, పరిశ్రమలలోను ఉత్పత్తిని పెంచ డానికి కూడ వున్నది అందువల్ల మన దృష్టిని దానిమీద కేంద్రీకరించాలి నాగార్జున సాగర్ నుంచి నీరిచ్చి కృష్ణా డెల్టాలో ఒక లక్ష ఎకరాలలో రెండవ పంటకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కె సి కెనాల్ కు రిపేర్లు ప్రారంభించి రెండవ పంటకు నీరులేకుండా చేస్తున్నారు అధికాహారోత్పత్తి చేయవలసిన యీతరుణంలో రిపేర్లు వాయిదా వేసినప్పటికీ ఫరవాలేదు, రెండవ పంటకోసం రైతులు చాల ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వంవారు రెండవ పంటకు నీరిస్తామని హామీ యిస్తారని ఆశిస్తున్నాను నానియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ ప్రభుత్వానికి సహకారం యివ్వగలరని హామీ యిస్తూ, ముగిస్తున్నాను

شری محمد کمال الدین احمد (جھریاں) جناب صدر - معزز قائد ایوان کی پیش کردہ قرارداد کی تائید کرتے ہوئے کچھ باتیں عرض کروں "سدا پھول کھلنے دو" کا پیام دینے والے ماؤ اور دوستی کا دم بھرنے والے چو این لائی نے آخر ہمیں کیوں چھرا گھونپا۔ یہ باتیں سوچی جائیں تو یہ سمجھ میں آتا ہے کہ یہ محض ایک سرحدی نزاع یا سرحدی جھگڑا نہیں ہے بلکہ اس کے پیچھے ایک بہت بڑا سوچا سمجھا منصوبہ معلوم ہوتا ہے۔ ایشیا اور آفریقہ کے نو آزاد پسماندہ ممالک کی جو قیادت ہندوستان نے حاصل کی اس قیادت سے نو آزاد ممالک کو محروم کرنے کی ایک کوشش معلوم ہوتی ہے بین الاقوامی کمیونیزم کے نیتا یہ سمجھے ہوئے تھے کہ یہ ممالک جوں جوں آزاد ہونگے وہ پورے طور پر کمیونیزم کو قبول کرتے جائینگے لیکن ہمارے دیش نے غیر جانبدارانہ پالیسی کے ساتھ جو پالیسی ان نو آزاد ممالک کے سامنے پیش کی انہوں نے اس کو قبول کر لیا اور اس کے نتیجہ کے طور پر کمیونسٹ نیتا یہ سمجھنے لگے کہ یہ غیر جانبدار - نان آلائنڈ پالیسی NON ALIGNED POLICY نو آزاد ممالک جو اختیار کرتے جا رہے ہیں وہ مغربی ممالک سے زیادہ کمیونیزم کے حق میں مضرت رساں ہے اور اس کے ساتھ یہ کوشش کرنے لگے کہ کیا صورت نکالی جائے کہ ہندوستان کی قیادت سے انہیں محروم کیا جائے۔ اور اس کے بعد آسانی سے وہاں پر کمیونیزم پھیلایا جا سکے۔ چنانچہ ہماری سرحدوں پر جو حملہ کیا گیا اس کا سب سے بڑا مقصد یہی معلوم ہوتا ہے۔ کہ ہمیں اپنی پالیسی کو ترک کرنے پر مجبور کیا جائے جسے ہم اب تک اختیار کئے ہوئے چلا رہے ہیں یا تو بین الاقوامی کمیونیزم کا نوالہ بنا لیا جائے یا مغربی ممالک کی طرف ڈھکیل کر ان نو آزاد ممالک کے سامنے ایک بے آبرو ثابت کرنے کی کوشش کی جائے اور اس کے نتیجہ کے طور پر جو قیادت ہمیں حاصل ہے اس کو ختم کیا جائے لیکن ہمارے ملک نے

پنڈت جی کی قیادت میں جو کچھ کہ اس جارحانہ کارروائی کا ردعمل ہوا اور
جو پالیسی کہ اختیار کی جا رہی ہے اس سے ہمیں پورے طور پر دشواس ہے کہ ہم سیدھے
راستہ پر جا رہے ہیں اور صحیح پالیسی اختیار کرینگے۔ اس سلسلہ میں جن دوست
ممالک نے ہماری مدد اس کے لئے ہمارے ملک کے ہر فرد کو شکر گزار ہونا
چاہیئے کہ ایسے برے وقت میں وہ بغیر کسی شرائط کے ہماری مدد کے لئے پہنچ گئے اور
ہر طرح مدد کر رہے ہیں۔ اس کے بعد ملک کے عوام جس طریقہ سے منظم اور
متحد ہوئے اور انہوں نے جس عزم کا مظاہرہ کیا اس سے ہمیں یقین ہے اور
ہمیں پورا اطمینان ہونا چاہیئے کہ ذرد عفریت ہو جو ہماری شمالی سرحدوں
سے ایشیا میں گھسنے کی کوشش کر رہا ہے وہ اپنے مقصد میں کامیاب نہ ہوگا
اور اس کی پوری کوششوں کو ہم ناکام بنا کر رہیں گے۔
ان چند خیالات کے ساتھ میں اپنی تقریر ختم کرتا ہوں۔

శ్రీ పి వి శివయ్య - (విమకొండ) అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని నేను నా తరఫున మా పార్టీ తరఫున కూడ బలపరుస్తున్నాను ఈ తీర్మానమును బలపరచేటప్పుడు యిది ఏదో ఒక పాలసీయనో, లేకపోతే ట్రిక్స్ అనో అనుకోవలసిన అవసరమేమీ యిందులో లేదు మా కార్యదర్శి చెప్పినట్లు మేమంతా కూడ భారతదేశంలో జాతీయోద్యమంతోపాటు, జాతీయోద్యమంలో పుట్టి, పెరిగి దేశం కోసం త్యాగాలు చేసి నలుగురితోపాటు నడచినవారమే. మనదేశంపైన దండెత్తిన దేశం సామ్రాజ్యవాద దేశమైనా, కమ్యూనిస్టు దేశమైనా—మనదేశ సరిహద్దులమదాటి, మన జాతి సమగ్రతను జాతి అస్థిత్వాన్ని సవాలు చేస్తున్నప్పుడు అది దుందుడుకు చర్య అయినా, ముష్కరత్వంతో చేసినదైనా, విస్తరణవాదం అయినా—ఏదైనాసరే భారతీయులముగా మేము ఆ చైనా చేసిన దురాక్రమణచర్యను ఖండిస్తున్నాము ఈ ఉద్దేశంతోటే ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా తు చ తప్పకుండా బలపరుస్తున్నాము

కమ్యూనిస్ట్ సిద్ధాంతం పేరుతో కమ్యూనిస్ట్ పార్టీ చైనాలో అధికారంలోనికి వచ్చింది 60,70 కోట్ల ప్రజానీకం పేరిట కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని నడుపుతూ వచ్చినమాట నిజమే మేమే కాకుండా ప్రపంచంలో చాలా మంది ఒక పెద్ద పేద దేశంలో పేదవారి పేరిట ప్రభుత్వం ఏర్పడిందని సంతోషించినమాట నిజమే మన దేశంలోనే, సామాన్యమైన కాంగ్రెసు వాదులు కూడ కమ్యూనిస్టుపార్టీ అధికారంలోనికి వచ్చిందా, మరొక పార్టీ అధికారంలోనికి వచ్చిందా అనే సమస్య లేకుండా, మనం సామ్రాజ్యవాదంతో పోరాడి ఎట్లా స్వతంత్రం తెచ్చుకున్నామో, అట్లాగే ఆదేశానికి స్వతంత్రం సంపాదించు కున్నారనే ఆకాంక్షతోనే అందరు నిన్నటి వరకు చైనాను ఆదరించారు, మేము కూడా ఆదరించిన మాట వాస్తవమే ఇపుడు చైనా చేసిన పని ఏమిటి? అతి సామాన్యమైన సరిహద్దు సమస్యను పెద్ద బ్రహ్మాండమైన యుద్ధంగా చైనా మార్చివేసింది. కమ్యూనిస్టు పార్టీకి కాని కమ్యూనిష్టు ప్రభుత్వాలకు గాని న్యాయంగా సరిహద్దు సమస్యలనేవి బ్రహ్మాండమైన సమస్యలు కావు, ఇదివరలో అనేక సార్లు ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు రష్యా, ఎంత విలువైనవి కావాలో తీసుకోవండి అని సరిహద్దు ప్రభుత్వాలకు చెప్ప సరిహద్దు సమస్యలను వచ్చినవి వచ్చినట్లే ఉదారంగా పరిష్కారం చేసిన సంగతి చరిత్రకు తెలుసు అలాంటప్పుడు చైనా కమ్యూనిష్టు పార్టీ తమ సరిహద్దులలోనికి భారతదేశం వచ్చిందని చైనా ప్రాదేశిక సమగ్రత కోసం చైనా కమ్యూనిష్టు పార్టీ అంత గట్టిగా నొక్కి చెబితే, భారత దేశంలోని కమ్యూనిష్టు పార్టీ కూడా భారత దేశం యొక్క జాతీయ సమగ్రతను ప్రాదేశిక సమగ్రతను విస్మరిస్తుందని అనుకోవడంలో అర్థం లేదు ఏ

దేశానికయినా, జాతికైనా జాతీయత, territorial integrity చాలా ప్రధాన మైన సమస్యలు అందుకే చైనా కమ్యూనిష్టు దేశం అయినప్పటికి మన సరిహద్దులలో ప్రవేశించడం అనేది దురాక్రమణ చర్య, విస్తరణ చర్య అని చెప్పడంలో ఏ విధమైన అనుమానం లేదు అందుకే కమ్యూనిష్టు పార్టీ చైనా చేసిన దండయాత్రను నిర్ద్వందంగా ఖండించింది మరొక్క విషయం ప్రపంచం అంతా ఈ రోజు మన సోదరుడు ఎవరో చెప్పినట్లుగా రెండు పెద్ద శిబిరాలుగా చీలి ఉంది మధ్యమనం తటస్థంగా ఉంటున్నాము ఈ నాడు భారత దేశం ఆశియా, ఆఫ్రికాలకు చెందిన పెద్ద తటస్థశిబి రానికి, తటస్థ విధానానికి కర్తగానాయకుడుగా ఉంటూ వచ్చింది ఇది భారత దేశానికి చాలా ఫలితాలను మేలును చేకూర్చింది ఈ విషయం అందరికి తెలుసు ముఖ్యమంత్రి గారు తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ మాట్లాడిన మాటంలో మన తటస్థ విశాదేంగ విధానం మూలం గానే ప్రపంచంలో ఉన్న ఇతర కమ్యూనిష్టు దేశాలు మనకు వ్యతిరేకంగా మాట్లాడ కుండా మౌనంగానైనా ఉన్నయేమో అని అంత వరకైనా సహాయ పడిందని చెపారు ఈ తటస్థ విదేశాంగ విధానం మూలంగానే చిక్కులలో పడ్డపుడు అమెరికా ఇంగ్లండుల నుంచి మనకు విరివిగా ఆయుధాలు వచ్చినా, రష్యా ఇతర కమ్యూనిష్టుదేశాలనుంచి విమానాలు, పారిశ్రామిక సంపదను పెంచుకుని క్లిష్ట సమయంలో ఉపయోగ పడేటట్లు ఇతర పరికరాలు సహాయంచేసినా సాధ్యం అవుతున్నది

శ్రీ బి పి ఎల్ నారాయణ (ఒంగోలు) — అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను అయితే ఈ సభలో జరుగుతున్న చర్యలను చూస్తూంటే కర్తవ్యం ఏమిటో మనం మరచిపోయామా అనిపిస్తున్నది సామెత చెప్పినట్లు, "When Rome was burning, Nero was fiddling" అన్నట్లు, ఈ నాడు మనపై శత్రువులు వచ్చి యుద్ధం చేస్తూంటే మనలో మనం ఒకరినొకరు అనుమానించు కొంటూ దూషించు కోవడం సబబుగా లేదు చైనా వారు మనపై దండెత్తి మనకు చాలా బాధను విచారాన్ని కలిగించారు అయితే ఒక విధంగా సంతోషించ వలసి ఉంది ఈ నాడు ఉన్నటువంటి ఐక్యత ప్రజలలో కనబడే ఉత్తేజం ఇంతకు ముందు ఎన్నడు లేదని చెబుతున్నాను ఫార్మోశాలో వుండే చేంగ్‌కేషేకును మాక్ మోహన్ రేఖ విషయం అడిగితే చైనా చెబుతున్నదే సరియైనది అంటున్నాడంటే వారిలో వుండే ఐకమత్యాన్ని మనం నేర్చుకోవలసి ఉంది కమ్యూనిష్టైనా మరొకరైనా ఏకమై వారి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని చూస్తున్నారు మనం ఇక్కడ, వారని వీరని అనుకోవడం శోచనీయం ఇది దీర్ఘంగా ఆలోచించ

వలసిన విషయం. మననాయకుడుగా ఉంటున్న పండిట్ నెహ్రూ గారు ఏ విధానాలతో మనదేశాలను నడపదలచుకున్నారో వాటిని బలపరుస్తూ, రాష్ట్రంలో ఐక్యమత్యాన్ని సాధించి ధనం సేకరించడంలో మిగతా విషయాలలో కాని ఏ విధంగా సంఘటిత పరచాలో ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి అనేకమంది సభ్యులు అనేక సలహాలు ఇచ్చారు ప్రొహిబిషన్ తీసి వేయాలని అన్నారు భూమి శిస్తుగురించి చెప్పారు భూమిశిస్తుగురించి మొన్న పాస్ చేసిన చట్టానికి కొన్ని సవరణలతో ప్రభుత్వం బిల్లును ప్రతిపాదిస్తున్నారు నేను ఒక్క సలహా ఇస్తున్నాను పెంచుతున్న మొత్తాన్ని defence cess క్రింద పెట్టి యుద్ధం జరుగుతున్నంత వరకు ఉంచి తరువాత తీసివేయాలని మనవిచేస్తున్నాను గ్రామాలలోను పట్టణాల లోను కమిటీలను వేసారు దేశంలో ఇటువంటి కమిటీలు form అవుతాయని తెలియకముందే, ఒంగోలులోని ప్రజలు 12 వేల రూపాయలు వరకు సమకూర్చారు అంత ఉత్సాహంతో చేస్తూంటే, అటువంటి వారిని కమిటీలలో వేయకుండా అనామకులను ఎవరో వేయడం చాలా కష్టమైన విషయం శాసన సభ్యుడు కాని మరొకరు కాని పైకి చెప్పుకోలేక పోవచ్చును ముఖ్యమంత్రిగారు ప్రతి శాసనసభ్యుని పిలిచి సలహాలు తీసుకుని కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతున్నాను collection of funds విషయంలో ఎవరు పడితే వారు చేయకూడదని అంటున్నారు ఇది తర్కించ వలసిన విషయం ప్రభుత్వం ఒకరూపాయి, అయిదు రూపాయలు ఈ మాదిరిగా టిక్కెట్లును వేయించి ట్రెజరీలో ఇస్తే వసూలు చేయదలచుకున్నవారు తీసుకు వెళ్లి అమ్ముతారు ముందుగానే డబ్బు ఇచ్చి పుస్తకాలు కొనుక్కు వెళ్లి డబ్బు వసూలు చేసుకుంటారు ఆ విధానం ఆలోచిస్తారని ఆశిస్తున్నాను ప్రొహిబిషన్ అనేది ఆరోగ్య రీత్యానే కాక దేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కూడా తొలగించవలసిఉంటుంది గోల్డు బాండ్ల విషయం కూడా చెప్పారు

Mr Speker —The House is adjourned to meet tomorrow at 1-30 p m

1-30 p m The House then adjourned till Half past Eight of the clock on Thursday, the 6th December, 1962